ప్రజల కోసం.. ప్రకృతి కోసం.. సామాన్యుల గొంతుగా.. సామాజిక సమరంగా..

# ధర్మఘంటి

TELTEL/2012/47103

జాతీయ తెలుగు దిన పత్రిక

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 312 | ఎడిటర్ : మేడే శాంతికుమార్ | శనివారం 7 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8 | వెల : 3

**Circulated by:** Nalgonda, Hyderabad, Warangal, Ranga Reddy, Medak, Khammam, Adilabad, Nizamabad, Mahabub Nagar, Karimnagar

## వెండి వెలవెల..!
## మళ్లీ భారీగా తగ్గిన రేటు

బంగారం, వెండి ధరల పతనం సామాన్యులకు ఊరటనిస్తోంది. గత కొన్ని రోజులుగా అమాంత పెగిగిన ధరలు ఒక్కసారిగా దిగివస్తున్నాయి. ఇవాళ హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో నేడు కిలో వెండి ధరపై ఏకంగా రూ.20,000 వేలు తగ్గింది. ఈ పరిణామం కిలో వెండి ధర రూ.2,80,000 వద్దకు చేరుకుంది. గత రెండు రోజుల్లోనే వెండి ధర ఏకంగా రూ. 40,000 మేర క్షీణించడం ఇన్వెస్టర్లను, కొనుగోలుదారులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

## ఎల్‌ఐసి ఫలితాలు ఆకర్షణీయం

దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా కంపెనీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో రూ.12,930 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలోని రూ.11,008 కోట్ల లాభాలతో పోల్చితే 17 శాతం వృద్ధిని సాధించింది. క్రితం క్యూ3లో ఈ ప్రభుత్వ రంగ దిగ్గజం నికర ప్రీమియం ఆదాయం 17 శాతం పెరిగి రూ.1.26

# మళ్లీ అధికారంలోకి కాంగ్రెస్

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నాం
- 'కేసీఆర్, కేటీఆర్‌లను అరెస్టు చేస్తారనే కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి అప్పగించాం'
- 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారింది
- కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా నిజామాబాద్‌కు ఏం చేయలేదు
- నిజామాబాద్ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- కేసీఆర్, కేటీఆర్‌లను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారు



హైదరాబాద్

లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని బీజేపీ చెప్పిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేటీఆర్, కేసీఆర్‌ను అరెస్టు చేస్తారని కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే ఇంతవరకు అతి లేదు గతి లేదని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్‌లను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. అసలు కిషన్‌రెడ్డి ఎందుకు కాపాడుతున్నారు? అని ప్రశ్నించిన సీఎం కిషన్‌రెడ్డి కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని ధ్వజమెత్తారు. ఎప్పుడో కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి, మీరు కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి? అని ప్రతిపక్షంపై ప్రశ్నలు సంధించారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. ఫిబ్రవరి 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా తెలంగాణకు గొప్ప నాయకులను అందించిందని, మున్సిపల్ ఎన్నకల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలని జిల్లా ప్రజానికాన్ని కోరారు. 10 ఏళ్ల - మిగతా 3లో




## ఛాలెంజ్ ఓటు

- ఓట్లు పలు రకాలు
- ఎన్నికల్లో రంగురంగుల కవర్లు
- ఎన్నికల్లో పలు రకాల ఓట్లు
- ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, నాట్ టు ఓటు విధానాలు
- ఓటరు ప్రతి సమస్యకు నిర్దేశించిన ప్రకారం పరిష్కారాలు

హైదరాబాద్

ఎన్నికల్లో పలు రకాల ఓట్లు ఉంటాయని ఇప్పటికీ చాలా మందికి తెలియదు. వీటిలో ముఖ్యమైనవి ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, నాట్ టు ఓటు వంటి విధానాలను ఎన్నికల సంఘం ప్రవేశ పెట్టింది. ఓటరును పోలింగ్ ఏజెంట్ ఛాలెంజ్ చేసిన సమయంలో రూ.5 నగదును వారి వద్ద నుంచి తీసుకొని ఓటరు గుర్తింపును పోలింగ్ అధికారి పరిశీలించి నిర్ధారణ చేస్తారు. అధికారులు సంతృప్తి చెందితే, ఆ ఓటరును వెంటనే ఓటు వేయడానికి అనుమతిస్తారు. ఒక ఓటరు ఓటును అంతకు ముందే వేరే ఎవరైనా వేసినట్లు సదరు ఓటరు నిర్ధారిస్తే పోలింగ్ అధికారులు తమకు ఇచ్చిన బ్యాలెట్ పేపర్లలో చివరి బ్యాలెట్ పేపరును సదరు ఓటరుకు - మిగతా 3లో




## మీకు ఏది సరైనదనిపిస్తే అదే చేయండి

- మోదీ ప్రసంగంపై రాహుల్ సెటైర్
- ప్రధాని ప్రసంగంపై రాహుల్ వ్యంగ్య విమర్శ
- మకర్ ద్వార్ వద్ద ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నినాదాలు
- కీలక ప్రశ్నలకు మోదీ సమాధానం ఇవ్వలేదని జైరాం రమేశ్ ఆరోపణ



## మా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము ప్రధానికి లేదు


- ప్రధాని చేసిన ప్రసంగంలో పనికొచ్చే అంశం ఒక్కటి కూడా లేదు
- మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో పార్లమెంట్‌ను నడపడం లేదు
- నరేంద్రమోదీ అబద్ధాలు మళ్లీమళ్లీ చెప్పడమే తన పనిగా పెట్టుకున్నారు
- ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే



## ప్రజలే మిమ్మల్ని వద్దనుకున్నారు

- ప్రశాంత్ కిశోర్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- బిహార్ ఎన్నికల సమయంలో ఎన్‌డీఏ కూటమి మహిళలకు రూ.10 వేలు పంపిణీ చేసింది
- అసెంబ్లీ ఎన్నికల్లో నియామావళిని ఎన్‌డీఏ కూటమి ఉల్లంఘించిందని సుప్రీంకోర్టులో ప్రశాంత్ కిషోర్ పిటిషన్
- 'ప్రజలే మీ పార్టీని వద్దనుకున్నారు' అని చురకలంటించింది

# స్పీకర్‌పై సుప్రీం ఆగ్రహం



- ఎమ్మెల్యేల కేసు.. స్పీకర్‌పై సుప్రీంకోర్టు సీరియస్
- మూడు వారాల్లో నిర్ణయం తీసుకోకపోతే కోర్టు ధిక్కరణ చర్యలు చేపడతామని
- తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సుప్రీంకోర్టు చివరిగా మరో అవకాశం
- అనర్హత అంశాన్ని తేల్చాలని ఇప్పటికే స్పీకర్‌కు చాలా సమయం ఇచ్చామని వ్యాఖ్యానించిన ధర్మాసనం..
- అనర్హత పిటిషన్లపై విచారణ పూర్తిచేసి కోర్టుకు నివేదిక సమర్పించాలని స్పీకర్‌ను ఆదేశం

ఢిల్లీ

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత కేసు విషయంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మూడు వారాల్లో నిర్ణయం తీసుకోకపోతే కోర్టు ధిక్కరణ చర్యలు చేపడతామని హెచ్చరించింది. తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సుప్రీంకోర్టు చివరిగా మరో అవకాశం ఇచ్చింది. బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై నేడు సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ - మిగతా 3లో




## విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు

- రూ.1.50 కోట్ల పెనాల్టీ చెల్లించాల్సిందే!
- టీవీకే చీఫ్ పిటిషన్ కొట్టివేత
- ఆదాయపు పన్ను శాఖ ఆర్డర్ సమంజసమేనన్న న్యాయస్థానం
- 2015 నాటి సోదాల్లో బయటపడ్డ లెక్కలు
- రూ.15 కోట్ల ఆదాయాన్ని దాచారని అభియోగం

## దేవుడిపై ఒట్టేసి రైతులను మోసం చేసిన పాపాత్ముడు రేవంత్‌రెడ్డి

- కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జిన్నారంను మున్సిపాలిటీ చేసి మీ మీద పన్నుల భారం మోపింది
- మున్సిపాలిటీ అయితే ప్రజల మీద పన్నుల భారం పడుతుందని ఆపాం
- కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేస్తానని హామీ ఇచ్చారు
- అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఆ హామీని నెరవేర్చారు
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రావు



జిన్నారం

మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రావు పటాన్‌చెరువు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపాలిటీలో శుక్రవారం పర్యటించారు. జిన్నారం గ్రామం వాకిటి వద్ద స్థానికులతో ముచ్చటించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎండగట్టారు. తాము అధికారంలో ఉన్నప్పుడు జిన్నారం గ్రామం గ్రామపంచాయతీగానే ఉండాలని కోరుకున్నామని, మున్సిపాలిటీ అయితే ప్రజల మీద పన్నుల భారం - మిగతా 3లో

## సంపాదకీయం

# ఈ డీల్ భారత్‌కు ప్రయోజకరమేనా?

ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలైన భారత్- అమెరికా మధ్య నెలకొన్న వాణిజ్య ఒప్పందానికి ఎట్టకేలకు తెరపడింది. భారత్‌తో వాణిజ్య ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ నిర్ణయంతో ఆసియా ఎగుమతి మార్కెట్‌లో చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లకు భారీ ఎదురు దెబ్బ తగిలింది. ఇన్నాళ్లు 50 శాతం టారిఫ్‌లతో ఎగుమతుల్లో అమెరికా మార్కెట్‌కు దూరంగా ఉన్న భారత్ సుంకాల తగ్గింపుతో ముందంజలోకి దూసుకు వచ్చింది. అమెరికా సవరించిన టారిఫ్‌లతో భారతీయ ఎగుమతిదారులకు ఏకంగా 32 శాతం పన్ను భారం తగ్గింది. ఇది భారత ఎగుమతులకు భారీ ఊరట అని చెప్పాలి. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ప్రకటించిన వేళ దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. గ్లోబల్ పాజిటివ్ సంకేతాలు, ముఖ్యంగా భారత్ -అమెరికా మధ్య కీలక వాణిజ్య ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటన ఇన్వెస్టర్లలో భారీ ఉత్సాహాన్ని నింపింది. ఫలితంగా మార్కెట్లు ఓపెనింగ్ నుంచే బుల్స్‌ట్రాక్‌కి దూసుకెళ్లాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 2,256 పాయింట్ల లాభంతో 83,935 వద్ద ట్రేడవుతుండగా, నిఫ్టీ 699 పాయింట్లు పెరిగి 25,787 స్థాయిలో కదలాడుతోంది. ప్రీ- ఓపెనింగ్ సెషన్‌లోనే సెన్సెక్స్ 3,600 పాయింట్ల వరకూ ఎగబాకడం విశేషం. నిఫ్టీ 26,300 మార్క్‌ను తాకి రికార్డు స్థాయిని అందుకుంది. మార్కెట్ ప్రారంభం నుంచే అన్ని రంగాల్లో కొనుగోళ్లు జోరుగా కనిపించాయి. అమెరికా భారత్‌తో ట్రేడ్ డీల్‌కు అంగీకరిస్తున్నట్టు ట్రంప్ ప్రకటించడంతో పాటు, భారత్ ఉత్పత్తులపై ఉన్న ప్రతీకార సుంకాలను 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నట్టు వెల్లడించారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై విధించిన అదనపు సుంకాలు కూడా ఈ తగ్గింపులో భాగం కావడంతో భారత ఎగుమతులకు పెద్ద ఊరట లభించనుంది. ఈ నిర్ణయం భారత ఆర్థిక వ్యవస్థకు గేమ్ ఛేంజర్‌గా మారుతుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. భారత్ ఆసియా ఎగుమతి మార్కెట్‌లో మొదటి స్థానంలో నిలిచింది. ఎగుమతుల్లో ప్రాంతీయ ప్రత్యర్థులైన చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంకల కంటే మెరుగైన స్థానంలో నిలిచింది. ఈ డీల్ ముందు వరకు ఆసియాలోనే భారీగా అమెరికా టారిఫ్‌లను ఎదుర్కొన్న దేశం భారత్. ఒక్క రాత్రిలో అది తలకిందులైంది. ఇప్పుడు 18 శాతంతో అతి తక్కువ సుంకాలు విధిస్తున్న దేశాల జాబితాలో టాప్‌లోకి వచ్చేసింది. ప్రస్తుతం పాకిస్థాన్‌పై 19 శాతం, శ్రీలంకపై 20 శాతం, బంగ్లాదేశ్‌పై 20 శాతం, వియత్నాంపై 20 శాతం, ఇండోనేషియా, మలేసియా, థాయ్‌లాండ్‌పై 19 శాతం చొప్పున, చైనాపై 34 శాతం సుంకాలు అమల్లోకి ఉన్నాయి. చైనాపై భారత్ కంటే దాదాపు రెట్టింపు టారిఫ్‌లు అమల్లో ఉండటం గమనార్హం. అయితే ఆసియాలో అఫ్ఘానిస్థాన్ ఒక్కటే భారత్ కంటే తక్కువ టారిఫ్‌లు 15 శాతం ఎదర్కొంటోంది. కానీ, ఆసియా ఎగుమతి మార్కెట్‌లో అఫ్ఘానిస్థాన్ భారత్‌కు ఏ మాత్రం పోటీ కాదు. టారిఫ్‌ల తగ్గింపుతో అమెరికా మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తులు చవకగా లభించి, ఎగుమతులు భారీగా పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, వస్త్రాలు, పాదరక్షల వంటి కీలక రంగాలలో వియత్నాం, బంగ్లాదేశ్‌లతో పోటీ పడుతున్న భారతీయ కంపెనీలకు భారీ ఊరట కలగనుంది. టెక్స్‌టైల్స్, జెమ్స్, జ్యువెలరీ, ఫార్మా రంగాలు అమెరికా మార్కెట్‌లో మరింత పోటీనిస్తాయి. సుంకాల సవరింపు తర్వాత ఆసియా ఎగుమతి మార్కెట్‌లో చైనాతో పోలిస్తే భారత్ ఇప్పుడు చాలా బలీయమైన స్థితిలో ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీలను తమ తయారీ కేంద్రాలను చైనా నుంచి భారత్‌కు మార్చేలా ప్రోత్సహిస్తుంది. భారత్ కూడా అమెరికా ఉత్పత్తులపై ఉన్న సుంకాలను, అడ్డంకులను తొలగించి 'జీరో' స్థాయికి తీసుకెళ్లడానికి ఒప్పుకున్న నేపథ్యంలో ఇరు దేశాల వాణిజ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ప్రధాని నరేంద్ర మోడీతో జరిపిన 30 నిమిషాల ఫోన్ సంభాషణ అనంతరం, భారత్ నుంచి వచ్చే ఎగుమతులపై సుంకాలను 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. గత ఏడాది కాలంగా భారత్ నుంచి అమెరికాకు వెళ్లే ఉత్పత్తులపై మొత్తం 50 శాతం వరకు సుంకాల భారం పడుతోంది. ఇందులో 25 శాతం పరస్పర సుంకాలు కాగా, రష్యా నుంచి ఆయిల్ కొంటున్నామన్న కారణంతో మరో 25 శాతం టారిఫ్‌లను అదనంగా ట్రంప్ భారత్‌పై విధించారు. అయితే తాజా డీల్‌లో భాగంగా అదనపు సుంకాలను పూర్తిగా తొలగించడమే కాకుండా పరస్పర టారిఫ్‌లను 18 శాతానికి తగ్గిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. కెనడా-భారత్ యురేనియం ఒప్పందం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడాపై భారీ సుంకాలను విధిస్తానని బెదిరించిన సమయంలో భారత్ -కెనడా సంబంధాలు దగ్గరగా మారుతున్నాయి. ఇటీవల కార్నీ మార్చిలో భారత్ సందర్శించవచ్చని, నవంబర్ 2025 నుండి నిలిచిపోయిన వాణిజ్య ఒప్పందంపై చర్చలు తిరిగి ప్రారంభించే అవకాశం ఉందని నివేదికలు వచ్చాయి. ముఖ్యంగా యురేనియం ఒప్పందం ద్వారా సుమారు రూ. 25,000 కోట్ల (సుమారు 25 బిలియన్ డాలర్లు ) విలువైన వ్యాపారం జరుగుతుందని సూచిస్తున్నారు. భారత్ అనేక దక్షిణ అమెరికా దేశాలతో కూడా వాణిజ్య ఒప్పందాలపై చర్చలు ప్రారంభించింది. చమురు సరఫరా కూడా కొనసాగుతోంది. ఈ పరిణామాలు అమెరికా అధ్యక్షుడి ఆందోళనను మరింత పెంచాయి. అమెరికా- చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొత్తది కాదు. చైనా ఇటీవల విడుదల చేసిన ఎగుమతి గణాంకాలు, 2025 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎగుమతులు సాధించగలదని చూపించాయి. అమెరికా చైనాపై అధిక సుంకాలను విధించినప్పటికీ, చైనా ప్రపంచం వివిధ దేశాలలో సుంకాలను పెంచింది. ప్రపంచ సరఫరా గొలుసులో భారత్ ప్రధాన పాత్ర పోషించగల దేశంగా ఉంది. భారత ఉత్పత్తులను పొందడం, ప్రపంచ దేశాల మద్దతు, యూరప్- భారత్

# మనసులను దగ్గర చేసే గులాబీ




ఫిబ్రవరి 7న జరుపుకునే గులాబీ దినోత్సవం ఆధునిక ప్రపంచంలో ప్రేమ, స్నేహం, గౌరవం, కృతజ్ఞత వంటి మానవీయ భావాల వ్యక్తీకరణకు ప్రతీకగా నిలిచిన ఒక ప్రత్యేక దినంగా మారింది. సాధారణంగా "రోజ్ డే"గా పిలువబడే ఈ రోజు వాలెంటైన్స్ వారానికి ఆరంభ సూచికగా పరిగణించ బడినా, దాని అంతరార్థం కేవలం ప్రేమికుల పరిమిత ప్రపంచంలోనే కాదు; సమాజంలోని అన్ని సంబంధాలకు సున్నితమైన భావాలను తెలియజేసే ఒక సాంస్కృతిక వేదికగా విస్తరించింది. మాటల్లో చెప్పలేని అనుభూతులను ఒక చిన్న పువ్వు ద్వారా వ్యక్తపరచడం అనేది మానవ నాగరికతలో వేల ఏళ్లుగా కొనసాగుతున్న సాంప్రదాయం. ఆ పరంపరకి ఆధునిక రూపమే గులాబీ దినోత్సవం. గులాబీ పువ్వు చరిత్ర మానవ నాగరికత చరిత్రతో సమాంతరంగా సాగింది. ప్రాచీన గ్రీకు, రోమన్ నాగరికతల్లో గులాబీ ప్రేమ, అందం, జీవశక్తి, పవిత్రతకు ప్రతీకగా భావించబడింది. గ్రీకు పురాణాల్లో ప్రేమ దేవత అఫ్రొడైటీతో గులాబీకి ఉన్న అనుబంధం దానికి ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, భావోద్వేగ విలువను తెచ్చిపెట్టింది. రోమన్లు గులాబీని రహస్యాల సంకేతంగా కూడా భావించేవారు; అందుకే "సబ్ రోసా" అనే పదప్రయోగం రహస్య సంభాషణకు సూచికగా నిలిచింది. భారతీయ సంస్కృతిలో గులాబీ ఆతిథ్యం, సౌందర్యం, సానుభూతికి చిహ్నంగా మారింది. ఆలయాల అలంకరణ లోనూ, శుభకార్యాల్లోనూ, సాహిత్యంలోనూ గులాబీ స్థానం ప్రత్యేకం. సంస్కృత, తెలుగు సాహిత్యాల్లో గులాబీ సుగంధం ప్రేమానురాగాలకు రూపకంగా తరచూ వినిపిస్తుంది. విక్టోరియన్ యుగంలో పాశ్చాత్య సమాజంలో పువ్వుల ద్వారా భావాలను తెలియజేసే ఒక ప్రత్యేక సంస్కృతి ఏర్పడింది. దీనిని "ఫ్లోరియోగ్రఫీ" అని పిలిచేవారు. ప్రతి పువ్వుకీ, ప్రతి రంగుకీ ప్రత్యేకమైన అర్థాన్ని కేటాయించి భావ వ్యక్తీకరణకు వినియోగించేవారు. ఈ నేపథ్యం ఆధునిక రోజ్ డే సంస్కృతికి పునాది వేసింది. కాలక్రమేణా ప్రపంచీకరణ ప్రభావంతో ఈ సంస్కృతి ప్రపంచ దేశాలకు వ్యాపించింది. ముఖ్యంగా పట్టణీకరణ, మీడియా ప్రభావం, యువత సంస్కృతిలో వచ్చిన మార్పులతో ఫిబ్రవరి 7 గులాబీ దినోత్సవం ఒక సామాజిక వేడుకగా రూపాంతరం చెందింది. గులాబీ పువ్వుల రంగులకు ఉన్న సంకేతార్థం ఈ దినోత్సవానికి ప్రత్యేకమైన భావ పరిమళాన్ని అందిస్తుంది. ఎరుపు గులాబీ గాఢమైన ప్రేమకు ప్రతీకగా నిలిస్తే, పసుపు గులాబీ స్నేహం, ఆనందం, ఆప్యాయతను సూచిస్తుంది. తెలుపు గులాబీ పవిత్రత, నిష్కపటతకు సంకేతం. పింక్ గులాబీ గౌరవం, కృతజ్ఞతను తెలియజేస్తుంది. నారింజ రంగు గులాబీ ఉత్సాహం, ఆశయాలను సూచిస్తుంది. ఇలా ప్రతి రంగు ఒక భావోద్వేగ భాషగా పనిచేస్తూ మానవ సంబంధాల వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఒక చిన్న పువ్వు ద్వారా సంక్లిష్టమైన భావాలను వ్యక్తపరచగల సామర్థ్యం ఈ సంస్కృతికి మూల బలం. సామాజిక కోణంలో గులాబీ దినోత్సవం యువతలో భావ వ్యక్తీకరణకు ఒక ముఖ్య వేదికగా మారింది. వేగవంతమైన జీవనశైలిలో మానవ సంబంధాలు యాంత్రికతకు లోనవుతున్న ఈ కాలంలో, ఒక చిన్న గుర్తింపుగా గులాబీ ఇవ్వడం ద్వారా మనసుల మధ్య దూరాన్ని తగ్గించే ప్రయత్నం జరుగుతోంది. కళాశాలలు, కార్యాలయాలు, సామాజిక వేదికల్లో ఈ రోజు పరస్పర గౌరవం, స్నేహాన్ని పంచుకునే సందర్భంగా మారింది. కుటుంబ సభ్యులకు, గురువులకు, సహచరులకు గులాబీ అందించడం ద్వారా కృతజ్ఞతను తెలియజేసే సంస్కృతి కూడా పెరుగుతోంది. ఆర్థిక దృక్పథంలో చూస్తే గులాబీ దినోత్సవం పుష్ప పరిశ్రమకు ఒక కీలక కాలం. ప్రపంచవ్యాప్తంగా వాలెంటైన్స్ వారంలో పుష్పాల విక్రయాలు గణనీయంగా పెరుగుతాయి. భారతదేశంలో కూడా పుష్పోత్పత్తి, సరఫరా, రిటైల్ రంగాలకు ఇది అదనపు ఆదాయాన్ని తెస్తుంది. ఉద్యానవన రంగం, ఈ-కామర్స్ వేదికలు, గిఫ్ట్ పరిశ్రమ ఈ కాలంలో చురుకుదనాన్ని ప్రదర్శిస్తాయి. ఒక సాంస్కృతిక వేడుక ఆర్థిక కార్యకలాపాలను ఎలా ప్రభావితం చేస్తుందో దీనివల్ల స్పష్టమవుతుంది. అయితే ఈ దినోత్సవంపై విమర్శాత్మక దృక్కోణాలు కూడా ఉన్నాయి. కొందరు దీనిని పాశ్చాత్య వాణిజ్య సంస్కృతికి చెందినదిగా భావిస్తూ భావోద్వేగాల వాణిజ్యీకరణగా అభివర్ణిస్తారు. ప్రేమను ఒక నిర్దిష్ట రోజుకు పరిమితం చేయడం అవసరమా అనే ప్రశ్నలు కూడా లేవనెత్త బడుతున్నాయి. కానీ మరో కోణంలో చూస్తే, ఈ రోజు భావాలను గుర్తుచేసే ఒక ప్రతీక మాత్రమే; ప్రేమ, స్నేహం వంటి విలువలు నిత్యజీవితంలో కొనసాగాల్సినవే. గులాబీ దినోత్సవం ఆ విలువలను సంబరంగా గుర్తుచేసే ఒక సందర్భం.సాంస్కృతికంగా గులాబీ దినోత్సవం ఆధునిక భారత సమాజంలో ఒక ఆసక్తికర పరిణామాన్ని సూచిస్తుంది. సంప్రదాయ విలువలు, ఆధునిక భావ వ్యక్తీకరణ మధ్య సమతుల్యతను ఇది ప్రతిబింబిస్తుంది. భారతీయ సంస్కృతిలో పుష్పాలకు ఉన్న ఆధ్యాత్మిక, సాంప్రదాయ ప్రాధాన్యం ఆధునిక ప్రేమ సంస్కృతితో కలిసిపోతూ ఒక కొత్త సామాజిక రూపాన్ని సృష్టించింది. గులాబీ పువ్వు దేవాలయాల్లో పూజా పుష్పంగా ఉంటూనే, వ్యక్తిగత భావాల ప్రతీకగా కూడా నిలుస్తోంది.

సాహిత్యం, కళల్లో గులాబీ ప్రతీకాత్మక ప్రాధాన్యం విశేషమైనది. కవులు గులాబీని ప్రేమకు, సౌందర్యానికి, జీవితపు సున్నితత్వానికి రూపకంగా వర్ణించారు. గులాబీ సుగంధం మనసును పరవశింప జేసినట్లే, మంచి భావాలు మన సంబంధాలను పరిమళింప జేస్తాయని కవిత్వం సూచిస్తుంది. ఈ సాహిత్య పరంపర ఆధునిక గులాబీ దినోత్సవానికి భావాత్మక బలం అందిస్తుంది.మనోవిజ్ఞాన దృక్కోణంలో కూడా ఈ రోజు ప్రాముఖ్యత కలిగి ఉంది. భావాలను వ్యక్తపరచడం వ్యక్తిగత మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. కృతజ్ఞత, ప్రేమ, గౌరవం వంటి సానుకూల భావాలను వ్యక్తపరచడం సంబంధాలను బలపరచడమే కాకుండా వ్యక్తిలో సంతృప్తిని పెంచుతుంది. చిన్న గుర్తింపులు పెద్ద భావోద్వేగ అనుబంధాలను నిర్మిస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. మొత్తం మీద ఫిబ్రవరి 7 గులాబీ దినోత్సవం ఒక సాధారణ పండుగ దినం కంటే ఎక్కువ. ఇది భావోద్వేగాల సాంస్కృతిక ఉత్సవం, సంబంధాల పునరుద్ధరణకు ఒక గుర్తింపు, ప్రేమను వ్యక్తపరచే ఒక ప్రతీక. ఒక చిన్న గులాబీ పువ్వు మనసులోని మాటను ప్రపంచానికి తెలియజేసే శక్తిని కలిగి ఉందని ఈ రోజు గుర్తుచేస్తుంది. యాంత్రిక జీవనశైలిలో మనుషుల మధ్య అనుబంధాలను సజీవంగా ఉంచేందుకు ఇటువంటి సందర్భాలు అవసరమనే సందేశాన్ని గులాబీ దినోత్సవం అందిస్తుంది. ప్రేమను, స్నేహాన్ని, కృతజ్ఞతను పంచుకునే ప్రతి

# తెలుగు సాహితీ పరిశోధనా పితామహుడు

ఏదో ఒక రంగాన్ని ఎన్నుకుని అందులోనే జీవితాన్ని గడిపేవారు సామాన్యులు. కోరుకుని ఎన్నుకున్న రంగంలో నిరంతర కృషి సల్పుతూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకునే వారు అసామాన్యులు. కాలూనిన అన్ని రంగాల్లో విశేష కృషి చేస్తూ, ఆయా రంగాల్లో పరిపూర్ణతను సాధించి, నిష్ణాతులై, ఒక ప్రత్యేక స్థానాన్ని పొందేవారే మహనీయులు. తెలుగు సాహిత్య లోకంలో చివరి కోవకు చెందిన మహనీయులు, మహామహులు వేటూరి ప్రభాకరశాస్త్రి. తెలుగు సాహిత్యానికి సక్రమమైన రూపం కల్పించి, ప్రజలందరికీ అందించే ప్రయత్నంలో తమ జీవితాలను ధారపోసిన మహనీయుల్లో అగ్రగణ్యులు వేటూరి.చరిత్రలో లభ్యమవుతున్న, మొట్ట మొదటిదిగా భావించ బడిన తెలుగు పదము "నాగబు" అని కనుగొన్నది ఆయనే కావడం విశేషం. "భాష అడవి వంటిది- కవిత ఉద్యానవనం వంటిది. ఉద్యానవన పెంపు సొంపులకు అరణ్య పరిశోధన అవసరమైనట్టే సుకవితకి భాషా పరిశోధన అవసరం" అని గట్టిగా నమ్మారు.చిన్నతనంలోనే సంపాదించుకున్న "శతావధాని వేటూరి ప్రభాకరశాస్త్రి" అనే గొప్ప పేరును తృణ ప్రాయంగా త్యజించి, తన జీవితానికి అర్థం పరమార్థం అవధానం కాదని, నిరంతర పరిశోధన అని నిర్ణయించుకుని, పరిశోధనకే అంకితమైన ధన్యజీవి వేటూరి. వేటూరి ప్రభాకరశాస్త్రి (ఫిబ్రవరి 7, 1888 - ఆగష్టు 29, 1950) తెలుగు కవి, భాష పరిశోధకులు, చరిత్రకారులు, రచయిత, విమర్శకులు, రేడియో నాటక రచయిత, తెలుగు, సంస్కృత పండితులు. వేటూరి కేవలం మేధావి మాత్రమే కాదు. తెలుగు భాషా, చారిత్రక సాహిత్య నిర్మాణానికి అక్షరాలను పేర్చిన మేస్త్రీ. ఆయన రచయిత మాత్రమే కాదు. విమర్శనా వ్యాస రచనకు ఆద్యులు. పన్నెండో ఏటే పరభాషలో కవిత చేసిన అనన్య సామాన్యులు. పిన్నవయసు శతావధాని. తెలుగు లిపి ప్రాచీనతకు ఆధారంగా దొరుకుతున్న మొట్ట మొదటి తెలుగు పదం "నాగబు" గురించి వెలుగు లోనికి తెచ్చిందే వేటూరే కావడం విశేషం. తరువాత కాలంలో అది 'నాగబుద్ధి' అనే పేరులో చివరి అక్షరం మరుగై పోగా 'నాగబు' మాత్రమే శాస్త్రికి దొరికిందని పండితులు తేల్చారు. పదం ఏదయినా మన లిపి ప్రాచీనతను వెదకటానికి అది చాలా తోడ్పడిందనేది కాదన లేని వాస్తవం. ప్రభాకర శాస్త్రి 'నాగబు' తెలుగువారి చరిత్ర గురించిన కొత్త ఆలోచనలకు దోహదపడింది అనేది సత్యం. తొలిసారిగా అన్నమయ్య ఉనికిని లోకానికి చాటి చెప్పింది కూడా ఆయనే. అయిదు శతాబ్దాలకు పైగా మరుగున పడిన పదకవితా పితామహుని గురించి తెలియని పరిస్థితుల్లో అన్నమయ్య జీవితం గురించి, ఆయన రచనల గురించీ ఎన్నో విశేషాలను శాస్త్రి వెలుగులోకి తెచ్చారు. తాళ్ళపాక చిన్నన్న వ్రాసిన "అన్నమాచార్య చరిత్ర"ను పరిష్కరించి ప్రచురించారు. అన్నమాచార్య ఉత్సవాలకు శ్రీకారం చుట్టి, ఆయన పదాలకు ప్రాచుర్యం కల్పించారు. సి.పి. బ్రౌను గురించి, తొలి తెలుగు కవయిత్రి తిమ్మక్కను గురించీ ఈ తరానికి తెలియ జేసింది ఆయనే.




కాలగర్భంలో కలిసి పోతున్న తెలుగు సంస్కృతీ చరిత్ర పునరుద్ధరకోసం కంకణ ధారియై, దీక్షాదక్షులై సిద్ధి పొందిన తాపసి ఆయన. ప్రభాకరశాస్త్రి, కృష్ణా జిల్లా, మోపిదేవి మండలములో కృష్ణా నది తీరమున ఉన్న పెదకళ్ళే పల్లిలో శ్రీవత్స గోత్రజులైన వేటూరి సుందరశాస్త్రి, శేషమ్మలకు 1888, ఫిబ్రవరి 7 న జన్మించారు. ప్రభాకర శాస్త్రి ప్రాథమిక విద్య స్వగ్రామము లోనే నడిచింది. తండ్రి వద్ద, మద్దూరి రామావధాని వద్ద సంస్కృతాంధ్రములను నేర్చు కొన్నారు. ఉపనయనమైన తర్వాత ప్రభాకరశాస్త్రిని ఆయన తండ్రి శాస్త్రాలు అభ్యసించడానికి చల్లపల్లిలోని అద్దేపల్లి సోమనాథ శాస్త్రి వద్ద చేర్పించారు. 16 యేళ్ల వయసులో, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి బందరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని తెలిసి కొందరు సహాధ్యాయులతో కలిసి అక్కడ చేరారు. తెలుగులో తనకు తెలిసినదంతా చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రితో ముఖతః వినోద గోష్ఠిలో విని నేర్చుకున్నదేనని ప్రభాకర శాస్త్రి చెప్పుకున్నారు. తన 19వ యేట మద్రాసు చేరి వెస్లీ మిషన్ హైస్కూలులో తెలుగు పండితునిగా రెండేళు ్ళ పనిచేశారు. ఆ సమయములో మద్రా సు ప్రాచ్యలిఖిత పుస్తకశాలకు వెళ్ళి అక్కడి గ్రంథాలను చదువుతుండే వారు. ప్రభాకరశాస్త్రి, తెలుగులో అనేక కావ్యాలు రచించడముతో పాటు అనువాదాలు, వివరణా గ్రంథాలు రచించారు. ఆయన ప్రాచ్యలిఖిత పుస్తకాలయ ములో అనేక తెలుగు గ్రంథాలను చారిత్రకాధారములతో సవివరముగా పరిష్కరించి ప్రకటించారు.శృంగార శ్రీనాథం, క్రీడాభిరామం, బసవ పురాణం, రంగనాథ రామాయణం, తంజావూరి ఆంధ్ర రాజుల చరిత్ర, ప్రాచీనాంధ్ర శాసనములు, శాతవాహనులు, ఇక్ష్వాకులు, రెడ్డిరాజులు, చాటుపద్య మణి మంజరి, అన్నమాచార్య కీర్తనలు, తొలి తెలుగు రచయిత్రి తిమ్మక్క, తొలి తెలుగు శాసనము... తదితరాలను ఈరోజు అందుబాటులో ఉంచడానికి వేటూరి కృషియే కారణం. తమిళ, కన్నడ భాషలతో బాగా పరిచయము ఏర్పరచుకొని, ఆండాళ్ రాసిన కొన్ని తమిళ పాశురాలను తెలుగులోకి అనువదించారు. మద్రాసు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారంలో విస్తృత పరిశోధనలు చేశారు. అప్పటి వరకూ వెలుగులోకి రాని ఎన్నో తాళపత్రాలు, శాసనాలు, పుస్తకాలను పరిష్కరించారు. తాను ప్రచురించిన ప్రతి గ్రంథానికీ విపుల పీఠికా నిర్మాణం గావించారు. ముప్పయి సంవత్సరాలు మద్రాసులోనే ఉండి సాహితీ సరస్వతికి ఎనలేని సేవ చేశారు. శాస్త్రి సంస్కృత రూపకాలను తెలుగులోకి అనువాదం చేశారు. తెలుగు సాహితీ లోకంలో లబ్ధప్రతిష్ఠులు, పండితులు, పరిశోధకులు, ప్రాచీన వాఙ్మయ ప్రియులు అయిన వేటూరి ప్రభాకర శాస్త్రి తెలుగు దేశంలో బాల బాలికలు పాడే పాటలు, పలికే మాటలు, చెప్పుకునే కథలు కొన్నింటిని సేకరించి 'భారతి' (1930) లో 'బాలభాష' అనే పేరుతో ప్రచురించారు. ప్రభాకరశాస్త్రిని కవిగా, చరిత్ర పరిశోధకులుగా, శాసన పరిశోధకులుగా, ప్రాచీనాంధ్ర సంకలన ప్రచురణకర్తగా, సంస్కృత రూపకానువాదకర్తగా, తాళపత్ర గ్రంథ వివరణ రచయితగా, అన్నమయ్య సంకీర్తన సాహిత్యోద్ధారకులుగా, అన్నమాచార్య ఉత్సవాల ప్రథమ ప్రారంభకులుగా తెలుగు ప్రజలు చిరకాలం గుర్తుంచు కుంటారు. ఆయన తెలుగు సాహిత్యంలో చిరస్మరణీయులు, తెలుగువారికి ప్రాతఃస్మరణీయులు.

ధర్మఘంట

# మీకు ఏది సరైనదనిపిస్తే అదే చేయండి

రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. జో ఉచిత్ సమ్జో వహీ కరో (మీరు సరైనది అనుకున్నది చేయండి) అంటూ వ్యంగ్యంగా విమర్శించారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం ఉదయం చేపట్టిన నిరసనలో పాల్గొన్న రాహుల్, ఈ మేరకు పలు వ్యాఖ్యలు చేశారు.

శుక్రవారం ఉదయం పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జో ఉచిత్ సమ్జో వహీ కరో అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన కొనసాగించారు. భారత్, అమెరికా డీల్‌ను ట్రాప్ డీల్‌గా వర్ణిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఆ సమయంలో వారితోపాటు రాహుల్ గాంధీ కూడా పాల్గొని నినాదాలు చేశారు. అప్పుడే మీడియాతో మాట్లాడుతూ, జో ఉచిత్ సమ్జో వహీ కరో అంటూ విమర్శించారు.




అదే సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా మోదీ ప్రసంగం తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోందని, ప్రతిపక్షం లేవనెత్తిన కీలక అంశాలకు ప్రధాని సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారని ఆరోపించారు. ప్రధాని ప్రసంగ సమయంలో ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ వాకౌట్ చేసిన విషయం తెలిసిందే. జాతీయ భద్రత, చైనా అంశాలపై తమ ఆందోళనలకు సరైన సమాధానం రాలేదనే కారణంతో సభను బహిష్కరించామని ఖర్గే తెలిపారు. "ప్రధాని ప్రసంగానికి స్పందించాల్సిన అవసరం లేదు. కానీ ఆయన చెప్పిన అసత్యాలకు సమాధానం ఇవ్వాల్సి వస్తోంది. అబద్ధాలను పదేపదే చెప్పడం ఆయన అలవాటైపోయింది" అని ఖర్గే విమర్శించారు. 97 నిమిషాల ప్రసంగంలో ప్రధాని గత 100 ఏళ్లు, 75 ఏళ్లు, 50 ఏళ్ల చరిత్ర గురించి మాత్రమే మాట్లాడారని, కానీ ప్రస్తుత సమస్యలపై స్పష్టత ఇవ్వలేదన్నారు. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం. నరవాణే రాసిన స్మృతిగ్రంథం (మెమోయర్) అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వం సభను తప్పుదోవ పట్టించిందని ఖర్గే ఆరోపించారు.

**ప్రభుత్వం ఎందుకు ఇబ్బందిపడింది?**

"ఆ పుస్తకం ఇప్పటికే ప్రచురితమై మా చేతుల్లో ఉంది. అయితే అది ప్రచురించలేదని రక్షణ మంత్రి పార్లమెంట్‌లో ఎలా చెబుతారు? ఇది మీ కళ్ల ముందే ఉన్న విషయం" అంటూ ప్రశ్నించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అదే విషయాన్ని పునరావృతం చేశారని, చివరికి రాహుల్ గాంధీ సభలో పుస్తకాన్ని చూపించిన తర్వాత నిజం బయటపడిందన్నారు. అలాగే లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చైనా అంశాన్ని లేవనెత్తినప్పుడు ప్రభుత్వం ఎందుకు ఇబ్బందిపడిందని ఖర్గే ప్రశ్నించారు.

"నిజం వినండి, సమాధానం ఇవ్వండి. లేదంటే ఖండించండి" అని వ్యాఖ్యానించారు. ప్రధాని ప్రసంగంలో విషయపరమైన సమాధానాలు లేకపోవడంతోనే ప్రతిపక్షం వాకౌట్ చేసినట్లు చెప్పారు. "మేం లేవనెత్తిన సమస్యలకు ఆయన దగ్గర సమాధానం లేదు. తర్వాత మాపై విమర్శలు చేయడమే చేశారు" అని విమర్శించారు. సిక్కు సమాజాన్ని అవమానించామన్న ఆరోపణలను కూడా ఖర్గే ఖండించారు. "సిక్కు సమాజాన్ని మేం గౌరవిస్తాం. డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి రెండుసార్లు ప్రధానిగా సేవలందించారు" అని గుర్తుచేశారు. గత 10 ఏళ్లుగా కాంగ్రెస్‌పై విమర్శలు చేయడమే తప్ప ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టలేదని ఖర్గే ఆరోపించారు.

**ప్రధాని ప్రసంగం అంతా అసత్యాలతోనే!**

అదే సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కూడా ప్రధాని ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యసభలో ప్రతిపక్షం లేవనెత్తిన కీలక అంశాలకు ప్రధాని సమాధానం ఇవ్వలేదని ఆరోపించారు. "ప్రధాని ప్రసంగం అసత్యాలతో, అసహనంతో నిండి ఉంది. 97 నిమిషాల ప్రసంగం నిరాశాజనకం" అంటూ ఎక్స్ వేదికగా స్పందించారు. అంతర్జాతీయ అంశాలపై కూడా కేంద్ర ప్రభుత్వం మౌనం పాటిస్తోందని రమశ్ ఆరోపించారు. భారత్– పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం చేశానని చేసిన వ్యాఖ్యలపై ప్రధాని స్పందించలేదని ప్రశ్నించారు. అలాగే చైనా అంశంలో కూడా స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు.

# విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు

ప్రముఖ సినీ నటుడు, 'తమిళగ వెట్రి కజగం' పార్టీ అధినేత దళపతి విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆదాయపు పన్ను శాఖ తనకు విధించిన రూ.1.50 కోట్ల భారీ జరిమానాను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసింది. ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఉత్తర్వులు చట్టబద్ధంగానే ఉన్నాయని, నిర్ణీత గడువులోపే ఆ నోటీసులు జారీ అయ్యాయని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పింది. దీంతో విజయ్ ఇప్పుడు ఆ జరిమానా చెల్లించడం లేదా పై కోర్టులకు వెళ్లడం అనివార్యమైంది. ఈ కేసు మూలాలు 2015 నాటివి. 2015 సెప్టెంబర్‌లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు విజయ్ నివాసంలో ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో విజయ్ నటించిన 'పులి' సినిమాకు సంబంధించి కొన్ని కీలక పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సినిమా ద్వారా విజయ్ సుమారు రూ.15 కోట్ల అదనపు ఆదాయాన్ని పొందారని, కానీ ఆ మొత్తాన్ని తన ఆదాయపు పన్ను రిటర్నుల్లో చూపించలేదని ఐటీ శాఖ ఆరోపించింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఈ ఆదాయాన్ని దాచిపెట్టారన్నది ప్రధాన అభియోగం.



**రూ.1.50 కోట్ల పెనాల్టీ**

సోదాల్లో లభించిన ఆధారాల మేరకు ఐటీ శాఖ చర్యలకు ఉపక్రమించింది. లెక్కల్లో చూపని ఆ రూ.15 కోట్ల ఆదాయానికి సంబంధించి, 2022 జూన్ 30న ఒక ఉత్తర్వు జారీ చేసింది. దీని ప్రకారం విజయ్ రూ.1.50 కోట్ల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ విజయ్ 2022లోనే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ జడ్జి బెంచ్, 2022 ఆగస్టు 16న పెనాల్టీ చెల్లింపుపై మధ్యంతర స్టే విధించింది.

**వాదనలు ఏంటి?**

విజయ్, ఐటీ శాఖ తరఫున హోరాహోరీ వాదనలు జరిగాయి. "ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఆర్డర్ కాలం చెల్లింది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 275 ప్రకారం, 2019 జూన్ 30 లోపే ఈ ఉత్తర్వులు ఇవ్వాలి. కానీ మూడేళ్లు ఆలస్యంగా ఇచ్చారు కాబట్టి దీన్ని రద్దు చేయాలి" అని విజయ్ తరఫున వాదనలు వినిపించారు. చట్టంలోని సెక్షన్ 263 ప్రకారం, షోకాజ్ నోటీసు జారీ చేయడం, పెనాల్టీ విధించడం అన్నీ నిబంధనల ప్రకారమే, నిర్ణీత గడువులోపే జరిగాయి. ఇందులో ఎలాంటి ఉల్లంఘన లేదు" అని ఐటీ శాఖ వాదనలు వినిపించింది.

**న్యాయమూర్తి తీర్పు ఇదే**

ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ సెంథిల్‌కుమార్ రామమూర్తి గత నెలలో (జనవరి 23న) తీర్పును రిజర్వ్ చేశారు. తాజాగా శుక్రవారం తుది తీర్పు వెలువరించారు. "ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఆర్డర్ గడువులోపే ఉంది. ప్రక్రియలో ఎలాంటి లోపాలు కనిపించడం లేదు. కాబట్టి ఈ పిటిషన్‌ను కొట్టివేస్తున్నాం" అని న్యాయమూర్తి ప్రకటించారు.

**విజయ్‌కు ఉన్న ఆప్షన్ ఏంటి?**

పిటిషన్‌ను కొట్టివేసినప్పటికీ, కోర్టు విజయ్‌కు ఒక వెసులుబాటు కల్పించింది. ఐటీ శాఖ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ లేదా సంబంధిత అప్పీలేట్ అథారిటీని ఆశ్రయించడానికి విజయ్‌కు స్వేచ్ఛ ఉందని తెలిపింది. పరిమితి చట్టం కాకుండా ఇతర అంశాలపై అక్కడ పోరాడవచ్చని సూచించింది. రికార్డుల ప్రకారం, విజయ్ 2016-17 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.35.42 కోట్ల ఆదాయాన్ని డిక్లేర్ చేశారు. అయితే సోదాల్లో బయటపడ్డ ఆ రూ.15 కోట్ల అదనపు ఆదాయం లెక్కల్లో లేకపోవడమే ఇప్పుడు ఈ జరిమానాకు దారితీసింది.

# 'ప్రజలే మిమ్మల్ని వద్దనుకున్నారు'

జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్‌కు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురైంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఛాలెంజ్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. బిహార్ ఎన్నికల సమయంలో ఎన్‌డీఏ కూటమి మహిళలకు రూ.10 వేలు పంపిణీ చేసిందని, అది నియామావళిని ఉల్లంఘించడమే అంటూ ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని విచారించింది. ఈ సందర్భంగా అత్యున్నత ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. 'ప్రజలే మీ పార్టీని వద్దనుకున్నారు' అని చురకలంటించింది. ఇప్పుడు ఈ న్యాయ వేదికను ప్రచారానికి వాడుకుంటున్నారా అంటూ ప్రశ్నించింది.



"అసెంబ్లీ ఎన్నికల్లో మీకు ఎన్ని ఓట్లు వచ్చాయి? ఇప్పటికే ప్రజలు మిమ్మల్ని తిరస్కరించారు. ఇప్పుడు ప్రజాదరణ పొందడానికి న్యాయ వేదికను ఉపయోగించుకుంటున్నారా? ఇంతవరకు వేచిచూడకుండా అప్పుడే ఎవరైనా ఆ పథకం గురించి మా దృష్టికి తీసుకువచ్చి ఉండాల్సింది. ఇప్పుడు వచ్చి ఎన్నికలను రద్దు చేయాలంటూ ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నారు. ఈ సమస్య కేవలం రాష్ట్రానికి సంబంధించినది కాబట్టి, మీరు హైకోర్టును సంప్రదించండి." అని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. మరోవైపు, ఎన్నికల ముందు ఉచితాల గురించి దాఖలైన పిటిషన్‌ను పరిశీలిస్తున్నామని, మార్చిలో వాటిని విచారిస్తామని ధర్మాసనం పేర్కొంది.

**ఎన్నికల్లో ఘోర ఓటమి పాలైన జన్‌సురాజ్ పార్టీ !**

గతేడాది నవంబర్‌లో బిహార్‌లో 243 స్థానాలకు గానూ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అందులో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి 202 స్థానాలను గెలుచుకుని అధికారాన్ని నిలబెట్టుకుంది. అయితే, ఆ ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ పార్టీ 238 స్థానాల్లో పోటీకి దిగి ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. అంతేకాదు, ఆ పార్టీ అభ్యర్థుల్లో చాలా మంది తమ డిపాజిట్లనూ కోల్పోయారు. ఈ నేపథ్యంలో జన్ సురాజ్ పార్టీ (జేఎస్‌పీ) ఎన్‌డీఏ కూటమి గెలుపును సవాల్ చేస్తూ బిహార్‌లో కొత్తగా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

అయితే, జన్‌సురాజ్ పార్టీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సీ.యు. సింగ్ తన వాదనలు వినిపించారు. ఎన్‌డీఏ కూటమి, ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ప్రకటించిన పథకాన్ని 'ఎంసీసీ' అమల్లో ఉండగానే అందుకు సంబంధించిన నిధులు విడుదల చేసిందని ఆయన ఆరోపించారు. అది ఓటర్లను ప్రభావితం చేయడానికి ఉద్దేశపూర్వక ప్రయత్నమని పిటిషన్‌లో పేర్కొన్నారు.

**అసలు ఈ పథకం లక్ష్యమేంటి?**

బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్‌డీఏ కూటమి వ్యూహాత్మకమైన అడుగులు వేసింది. రాష్ట్ర మహిళల అభ్యున్నతి కోసం 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున 75 లక్షలమంది మహిళల బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ చేశారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో బిహార్ ఎన్‌డీయే ప్రభుత్వం రూ.7,500 కోట్లతో ఈ పథకాన్ని రూపొందించింది. ప్రతి కుటుంబంలోని ఓ మహిళకు జీవనోపాధిలో భాగంగా వారు ఎంచుకున్న రంగంలో ఆర్థికసహాయం అందిస్తామని తెలిపింది. వ్యవసాయం, పశుపోషణ, హస్తకళలు, టైలరింగు, నేత, చిన్నతరహా సంస్థల వంటి ఎంపిక చేసిన రంగాల్లో మహిళలకు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పింది. ఇదిలా ఉండగా, బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమిలోని బీజేపీ పార్టీ 89 స్థానాలను దక్కించుకోగా, జేడీయూ 85, ఎల్‌జేపీ (ఆర్‌వీ) 19 స్థానాలను, హెచ్‌ఏఎం 5, ఆర్‌ఎల్‌ఎం 4 స్థానాలను దక్కించుకున్నాయి. ఉపముఖ్యమంత్రులు విజయ్ కుమార్ సిన్హా, సామ్రాట్ చౌధరీతో పాటు జానపద గాయనీ మైథిలీ ఠాకూర్, ప్రేమ్ కుమార్, శ్రేయసి సింగ్, బిజేంద్ర ప్రసాద్ యాదవ్ తదితర కీలక నేతలు విజయం సాధించారు. మరోవైపు, ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ మాత్రం కేవలం 35 సీట్లకే పరిమితమై ఘోర ఓటమిని చవిచూసింది.

## మా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము ప్రధానికి లేదు

ప్రధాని నరేంద్రమోదీపై కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు, రాజ్యసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. గురువారం రాజ్యసభలో ప్రధాని చేసిన ప్రసంగంలో పనికొచ్చే అంశం ఒక్కటి కూడా లేదని ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో పార్లమెంట్‌ను నడపడం లేదని విమర్శించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఖర్గే.. నరేంద్రమోదీ అబద్ధాలు మళ్లీమళ్లీ చెప్పడమే తన పనిగా పెట్టుకున్నారని ఖర్గే ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో జరిగిన చర్చకు ప్రధాని గురువారం సమాధానమిచ్చారు. అయితే ప్రధాని 97 నిమిషాల సమాధానంలో ఒక్కటైన్నా ముఖ్యమైన విషయంగానీ, తప్పనిసరి విషయంగానీ లేదని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై తాము చేసిన ప్రతిపాదనల్లో ఒక్కదానికి కూడా ప్రధాని స్పందించలేదని ఖర్గే చెప్పారు. ఆయన కేవలం 100 ఏళ్లు, 75 ఏళ్లు, 50 ఏళ్లు అని ఏదేదో మాట్లాడారని ఎద్దేవా చేశారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీ ఆర్మీ మాజీ చీఫ్ నరవణె పుస్తకం విషయాన్ని ప్రస్తావించంగానే అధికార పక్షం మొత్తానికి నొప్పి కలిగిందని ఖర్గే వ్యాఖ్యానించారు.

## గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్.. ముగ్గురు మావోయిస్టులు, ఒక కమాండో మృతి

మహారాష్ట్ర లోని గడ్చిరోలిలో మరో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. నిన్న (గురువారం) ఉదయం నుంచి భద్రతాబలగాలు, మావోయిస్టుల (మ్ఖిశీఱర్ం) మధ్య జరుగుతున్న ఎదురుకాల్పుల్లో ఒక కమాండో కూడా ప్రాణాలు కోల్పోయారు. మరో పోలీస్ అధికారి తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భమ్రాగడ్ తాలూకాలో గురువారం నుంచి ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. ఇందులో ఇద్దరు మహిళలతో సహా ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తోపాటు పలు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులతో జరిగిన ఎదురుకాల్పుల్లో సీ-60 కమాండో దీపక్ చిన్న మాధవి (38) తీవ్రంగా గాయపడటంతో అతడిని హెలికాప్టర్‌లో భమ్రాగడ్‌లోని ఆస్పత్రికి తరలించగా అక్కడ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో అధికారి కూడా గాయపడగా.. అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా ప్రాంతంలో మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## మీకు చేతకకాపోతే చెప్పండి స్పీకర్ కు సుప్రీం ఫైనల్ వార్నింగ్

**న్యూఢిల్లీ :** ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్‌పై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీంకోర్టు చివరి అవకాశమిచ్చింది. ఈ అంశంపై మూడు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పష్టమైన గడువు విధించింది. నిర్ణీత గడువులోగా నిర్ణయం ప్రకటించకపోతే కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించింది.పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌ల ధర్మాసనం ఇవాళ విచారణ జరిపింది. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో ఇప్పటికే స్పీకర్‌కు చాలా సమయం ఇచ్చామని గత విచారణలో వ్యాఖ్యానించిన కోర్టు, ఈసారి మరింత కఠినంగా వ్యవహరించింది.విచారణ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇప్పటికే విచారణ జరుపుతున్నారని కోర్టుకు తెలిపారు. ఒక ఎమ్మెల్యే పిటిషన్‌పై విచారణ పూర్తయిందని, మరో ఇద్దరిపై ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిర్ణయం తీసుకోవడానికి మరింత సమయం కావాలని ఆయన కోరారు.ప్రభుత్వ న్యాయవాది అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, తుది అవకాశంగా మూడు వారాల గడువు మంజూరు చేసింది. ఈ గడువు తర్వాత తదుపరి విచారణ జరుపుతామని పేర్కొంటూ, కేసును మూడు వారాలకు వాయిదా వేసింది.

## 10 తర్వాత ట్రేడ్ డీల్‌పై ఉమ్మడి ప్రకటన

**న్యూఢిల్లీ :** భారత్, అమెరికా మధ్య ఒక ప్రధాన వాణిజ్య ఒప్పందం ప్రకటించిన తర్వాత, రెండు దేశాలు ఇప్పుడు ఒప్పందం పూర్తి వివరాలు వెల్లడికి సిద్ధమవుతున్నాయి. దీనిపై ఒక ఉమ్మడి ప్రకటన రెడీ చేస్తున్నాయి. ఈ ఉమ్మడి ప్రకటన రాబోయే నాలుగు నుంచి ఐదు రోజుల్లో లేదా అంతకంటే ముందుగానే వస్తుంది. రెండు రోజుల తరువాత, అమెరికా ఒక కార్యనిర్వాహక ఉత్తర్వు జారీ చేస్తుందని భావిస్తున్నారు, ఇది భారతీయ వస్తువులపై సుంకాలను 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తుంది.ఈ సమాచారాన్ని కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్, వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్ అందించారు. ఈ వారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన అదే హై-ప్రొఫైల్ వాణిజ్య ఒప్పందం ఇదేనని వివరించారు. ఈ ఒప్పందంపై దాదాపు ఒక సంవత్సరం నుంచి చర్చలు కొనసాగుతున్నాయి. మార్చి మధ్య నాటికి ఈ ఒప్పందం అధికారికంగా సంతకాలు జరగొచ్చని పియూష్ గోయల్ కూడా పేర్కొన్నారు.న్యూఢిల్లీలో గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జిసిసి) అధికారులతో సంయుక్త విలేకరుల సమావేశం తర్వాత విలేకరులతో మాట్లాడుతూ పియూష్ గోయల్ మాట్లాడుతూ, "ఇద్దరు నాయకులు అంగీకరించినట్లుగా భారత్, యునైటెడ్ స్టేట్స్ మధ్య మంచి చర్చలు జరుగుతున్నాయి. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ) మొదటి దశ దాదాపు సిద్ధంగా ఉంది. రాబోయే నాలుగు నుంచి ఐదు రోజుల్లో లేదా ముందుగానే, భారత్, యునైటెడ్ స్టేట్స్ మధ్య ఉమ్మడి ప్రకటన జారీ అవుతుందని, దాని ఆధారంగా, ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆశిస్తున్నాము."ఈ ఉమ్మడి ప్రకటన తర్వాత, భారత్‌పై విధించిన 25 శాతం సుంకం, 25 శాతం జరిమానా సుంకాన్ని అమెరికా మొత్తం 50 శాతంగా 18 శాతానికి తగ్గించవచ్చని పియూష్ వివరించారు. ఇది తరువాత అధికారిక ముసాయిదా ఒప్పందానికి దారి తీస్తుంది, దీనిపై మార్చి మధ్యలో న్యూఢిల్లీ, వాషింగ్టన్ మధ్య సంతకం చేస్తారని భావిస్తున్నారు.

కొత్త టారిఫ్ ఒక కార్యనిర్వాహక ఉత్తర్వు ద్వారా అమలు

అమెరికా కార్యనిర్వాహక ఉత్తర్వు తర్వాత కొత్త 18 శాతం సుంకం అమల్లోకి వస్తుందని పియూష్ గోయల్ అన్నారు. ఉమ్మడి ప్రకటన జారీ అయిన రెండు రోజుల తర్వాత ఈ కార్యనిర్వాహక ఉత్తర్వు రావచ్చని ఆయన అన్నారు. "ఉమ్మడి ప్రకటన నాలుగు నుంచి ఐదు రోజుల్లో లేదా అంతకంటే ముందే రావచ్చు. మేము ఈ మొత్తం ప్రక్రియను చాలా వేగంగా పూర్తి చేయాలని చూస్తున్నాం" అని మంత్రి అన్నారు.

ఈ నిర్ణయం భారత్ ఎగుమతులకు తక్షణ ప్రయోజనం చేకూరుస్తుంది, దీని విలువ విౕ30 బిలియన్లకు పైగా ఉంటుందని అంచనా. వీటిలో వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు, తోలు ఉత్పత్తులు, పాదరక్షలు, సముద్ర ఉత్పత్తులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు ఉన్నాయి. ఈ విషయం తెలిసిన వ్యక్తులు సుంకం తగ్గింపు ఈ రంగాల్లో అమెరికాకు అమ్మకాలను పెంచుతుందని చెప్పారు.

రాజేష్ అగర్వాల్ తదుపరి ప్రక్రియను వివరించారు.

వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్ కూడా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఉమ్మడి ప్రకటన అనేది ఒక సాధారణ ప్రక్రియ అని అన్నారు. "నాయకత్వ స్థాయిలో ఒప్పందం ఖరారైన తర్వాత, ఉమ్మడి ప్రకటన జారీ అవుతుంది. మంత్రి పియూష్ గోయల్ చెప్పినట్లుగా, అది రాబోయే నాలుగు నుంచి ఐదు రోజుల్లో లేదా అంతకంటే ముందుగానే రావచ్చు" అని ఆయన అన్నారు.

ఉమ్మడి ప్రకటన తర్వాత, దీనిని చట్టపరమైన ఒప్పందంగా మారుస్తామని, ఆ ఒప్పందం అమల్లోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. దీనికి మార్చి మధ్యకాలం గడువు అని అగర్వాల్ పేర్కొన్నారు. భారత్‌లో సుంకాలు ఓఈఔ వ్యవస్థ కింద నియంత్రిస్తున్నందున, చట్టపరమైన ఒప్పందంపై సంతకం చేసిన తర్వాతే భారత్ సుంకాల తగ్గింపు జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. యునైటెడ్ స్టేట్స్‌లో, కార్యనిర్వాహక ఆదేశాల ద్వారా సుంకాలు విధిస్తున్నారు, కాబట్టి అక్కడ సుంకాలను తగ్గించే నిర్ణయం ముందుగానే ఉండవచ్చు.

ధర్మఘంట

# దేవుడిపై ఒట్టేసి రైతులను మోసం చేసిన పాపాత్ముడు రేవంత్‌రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

పడుతుందని ఆపామని చెప్పారు.
కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జిన్నారంను మున్సిపాలిటీ చేసి మీ మీద పన్నుల భారం మోపిందని, ఇప్పుడు ఎవరికి ఓటేద్దాం..? అని ఓటర్లను ప్రశ్నించారు. మనల్ని మంచిగా చూసుకున్న వాళ్ళకు, మన భారాన్ని తగ్గించే వాళ్ళకే ఓటేద్దామని అన్నారు. కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఆ హామీని నెరవేర్చారని చెప్పారు. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి రెండేళ్లు గడిచినా ఇవ్వడం లేదని విమర్శించారు. ఏపీలో చంద్రబాబు రూ.4000 ఇస్తానని చెప్పి ఇస్తున్నాడు కదా? మరి ఇక్కడ రేవంత్ రెడ్డికి ఎందుకు చేతులు రావడం లేదు..? అని ప్రశ్నించారు.
మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశాడని హరీష్‌రావు విమర్శించారు. ఈ 24 నెలల్లో ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ.60,000 చొప్పున బాకీ పడిందని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు బతుకమ్మకు ప్రతి మహిళకు చీర ఇచ్చేదని, రేవంత్ రెడ్డి వచ్చాక చీర లేదు, గాజులు లేవని చెప్పారు. ఏదో గ్రూపులో ఉన్న కొద్దిమందికి



ఇచ్చి చేతులు దులుపుకున్నాడని అన్నారు. ఫ్రీ బస్సు అని చెప్పి మగవాళ్లకు టికెట్ రేట్ డబుల్ చేశాడని తెలిపారు. ఆడోళ్ళకు సీటు దొరక్క తిప్పలు పడుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి వచ్చాక 5 పంటలు వస్తే.. రెండింటికి ఇచ్చి మూడింటికి రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు. నాటేసిన వాళ్లకే రైతుబంధు ఇస్తా, శాటిలైట్‌లో చూసి ఇస్తా అని కొత్త నిబంధనలు పెట్టి రైతులను గోస పెడుతున్నాడని రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు మండిపడ్డారు. దేవుడి మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఏ ఊర్లో చూసినా సగం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో మీరు కారు గుర్తుకు ఓటు గుద్దితే.. రేవంత్ రెడ్డికి గూబ గుయ్యిమనాలె అని పిలుపునిచ్చారు. అప్పుడే భయపడి హామీలైనా అమలు చేస్తాడని అన్నారు. ఓటుకు 5 వేలు ఇస్తామంటారని, అవి తీసుకొని మోసపోవద్దని హెచ్చరించారు. మహిళలకు రావాల్సిన రూ.60,000, అవ్వ తాతలకు రూ.4000 పెన్షన్ రావాలంటే బీఆర్ఎస్ గెలవాలని అన్నారు. అవ్వతాతలు పెన్షన్ అడిగితే లాగుల తొండలు ఇడిసిపెడతా అంటాడని, మహిళలు హామీల గురించి అడిగితే మెడలో పేగులు వేసుకుంటా అంటాడని, తులం బంగారం ఏదని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడని హరీష్‌రావు సీఎంను విమర్శించారు. ప్రశ్నిస్తే కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి సీఎం అహంకారాన్ని దించాలని పిలుపునిచ్చారు. రెండేళ్లు ఓపిక పట్టాలని, వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. జిన్నారం సమస్యలు పరిష్కరించుకుందామని చెప్పారు. రేవంత్ రెడ్డి ముస్లింలకు ఒక్క రూపాయి పని కూడా చేయలేదని, కాబట్టి అందరూ ఏకమై కారు గుర్తు అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# విజయారెడ్డి ఆత్మహత్య వెనుక ఏం జరిగింది

**హైదరాబాద్ :** ఏ కాకి కూడా ఏకాకి కాదు అంటారు. దీనిని బట్టి ఒంటరిగా ఉండడాన్ని చివరికి పక్షులు కూడా తట్టుకోలేవు. అందువల్లే అవి గుంపులుగా వెళ్తాయి. సమూహం లాగా బతుకుతుం టాయి. పక్షులతో పోల్చి చూస్తే ఎంతో తెలివైన మనుషులు మాత్రం ఇప్పుడు ఒంటరితనాన్ని కోరు కుంటున్నారు. కొందరు అందులో ఆనందాన్ని వెతుక్కుం టుంటే.. మరికొందరేమో ఆ ఒత్తిడి తట్టుకోలేక కీలక నిర్ణయా లు తీసుకుంటున్నారు. వారు తీసుకుంటున్న నిర్ణయాలు కుటుంబాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ నగరంలో చర్లపల్లి, ఘట్ కేసర్ ప్రాంతాల మధ్య విజయ రెడ్డి అనే మహిళ ఆత్మహత్య చేసుకుంది. తన కుమార్తె చేతన, కుమారుడు విశాల్ తో ఆమె ఆత్మహత్య చేసుకుంది. విజయ రెడ్డి తన కుమార్తె, కుమారుడితో కలిసి అలా చనిపోడాన్ని చాలామంది జీర్ణించుకోలేకపోతున్నారు. గూడ్స్ రైలు కింద పడి అలా చనిపోవడం అందరినిగ్భ్రాంతికి గురిచేస్తుంది. పోలీసులు విజయరెడ్డి ఫోన్, లాప్ టాప్ స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపిస్తున్నారు. అయితే ఇప్పటికే కొంతమందిని పోలీసులు విచారించారు. ఈ కేసులో ఇప్పటికే పోలీసులు ఒక ప్రాథమిక అంచనాకొచ్చారు. విజయ రెడ్డి ఒంటరితనం వల్లే ఇంతటి దారుణానికి కారణమని తెలుస్తోంది. ఈ ఘటన కంటే ముందు విజయ రెడ్డి కారులో ప్రయాణించారు. ఆ సమయంలో ఆమె పిల్లలు కూడా ఉన్నారు. జీవితం.. ఎదురయ్యే సవాళ్లు.. ఒంటరితనం వంటి వాటిని పిల్లలకు విజయ రెడ్డి వివరించినట్టు తెలుస్తోంది. అందువల్లే వారు కూడా తల్లితో పాటు వెళ్లిపోయారు. ఈ ఘటన జరిగిన తర్వాత విజయ రెడ్డి, ఆమె పిల్లలకు వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. భర్త సురేందర్ రెడ్డి దుబాయ్ నుంచి వచ్చిన తర్వాత అంత్యక్రియలు జరిపారు. సురేందర్ రెడ్డి కి విజయకు 2007లో పెళ్లి జరిగింది. సురేందర్ కు 4 సంవత్సరాల క్రితం ఉద్యోగం రావడంతో దుబాయ్ వెళ్లిపోయాడు. విజయ రెడ్డి తన పిల్లలతో కలిసి ఉప్పల్ డిపోలో రాఘవేంద్ర నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. విజయ రెడ్డి తో పాటు ఆమె తల్లి కూడా ఉంటున్నారు. విజయరెడ్డి ఐటీ ఇండస్ట్రీలో





పనిచేస్తారు. ఆమె విధులు కూడా రాత్రిపూట ఉంటాయి. అందువల్లే పిల్లల్ని హాస్టల్లో ఉంచి చదివిస్తున్నారు. అయితే పిల్లల భవిష్యత్ కోసం విజయ రెడ్డి, సురేందర్ రెడ్డి ఉద్యోగాలు చేస్తున్నారు. సురేందర్ రెడ్డి దుబాయ్ లో ఉన్నారు. నాలుగేళ్లు ఆయన అక్కడే ఉండడంతో విజయ రెడ్డి లో ఒంటరితనం అనే భావన వ్యాపించింది. దీనికి తోడు గడచిన 15 రోజులుగా ఆమె ఒంటరితనంతో తీవ్రంగా ఇబ్బంది పడింది. స్నేహితులు, కుటుంబ సభ్యులు, తెలిసిన వారితో ఇదే విషయం చెప్పి బాధపడేది. తన ఆత్మహత్య లేఖను వాట్సాప్ స్టేటస్ గా విజయ రెడ్డి పెట్టింది. దీనిని బట్టి ఆమె ఎంత వేదనకు గురిందో అర్థం చేసుకోవచ్చు. హాస్టల్ నుంచి తన పిల్లల్ని తీసుకొచ్చిన విజయ రెడ్డి.. తన కారును చర్లపల్లి రైల్వే స్టేషన్ లో పార్కింగ్ ప్లేస్ లో నిలిపింది. పార్కింగ్ నిర్వాహకులు ఇచ్చే చీటీ మీద.. తనకు బతికే ఉద్దేశం ఏమాత్రం లేదని.. తన చనిపోతే పిల్లలు కూడా ఒంటరి అవుతారని భావించి.. ఈ నిర్ణయం తీసుకుంటున్నానని రాసింది. ఆ చీటీని కారులోనే ఉంచింది. దానిని ఫోటో తీసి వాట్సప్ స్టేటస్ గా పెట్టింది. విజయ రెడ్డి ఐటి ఇండస్ట్రీలో పనిచేస్తూ ఉంటుంది. ఆమె బృందంలో 15 మంది ఉన్నారు. చివరగా ఆమె ఇద్దరు ఐటీ నిపుణులతో చాటింగ్ చేసినట్టు తెలుస్తోంది. వారిద్దరిని కూడా పోలీసులు విచారించారు. అయితే ఇందులో ఒక వ్యక్తి ఐ యాం సారీ మేడం అని మెసేజ్ పెట్టారు. దానిని పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఐటీ ఇండస్ట్రీలో పని చేస్తున్నప్పుడు ఇటువంటి తప్పులు సర్వ సాధారణమని.. అందువల్లే ఆమెకు అటువంటి సందేశాలు నిత్యం పంపుతూ ఉంటామని ఉద్యోగులు చెప్పారు. మరోవైపు విజయ రెడ్డి కుటుంబంలో ఏవైనా ఆస్తి తగాదాలు.. ఇతర ఇబ్బందులు ఉన్నాయా.. అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పొల్యూషన్ రాజధానిగా హైదరాబాద్

**హైదరాబాద్ :** దేశరాజధాని ఢిల్లీ వాయు కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారింది. అక్కడున్న ప్రజలు.. వాయు కాలుష్యం బారిన పడి ఆరోగ్యాన్ని పోగొట్టుకుంటున్నారు. వీవీఐపీలు ఢిల్లీ వదిలి శివారు ప్రాంతాలకు మకాం మార్చేస్తున్నారు. అదే బాటలో ముంబై, చండీగఢ్ నడుస్తున్నాయి. అయితే వీటి బాటలోనే సౌత్ లో కీలక కేపిటల్ హైదరాబాద్ తయారైంది. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో కాలుష్యం ఎయిర్ పొల్యూషన్ ఇండెక్స్ నిర్దేశిత ప్రమాణాలను దాటేసింది. భాగ్యనగరం వాయు కాలుష్య కోరల్లో చిక్కుకుంటోంది. దేశ రాజధాని ఢిల్లీ, ముంబై వంటి నగరాలతో పోలిస్తే గాలి నాణ్యత మెరుగ్గా ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ, దక్షిణాది రాష్ట్రాల మెట్రో నగరాలతో పోల్చితే హైదరాబాద్‌లోనే పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) వెల్లడించింది. హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఎయిర్ పొల్యూషన్ ఇండెక్స్' సదస్సులో పీసీబీ విడుదల చేసిన గణాంకాలు నగరవాసులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం గాలిలో సూక్ష్మ ధూళికణాలు (ఖఓ-10) 40 మైక్రోగ్రాములు ఉండాలి. కానీ, హైదరాబాద్‌లో ఇది 82 నుంచి 88 ఎంజీల వరకు ఉంటోంది. అంటే ఉండాల్సిన దానికంటే రెట్టింపు కాలుష్యాన్ని మనం పీలుస్తున్నాం. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) పరిమితి 60 ఎంజీతో పోల్చినా, హైదరాబాద్‌లో 35 శాతం అధిక కాలుష్యం ఉన్నట్లు స్పష్టమైంది. గత ఏడాది పొడవునా నగరంలో ఒక్క రోజు కూడా 'స్వచ్ఛమైన గాలి' ఉన్నట్లు రికార్డు కాలేదు. గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) కేవలం 'మధ్యస్థం' లేదా 'సంతృప్తికరం' స్థాయిలకే పరిమితమైంది. ఈ ఏడాది జనవరిలో పీఎం-10 స్థాయి



గరిష్ఠంగా 105 ఎంజీ వరకు వెళ్లడం నగర గాలిలో పెరుగుతున్న విషతుల్యతకు నిదర్శనం. నగరంలో వాహనాల రద్దీ పెరగడంతో ఏడు ప్రధాన ప్రాంతాలను 'కాలుష్య హాట్‌స్పాట్లు'గా అధికారులు గుర్తించారు. అవి ఖైరతాబాద్-కోఠి, జీడిమెట్ల, బీహెచ్ఈఎల్-అమీర్‌పేట, నాంపల్లి-చార్మినార్, మెహిదీపట్నం-హైటెక్‌సిటీ-కూకట్‌పల్లి, సికింద్రాబాద్-సైనిక్‌పురి, ఎల్బీనగర్-కోఠి. ఈ ప్రాంతాల్లో గాలి నాణ్యతను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు అవసరమని పీసీబీ స్పష్టం చేసిందివాయు కాలుష్యం పెరగడానికి కేవలం వాహనాలే కాకుండా, నగర శివార్లలో జరుగుతున్న నిర్మాణ పనులు, పరిశ్రమల ఉద్గారాలు కూడా ప్రధాన కారణమవుతున్నాయి. పీఎం-10 స్థాయి పెరగడం వల్ల శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెంచకపోతే గాలి నాణ్యత మరింత పడిపోయే ప్రమాదం ఉంది.

## పొలిటికల్ హీట్ పెంచుతున్న పార్టీలు

**హైదరాబాద్ :** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల హీట్ నడుస్తోంది. అధికార, విపక్షాలు ప్రచార రంగంలో దూసుకెళ్తున్నాయి. ఈ క్రమంలో జనసేన చీఫ్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ ఎంట్రీ ఇప్పుడు పొలిటికల్ హీట్‌ను పెంచుతుంది. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా పవన్ ప్రచారం చేయనున్నారు. దీంతో అన్న వస్తున్నారంటూ తెలంగాణ జనసేన నేతలు ఫుల్ ఖుష్ అవుతున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో జనసేన అభ్యర్థులు సైతం బరిలో నిలిచారు. బీజేపీకి మద్దతు మద్దతే ఇటు పోటీపోటీనే అంటూ నిజామాబాద్, నల్లగొండ, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, వరంగల్ జిల్లాల్లో జనసేన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, వాళ్ల గెలుపుకోసం కూడా పవన్ ప్రచారం చేస్తారని పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే పవన్ తెలంగాణ ఎంట్రీపై అప్పుడే నెక్స్ట్ లెవల్ రాజకీయం షురూ అయ్యింది. అధికార కాంగ్రెస్, జనసేన మధ్య మాటల యుద్ధం పొలిటికల్ కాక రేపుతోంది. తెలంగాణలో జనసేనకు అసలు చోటే లేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. గతంలో తెలంగాణ భాష, సంస్కృతిని తక్కువ చేసి మాట్లాడిన పవన్ కల్యాణ్‌ను ప్రజలు ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మే ప్రసక్తే లేదని ఘాటుగా రియాక్ట్ అయ్యారు. పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకుంటే సరిపోతుందంటూ విమర్శలు గుప్పించడం ఇప్పుడు రచ్చ లేపుతోంది. మహేష్‌కుమార్ గౌడ్ కామెంట్స్‌పై తెలంగాణ జనసేన నుంచి గట్టి కౌంటరే వచ్చింది.

## మళ్లీ అధికారంలోకి కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారిందన్న ఆయన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ఇందూరుకు ఏం చేయలేదన్నారు. కాళేశ్వరంపై కేంద్రప్రభుత్వం చర్యలు ఏమైయ్యాని బీజేపీని అడుగుతున్నట్లు చెప్పారు.

**మళ్లీ అధికారంలోకి కాంగ్రెస్**

నిజామాబాద్ పసుపు బంగారంతో పోటీ పడేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇక్కడి వ్యవసాయం తెలంగాణకే కాదు దేశానికే ఆదర్శం అని కొనియాడారు. నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ప్రశంసలు కురిపించారు. 2028 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. నిజామాబాద్‌లోని ప్రాజెక్టుల పూర్తికి, అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. టీపీసీస అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ సూచనలతో నిజామాబాద్‌లో అభివృద్ధి పనులు చేస్తున్నామని సీఎం తెలిపారు. నిధులు విడుదల చేసి మున్సిపాల్టీలను అభివృద్ధి చేయాలనుకున్నా, 90 శాతం మున్సిపాల్టీల్లో బీఆర్ఎస్ సభ్యులే ఉన్నారని అన్నారు. ఒకవేళ నిధులు ఇచ్చినా అభివృద్ధి చేస్తారనే నమ్మకం లేదని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే మున్సిపాల్టీల్లో వేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు.
"నిధులు విడుదల చేసి మున్సిపాల్టీలను అభివృద్ధి చేయాలనుకున్నాం. 90 శాతం మున్సిపాల్టీల్లో బీఆర్ఎస్ సభ్యులే ఉన్నారు. నిధులు ఇచ్చినా అభివృద్ధి చేస్తారనే నమ్మకం లేదు. మన వారిని గెలిపించుకుంటేనే మున్సిపాల్టీల్లో అభివృద్ధి. మహేశ్‌గౌడ్ సూచనలతో నిజామాబాద్‌లో అభివృద్ధి పనులు చేస్తున్నాం" -రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

నిజామాబాద్‌కు ఏం తెచ్చారు

బీజేపీలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు పరపతి లేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదు? అని ప్రశ్నించారు. బీజేపీ నేతలు తెలంగాణకు కేంద్రం నుంచి నిధులు తీసుకురావడం లేదని ఆక్షేపించారు. నిజామాబాద్‌కు ఏం తెచ్చారని ధర్మపురి అర్వింద్‌ను అడుగుతున్నట్లు చెప్పారు. తాను అందిరి వాడినని తనకు కులం, మతం లేదని సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభలో అన్నారు. అన్ని మతాలను, కులాలను సమన్వయం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రెండుసార్లు ఎంపీగా గెలిపిస్తే నిజామాబాద్‌కు ధర్మపురి అర్వింద్ ఏం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా స్పందిస్తూ "లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చాం, 3.17 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం, గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం చేశారు."

7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం

రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ తెలిపారు. దేశంలోనే తొలిసారి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించడం కాంగ్రెస్ పార్టీ ఘనత అని పేర్కొన్నారు. మున్సిపల్ ప్రచారంలో కార్యకర్తలు మన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని చెప్పారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చామని, 2023 బీఆర్ఎస్ ప్రభుత్వం ఖరీఫ్‌లో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగులు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని అన్నారు.

## స్పీకర్‌పై సుప్రీం ఆగ్రహం

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యేల విచారణకు సమయం పొడిగించాలని స్పీకర్ తరఫున సంఘ్వీ కోర్టును కోరారు. ఒక ఎమ్మెల్యే అనర్హత పిటిషన్ విచారణ జరిగిందని, ఇంకో ఇద్దరు ఎమ్మెల్యేల విచారణ జరుగుతుందని అభిషేక్ సింఘ్వీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో ఆగ్రహం వ్యక్తం చేసిన ధర్మాసనం.. మరో మూడు వారాల సమయం ఇచ్చింది. మూడు వారాల్లో నిర్ణయం తీసుకోకపోతే కోర్టు ధిక్కరణ చర్యలు చేపడతామని హెచ్చరించింది. అయితే, గత విచారణ సందర్భంగా.. అనర్హత అంశాన్ని తేల్చాలని ఇప్పటికే స్పీకర్‌కు చాలా సమయం ఇచ్చామని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అనర్హత పిటిషన్లపై విచారణ పూర్తిచేసి కోర్టుకు నివేదిక సమర్పించాలని స్పీకర్‌ను ఆదేశించింది. అనంతరం విచారణను వాయిదా వేసింది.


## ఛాలెంజ్ ఓటు

-మొదటిపేజీ తరువాయి

అందజేస్తారు. ఆ బ్యాలెట్ పేపరును ప్రత్యేక కవర్‌లో పెట్టి పోలింగ్ అధికారి తన దగ్గరే ఉంచుకుంటారు. తాను ఓటు వేయను అని ఎవరైనా ఓటరు నిర్ధారించిన పక్షంలో అతన్ని పోలింగ్ అధికారి నిర్మోహమాటంగా వెనక్కి పంపించవచ్చు. ఏవైనా ఎన్నికలు నిర్వహించేటప్పుడు ప్రిసైడింగ్ అధికారులు ఎంతో కీలకం. పోలింగ్ సామగ్రి స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ సామగ్రి తిరిగి అప్పగింత వరకు తదితర పనుల్లో వీరి పాత్ర చాలా ఉంటుంది. పోలింగ్ విధుల్లో భాగంగా ప్రిసైడింగ్ అధికారులు పలు రకాల ఫారాలు నింపి వాటిని నిర్దేశించిన రంగు కవర్లలో జాగ్రత్తగా భద్రపరచాల్సి ఉంటుంది.
బ్రౌన్ కలర్ కవర్ : బ్యాలెట్ పేపరు ఎకౌంట్ ఫారం-23, పీవో డైరీ, పీవో డిక్లరేషన్, పేపర్ సీల్ అకౌంట్, విజిట్ షీట్.
గ్రీన్ కలర్ కవర్ : మార్కుడు కాపీ, వాడని బ్యాలెట్ పేపర్లు, సంతకం చేసి వాడని బ్యాలెట్ పేపర్లు, టెండర్ బ్యాలెట్ పేపర్, రహస్యతను పాటించనందున రద్దు చేసిన బ్యాలెట్ పేపర్లు, ఇతర రద్దు చేసిన బ్యాలెట్ పేపర్లు, వాడిన బ్యాలెట్ పేపర్ల కౌంటర్ ఫైల్స్‌ను గ్రీన్ కలర్ కవర్లలో పెడతారు.
ఎల్లో కలర్ కవర్ : ఇతర మార్కుడు కాపీ, పోలింగ్ ఏజెంట్ అపాయింట్‌మెంట్ లెటర్ ఫారం-10, ఓటరు జాబితా ఫారం-21, ఓటరు ఏజ్ డిక్లరేషన్, రీవొకేషన్ ఆఫ్ పోలింగ్ ఏజెంట్ ఫారం-10ఏ, ఈడీసీ, ఛాలెంజ్ ఓటరు లిస్ట్ ఫారం-19, అంధ ఓటర్ల డిక్లరేషన్ ఫారం-20, ఛాలెంజ్ ఓటర్స్ రిసిప్ట్ బుక్, నగదు, ఉపయోగించని, పాడైన పేపర్ సీల్స్ పసుపు పచ్చని కవర్లో భద్రపరుస్తారు.
బ్లూ కలర్ కవర్ : మెటల్ సీల్, స్టాంప్ ప్యాడ్, పీవో హ్యాండ్ బుక్, ఇండలబుల్ ఇంక్, యారో క్రాస్ రబ్బర్ స్టాంప్, డిస్టింగ్ విస్టింగ్ మార్కు రబ్బర్ స్టాంప్.
వైట్ కలర్ కవర్ : మిగిలిన అన్ని వస్తువులను ఇందులో చేరుస్తారు.
ఓటర్ల జాబితా రూపకల్పన, ఎన్నికల నిర్వహణ బాధ్యతలు, పర్యవేక్షణ అధికారాలు కేంద్ర ఎన్నికల సంఘానికి ఉన్నాయి. సాధారణ ఎన్నికలు, మధ్యంతర ఎన్నికలు, ఉపఎన్నికలను సీఈసీ నిర్వహిస్తుంది. అత్యున్నత రాజ్యాంగ పదవులైన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలను సైతం నిర్వహిస్తుంది. లోక్‌సభ, రాజ్యసభ, విధానసభ, విధాన పరిషత్‌లకు కూడా ఎన్నికలు నిర్వహిస్తుంది. భారత ప్రజాప్రాతినిధ్య చట్టాల అమలుకు ఎంతో కృషి చేస్తుంది. రాజకీయ పార్టీల చిహ్నాల (గుర్తులు) వివాదాలు పరిష్కరించడంలో ఒకరకంగా అర్ధ న్యాయవ్యవస్థగా ఉంటుంది. ప్రధాన, ఇతర ఎన్నికల కమిషనర్లు రాష్ట్రపతి ద్వారా నియమకమవుతారు. వీరి పదవీ కాలం పదవి చేపట్టిన తేదీ నుంచి ఆరు సంవత్సరాలు లేదా 65 సంవత్సరాలు వయసు నిండే వరకు చేస్తారు. పదవీకాలం కంటే ముందే వీరు తమ పదవులకు స్వచ్ఛందంగా రాజీనామా చేయవచ్చు. రాజీనామాను మాత్రం రాష్ట్రపతికి సమర్పించాలి.

## పటాన్‌చెరులో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్..
## హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

**సంగారెడ్డి :** మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానందం, యాదగిరి యాదవ్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల



పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ లతో పాటు 500 మంది కార్యకర్తలు మాజీ మంత్రి హరీశ్ రావు నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. కేసీఆర్ నాయకత్వంలో పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# విభిన్న రంగాల్లో మహిళలకు చక్కటి ఆదాయ మార్గాలు.

**కాకినాడలో కరీంనగర్ మహిళలకు అలంకరణ చేపల పెంపకంపై శిక్షణ**

**అభినందించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.**

**ధర్మఘంట, ఫిబ్రవరి 06, కరీంనగర్:**

మహిళలు విభిన్న రంగాల్లో ఉపాధి మార్గాలను ఎంచుకుని ఆర్థిక సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా మత్స్యశాఖ సహకారంతో కరీంనగర్ మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి చెందిన 19 మంది సభ్యులు అలంకరణ చేపల పెంపకం, ఉత్పత్తి రంగంలో ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడలో గల రాష్ట్ర ఫిషరీస్ టెక్నాలజీ సంస్థలో మూడు రోజుల శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని క్యాంపు కార్యాలయంలో కలిసి స్వయంగా తయారు చేసిన అక్వేరియం, అలంకరణ చేపను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళలు కొన్ని రంగాలను మాత్రమే ఉపాధి మార్గాలుగా ఎంచుకుంటున్నారని, దీనివల్ల పోటీ ఎక్కువగా ఉంటుందని అన్నారు. విభిన్న రంగాల్లో చక్కటి ఉపాధి, ఆదాయ మార్గాలు





ఎన్నో ఉన్నాయని తెలిపారు. అలంకరణ చేపల ఉత్పత్తి, పెంపకంలో మంచి డిమాండ్ ఉన్నందున కరీంనగర్ జిల్లా మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులను ఆంధ్రప్రదేశ్లోని కాకినాడలో శిక్షణకు పంపించినట్లు తెలిపారు. అక్వేరియంలో పెంచుకునే అలంకరణ చేపల రకాలు, సంతాన ఉత్పత్తి విధానం, పెంపకం, ఆహారం, పెంచడానికి అనువైన నీరు, వాతావరణం వంటి విధానాలపై వీరు శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. అలంకరణ చేపలకు అందించాల్సిన ఆహారం స్వయంగా తయారు చేసే విధానం, అక్వేరియంల తయారీ, చేపల ప్యాకింగ్ వంటి అనేక విషయాల్లో సంఘం సభ్యులు శిక్షణ పొందారని తెలిపారు. భవిష్యత్తులో వీరు సొంతంగా ఉపాధి అలంకరణ చేపల పెంపకం, ఉత్పత్తి ద్వారా మంచి ఆదాయ మార్గాలను పొందవచ్చని తెలిపారు. తద్వారా ఆర్థిక సాధికారత సాధించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి విభిన్న రంగాల్లో మరింత మందికి శిక్షణ ఇప్పించి మహిళల ఆర్థిక సాధికారతకు కృషి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి విజయ భారతి, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, ఎఫ్.డి.ఓ మంజుల పాల్గొన్నారు.

## పొన్నారం ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలి



**ధర్మ ఘంట, మందమర్రి ఫిబ్రవరి 06:**

మండలంలోని పొన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ విద్యార్థుల పట్ల ప్రదర్శన ప్రవర్తన తీవ్ర ఆందోళన కలిగిస్తుందని, ఆయనపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు జుమ్మిడి గోపాల్, బిసివిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సల్మాన్ పాషా లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారి (ఎంఈఓ) రాథోడ్ రమేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ తరగతుల్లో చెప్పే పాటలు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా చెప్పడం లేదని, పాఠ్యాంశాలు స్పష్టంగా వివరించకపోవడం వల్ల విద్యార్థులు చదువు పూర్తిగా దెబ్బతింటుందని ఆరోపించారు. అదేవిధంగా చిన్నతప్పిదాలు జరిగిన ప్రతిరోజు విద్యార్థులను ఆయన ఇష్టం వచ్చినట్టు శారీరకంగా కొట్టడం జరుగుతుందని, దీంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. ఈ కారణంగా విద్యార్థులు పాఠశాలకు రావడానికి భయపడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు భద్రత, ఆత్మవిశ్వాసం, సానుకూల విద్యా వాతావరణం ఉండాల్సిన అవసరం ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ప్రవర్తన వల్ల పూర్తిగా విరుద్ధమైన పరిస్థితులు నెలకొన్నాయని ఆరోపించారు. ఇది విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి, భవిష్యత్తు తీవ్ర నష్టం కలిగించే అంశం అని పేర్కొన్నారు. శారీరక శిక్షలు చట్టపరంగా నిషేధించబడిన, అవి కొనసాగుతుండటం అత్యంత దురదృష్టకరమని తెలిపారు. తక్షణమే ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ పై విచారణ జరిపి, చట్ట ప్రకారం చర్యలు తీసుకొని, సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, పాఠశాలలో విద్యార్థులకు సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించాల్సిందిగా కోరారు.

## ఎం-ప్యానల్ లేకుండా అక్రిడేషన్ నోటిఫికేషనా.?

**జర్నలిస్టులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఈ చిన్నచూపు.?**

**అర్హత ఉన్న అన్ని పత్రికలను వెంటనే ఎంపానల్ చేయాలి**

**నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డ్ ఇవ్వకుంటే ఉద్యమిస్తాం: టీజేఎస్ఎస్**

**పెద్ద పత్రికలకు ఒక్కరోజు ఇచ్చే అడ్వటైజ్మెంట్లతో వందల్లో చిన్న పత్రికలు బాగుపడతాయి**

**రిపోర్టర్ల పై సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కక్ష కట్టారా.?**

**ధర్మఘంట, ఫిబ్రవరి 06, హైదరాబాద్:**

రాష్ట్రంలో అర్హత ఉన్న పత్రికలను ఎం-ప్యానల్ చేయకుండానే అక్రిడేషన్‌కు అప్లై చేసుకోవాలని నోటిఫికేషన్ ఇవ్వడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇది కేవలం పరిపాలనా నిర్ణయమా.? లేదా చిన్న పత్రికలు, నిజమైన రిపోర్టర్లను పక్కన పెట్టే కుట్రానా.? అనే ప్రశ్నలు తీవ్రంగా వినిపిస్తున్నాయని జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల ముందు మీడియా, ముఖ్యంగా చిన్న పత్రికలు, ఫీల్డ్ రిపోర్టర్లు కాంగ్రెస్‌కు అండగా నిలిచారు. ప్రజా సమస్యలను ముందుకు తీసుకెళ్లారు. టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. అలాంటి జర్నలిస్టులే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనగదొక్కబడుతున్నారా.? అంటే కాంగ్రెస్ ప్రభుత్వం రిపోర్టర్లను పూర్తిగా పక్కన పెట్టేయడం జరుగుతుందన్నారు.

### ఎం-ప్యానల్ లేకుండా అక్రిడేషన్ అంటే ఎవరికీ లాభం.?

ఎం-ప్యానల్ అనేది కేవలం ఒక అధికారిక ప్రక్రియ కాదు. పత్రిక నిజమైనదా.? క్రమం తప్పకుండా ప్రచురణ జరుగుతుందా.? ఫీల్డ్‌లో పని చేసే రిపోర్టర్లు ఉన్నారా.? ప్రజా సమస్యలపై కథనాలు వస్తున్నాయా.? ఈ విషయాలన్నిటిని డిపిఆర్వోలు ఐ అండ్ పి ఆర్ పర్యవేక్షించాలి. కానీ వాళ్ళ పర్యవేక్షణ ఎక్కడ.? జిల్లా డిపిఆర్ఓ ల వద్ద జిల్లాలో పనిచేసే రిపోర్టర్ల సమాచారం ఉందా.? ఎం పానెల్ చేయకుండా అక్రిడేషన్ ఇస్తే పేపర్ మీద మాత్రమే ఉన్న పత్రికలు, అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసే బినామీ మీడియా సంస్థలకే దారితీయదా.? దీని వల్ల నిజంగా రోడ్డెక్కి వార్తలు తెచ్చే గ్రౌండ్ రిపోర్టర్లు తీవ్రంగా నష్టపోతారు. ఈ విషయం సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఎందుకు గుర్తించడం లేదు.

### చిన్న పత్రికలు అంటే సీఎం రేవంత్ రెడ్డికి గిట్టదా.?

గత కెసిఆర్ ప్రభుత్వంలో చిన్న పత్రికలకు తీవ్ర అన్యాయం జరిగిందని ప్రతిపక్షంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు మీడియా ముఖంగా ప్రశ్నించారు. ప్రస్తుతం రేవంత్ సర్కార్ అధికారంలో ఉంది మరి చిన్న పత్రికలకు మీడియాకు ఎందుకు అన్యాయం చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటలు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిచిపోయారా.? పెద్ద పత్రికలకు ఒక్కరోజు ఇచ్చే అడ్వటైజ్మెంట్ ఖర్చులలో దాదాపు చిన్న పత్రికలు అన్ని బతికి బట్ట కడతాయి. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎందుకు అర్థం చేసుకోవడం లేదు అధికారంలోనికి రావడానికి చిన్న పత్రికల సహాయం కావాలి వచ్చిన తర్వాత తొక్కి వేయాలి ఇదేనా.? ఈ నిర్ణయంతో ఒక ప్రశ్న స్పష్టంగా వినిపిస్తోంది,
"చిన్న పత్రికలు అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిట్టదు అని" పెద్ద పత్రికలకు కోట్ల రూపాయల ప్రకటనలు, చిన్న పత్రికలకు మాత్రం ఎంపానెల్ లేదు. భరోసా లేదు. గుర్తింపు లేదు, ఇదేనా ప్రజా పాలన.? ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం మీడియాకు ఇచ్చిన గౌరవం.?
జర్నలిస్టులతోనే అధికారంలోకి వచ్చి, మీడియా స్వేచ్ఛ గురించి మాట్లాడిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఈరోజు అదే మీడియాను నియంత్రించే ప్రయత్నం చేస్తోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నచ్చినవారికి అక్రిడేషన్,ప్రశ్నించేవారికి నిరాకరణ.. జర్నలిస్టుల విషయంలో సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతం కాదా.? మొదటగా అర్హత ఉన్న చిన్న పత్రికలకు ఏం ప్యానల్ చేయాలనిప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోకపోవడం బాధాకరంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ముందుగా అర్హత ఉన్న పత్రికలను వెంటనే ఎం-ప్యానల్ చేయాలి. ఆ తర్వాతే అక్రిడేషన్ ప్రక్రియ చేపట్టాలి. చిన్న పత్రికలు, నిజమైన రిపోర్టర్లకు న్యాయం చేయాలి. లేకపోతే ఇది మీడియాపై దాడిగా, స్వేచ్ఛను హరించే చర్యగా చరిత్రలో మిగిలిపోతుందని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం పేర్కొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిజర్నలిస్టులను చిన్నచూపు చూడడం ద్వారా కాదువారికి గౌరవం ఇవ్వడం ద్వారా మాత్రమే ప్రభుత్వం బలపడుతుందని టీజేఎస్ఎస్ సూచించింది.

## 30వార్డులో ప్రత్యర్థులకు శిరీ"షాక్"!

**ఏదులాపురంలో ముగిసిన విపక్షాల కథ.. కాంగ్రెస్‌లోకి క్యూ**

**మంత్రి పొంగులేటి సమక్షంలో 'చేయి' కలిపిన తప్పెట్ల గిడ్జన్ (మున్నా)**

**బీఆర్ఎస్, సిపిఐ పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి 40 కుటుంబాలు**

**శిరీషా రెడ్డి దూకుడుతో ప్రతిపక్షాలకు ముచ్చెమటలు**



ఖమ్మం : ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల కురుక్షేత్రంలో అప్పుడే ఫలితం తేలిపోయిందా? అంటే అవుననే అంటున్నాయి 30వ వార్డు రాజకీయ పరిణామాలు. కాంగ్రెస్ అభ్యర్థిని కొట్టం శిరీషా రెడ్డి ప్రత్యర్థులకు ఊహించని విధంగా "షాక్" ఇచ్చారు. ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ ప్రతిపక్ష పార్టీలను ఖాళీ చేస్తూ, వార్డులో తన విజయకేతనాన్ని ఖాయం చేసుకుంటున్నారు.
మంత్రి సమక్షంలో భారీ చేరికలు శుక్రవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం కీలక రాజకీయ మార్పుకు వేదికైంది. బీఆర్ఎస్ కీలక నేత తప్పెట్ల గిడ్జన్ (మున్నా) ఆధ్వర్యంలో బీఆర్ఎస్, సీపీఐ పార్టీలకు చెందిన ముఖ్య నేతలు, సుమారు 40 కుటుంబాలు మంత్రి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాయి. స్వయంగా మంత్రి పొంగులేటి వారికి కండువాలు కప్పి ఆహ్వానించడంతో వార్డులో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. గెలుపు ముంగిట శిరీషా రెడ్డిఒకేసారి 40 కుటుంబాలు పార్టీలో చేరడంతో 30వ వార్డులో విపక్షాలు డీలా పడ్డాయి. అభ్యర్థిని శిరీషా రెడ్డి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతుండటంతో ప్రత్యర్థులకు పాలుపోని పరిస్థితి నెలకొంది. "అభివృద్ధికి ఆకర్షితులయ్యే తాము కాంగ్రెస్‌లో చేరుతున్నామని, శిరీషా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని" ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొట్టం శిరీషా రెడ్డితో పాటు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ అభ్యర్థులను ఆదరించండి



**ధర్మ ఘంట, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06:**

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలందరూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) పార్టీ అభ్యర్థులను ఆదరించి, కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి, సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి, బొల్లం పూర్ణిమ, బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్, బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి లు కోరారు. జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ పెద్దనపల్లి పదవ వార్డులో సిపిఐ పార్టీ అభ్యర్థి గుర్రాల శారద, సారయ్య ను గెలిపించాల్సిందిగా కోరుతూ, ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల్లో అవినీతిపరులైన బూర్జువా పార్టీల అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం పోరాటం చేసే కమ్యూనిస్టు పార్టీని ఆదరించి, ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సిపిఐ అభ్యర్థి గుర్రాల శారద, సారయ్య, గోలేటి రాయలింగు, నస్పూర్ భీమయ్య లు పాల్గొన్నారు.

## కంట్రోల్ రూమ్ ను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు.



**ధర్మఘంట, ఫిబ్రవరి 06, కరీంనగర్:**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ ను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జి.జితేందర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీడియా సెంటర్, కంట్రోల్ రూమ్ లో ఏర్పాట్లు పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరిగినట్లుగా వచ్చిన వార్త క్లిప్పింగ్ లను సేకరించి తగు చర్యకై పంపించాలన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించినట్లుగా కాల్ సెంటర్ కి వచ్చిన ఫిర్యాదులను రిజిస్టర్లో నమోదు చేయాలని, సంబంధిత నోడల్ అధికారికి తెలియపరచాలని ఆదేశించారు. వీజజ ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులను +918782997247 లో నెంబర్ కు ఫోన్ ద్వారా చేయవచ్చని సూచించారు. ఆడిట్ అబ్జర్వర్ ఎం.మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

## చెన్నూరు మున్సిపాల్టీ అభివృద్దే తన లక్ష్యం



**ధర్మ ఘంట, చెన్నూరు ఫిబ్రవరి 06**

చెన్నూరు మున్సిపాల్టీ అభివృద్దే తన లక్ష్యమని, మున్సిపాల్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. చెన్నూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున మంత్రి వివేక్ వెంకటస్వామి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నూరు పట్టణంలోని 15వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మెర జయలక్ష్మి ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కలిసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని మంత్రి ఓటర్లను కోరారు. అదేవిధంగా చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుంకరి శిరీష తరఫున కూడా మంత్రి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టెండల్ పోస్టుల భర్తీకి ప్రాక్టికల్ పరీక్ష



**ధర్మ ఘంట, మందమర్రి, ఫిబ్రవరి 06:**

ఏరియాలో ఖాళీగా ఉన్న అండర్ గ్రౌండ్, సర్ఫేస్ టెండల్ (కేటగిరి 4) పోస్టుల భర్తీకి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో శుక్రవారం ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. కమిటీ సభ్యులు ఏరియా ఎస్ఓటు జిఎం జిఎల్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జా, డిజిఎం పర్సనల్ అశోక్, డిజిఎం ఐఈడి కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో అభ్యర్థులకు ప్రాక్టికల్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏరియాలో మొత్తం 7 అండర్ గ్రౌండ్ టెండల్ పోస్టులు ఖాళీ ఉండగా, నలుగురు అభ్యర్థులు హాజరయ్యారని, అదేవిధంగా సర్ఫేస్ టెండల్ పోస్టులు 2 ఖాళీ ఉండగా, ముగ్గురు అభ్యర్థులు హాజరు అయ్యారని తెలిపారు.

ధర్మఘంట

## బిజినెస్

### వెండి వెలవెల..!
### మళ్లీ భారీగా తగ్గిన రేటు




బంగారం, వెండి ధరల పతనం సామాన్యులకు ఊరటనిస్తోంది. గత కొన్ని రోజులుగా అమాంత పెగిగిన ధరలు ఒక్కసారిగా దిగివస్తున్నాయి. ఇవాళ హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో నేడు కిలో వెండి ధరపై ఏకంగా రూ.20,000 వేలు తగ్గింది. ఈ పరిణామం కిలో వెండి ధర రూ.2,80,000 వద్దకు చేరుకుంది. గత రెండు రోజుల్లోనే వెండి ధర ఏకంగా రూ. 40,000 మేర క్షీణించడం ఇన్వెస్టర్లను, కొనుగోలుదారులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. నిన్న కూడా కిలోపై రూ.20 వేల మేర తగ్గిన విషయం తెలిసిందే. మరోవైపు 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారంపై రూ.2,070 తగ్గి రూ.1,52,350 వద్ద ధర కొనసాగుతుండగా.. 22 క్యారెట్ బంగారంపై రూ.1,900 తగ్గి ధర 10 గ్రాములకు రూ.1,39,650గా ఉంది. ప్రపంచ మార్కెట్‌లో వెండి ధరలు గణనీయంగా తగ్గడం స్థానిక మార్కెట్‌పై ప్రభావం చూపుతోంది. ధరలు రికార్డు స్థాయికి చేరడంతో ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున వెండిని విక్రయించి లాభాలను స్వీకరిస్తున్నారు. అంతర్జాతీయంగా డాలర్ విలువ పెరగడం వల్ల బంగారం, వెండి ధరలు తగ్గుముఖం పట్టాయి. పెళ్లిళ్ల సీజన్ సమీపిస్తున్న తరుణంలో ఈ ధరల తగ్గింపు మధ్యతరగతి ప్రజలకు పెద్ద ఊరటనిస్తోంది. అయితే, అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ధరలు మరికొంత కాలం ఒడిదుడుకులకు లోనయ్యే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### ఎల్ఐసి ఫలితాలు ఆకర్షణీయం




దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా కంపెనీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో రూ.12,930 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలోని రూ.11,008 కోట్ల లాభాలతో పోల్చితే 17 శాతం వృద్ధిని సాధించింది. క్రితం క్యూ3లో ఈ ప్రభుత్వ రంగ దిగ్గజం నికర ప్రీమియం ఆదాయం 17 శాతం పెరిగి రూ.1.26 లక్షల కోట్లకు చేరింది. 2024?25 ఇదే క్యూ3లో రూ.1.07 లక్షల కోట్ల ప్రీమియంను నమోదు చేసింది. ఆర్థిక సంవత్సరం 2025?26 డిసెంబర్‌తో ముగిసిన తొమ్మిది నెలల కాలంలో ఎల్ఐసి మొత్తంగా 1,16,63,856 పాలసీలను విక్రయించగా.. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో 1,17,10,505 పాలసీల అమ్మకాలను నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.3,40,563 కోట్లుగా ఉన్న మొత్తం ప్రీమియం ఆదాయం.. 2025 డిసెంబర్‌తో ముగిసిన తొమ్మిది మాసాల్లో 9.02 శాతం పెరిగి రూ.3,71,293 కోట్లుగా చోటు చేసుకుంది. 2025 డిసెంబర్ ముగింపు నాటికి ఎల్ఐసి మొత్తం ఆస్తుల నిర్వహణ (ఎయుఎం) 8.01 శాతం పెరిగి రూ.59,16,680 కోట్లకు చేరింది. 2024 ఇదే సమయం నాటికి రూ.54,77,651 కోట్లుగా ఎయుఎం ఉంది. జీవిత బీమా మార్కెట్‌లో రెండు డజన్ల పైగా కంపెనీలున్నప్పటికీ బీమా వ్యాపారంలో ఎల్ఐసి ఇప్పటికీ 57.07 శాతం వాటాతో మార్కెట్ లీడర్‌గా కొనసాగుతోంది. 2024 డిసెంబర్ నాటి 57.42 శాతం వాటాతో పోల్చితే స్వల్పంగా తగ్గింది. గురువారం బిఎస్ఇలో ఎల్ఐసి షేర్ 0.65 శాతం పెరిగి రూ.840.45 వద్ద ముగిసింది.

# 38 నెలల కనిష్టానికి
# రష్యా చమురు దిగుమతులు




గతేడాది డిసెంబర్‌లో రష్యా నుండి భారత్‌కు ముడి చమురు దిగుమతుల విలువ 38 నెలల కనిష్టానికి 2.7 బిలియన్ డాలర్లకు పడిపోయింది. అదే సమయంలో 2024 డిసెంబర్ కంటే అమెరికా నుండి దిగుమతులు సుమారు 13శాతం పెరిగాయని తాజా నివేదిక తెలిపింది. భారతదేశ దిగుమతుల్లో రష్యన్ చమురు నాలుగో వంతు కంటే తక్కువగా ఉందని, ఇది గత నెల 34శాతం నుండి తగ్గిందని పేర్కొంది. భారత్ రష్యా నుండి చమురు కొనుగోళ్లను నిలిపివేస్తుందని, బదులుగా భారత్ దిగుమతులపై టారిఫ్‌లను 50శాతం నుండి 18శాతానికి తగ్గించినట్లు గతవారం రోజుల నుండి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే ప్రకటిస్తున్న సమయంలో తాజా డేటా వెలువడింది. అయితే ఈ ప్రకటనను భారత ప్రభుత్వం ధృవీకరించలేదు లేదా తిరస్కరించలేదు. నిష్పాక్షిక మార్కెట్ పరిస్థితులకు మరియు అభివృద్ధి చెందుతున్న అంతర్జాతీయ పరిణామాలకు అనుగుణంగా తన ఇంధనవన రులను మారుస్తున్నట్లు విదేశాంగ శాఖ వాదిస్తోంది. డిసెంబర్ 2025లో 2.7బిలియన్ డాలర్లుగా ఉన్న భారతదేశ రష్యన్ చమురు దిగుమతులు, డిసెంబర్ 2024లో దిగుమతి చేసుకున్న మొత్తం కంటే 15శాతం తక్కువగా ఉన్నాయి. మరియు నవంబర్ 2025లో 3.7బిలియన్ డాలర్ల విలువైన దిగుమతుల కంటే 27.1శాతం తక్కువగా ఉన్నాయి. భారతదేశ మొత్తం చమురు దిగుమతుల్లో రష్యా వాటా డిసెంబర్ 2025లో 24.9శాతానికి పడిపోయింది. ఇది మూడు సంవత్సరాల్లో అత్యల్పం. పరిమాణంతో పోలిస్తే.. భారత్ 5.8 మిలియన్ టన్నులను దిగుమతి చేసుకుంది. ఇది 2025 ఫిబ్రవరి తర్వాత అత్యల్పం. భారతదేశం డిసెంబర్ 2025లో అమెరికా నుండి 569.3 మిలియన్ల విలువైన చమురు దిగుమతి చేసుకుంది. ఇది నవంబర్ 2025లో దిగుమతి చేసుకున్న మొత్తం కంటే 60.5శాతం తక్కువగా ఉన్నప్పటికీ, నవంబర్‌లో అమెరికా నుండి చమురు దిగుమతులు ఏడు నెలల గరిష్టస్థాయికి పెరగడం కారణం. అమెరికా నుండి చమురు దిగుమతులు డిసెంబర్ 2024 కంటే సుమారు 31శాతం అధికం.

# ఆర్బీఐ కీలక నిర్ణయం.. రెపో రేట్లు యథాతథం




బలమైన ఆర్థిక శక్తిగా భారత్ ఆవిర్భవించిన వేళ ఇవాళ జరిగిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య పరపతి సమీక్ష సమావేశంలో గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఈ మేరకు ఆర్‌బీఐ రెపో రేటును 5.25 శాతం వద్దే కొనసాగించాలని నిర్ణయించింది. ఇందులో ఎలాంటి మార్పు చేయబోమని స్పష్టం చేశారు. గత ఏడాది కాలంలో ఇప్పటికే 125 బేసిస్ పాయింట్ల వరకు కోత విధించిన నేపథ్యంలో, ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను బట్టి ఈసారి నిలిపివేయాలని కమిటీ నిర్ణయించింది. స్టాండర్డ్ డిపాజిట్ ఫెసిలిటీపై 5 శాతం, మార్జినల్ స్టాండిగ్ ఫెసిలిటీపై 5.50 శాతం, బ్యాంకు రేటుపై 5.50 శాతం, క్యాష్ రిజర్వ్ రేషియోపై వడ్డీ రేట్లు 3 శాతంగా ఉండనున్నట్లుగా వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కోసం జీడీపీ వృద్ధి అంచనాను మునుపటి 6.8 శాతం నుంచి 7.4కి పెంచింది. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని గవర్నర్ పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం కోసం ద్రవ్యోల్బణం అంచనాను 2.6 శాతం నుంచి 2 శాతాకి తగ్గించారు. ద్రవ్యోల్బణం అదుపులో ఉండటం సానుకూల అంశమని ఎంపీసీ కమిటీ తెలిపింది. అదేవిధంగా మార్కెట్‌లో నగదు లభ్యతను పెంచడానికి రూ.1 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీల కొనుగోలు చేపట్టనున్నట్లుగా ప్రకటించారు. అమెరికా, యూరోపియన్ యూనియన్‌తో కుదిరిన వాణిజ్య ఒప్పందాల వల్ల భారత ఎగుమతులు పెరిగే అవకాశం ఉందని, ఇది ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుందని గవర్నర్ సంజయ్ మల్హోత్రా వివరించారు. ఇక వార్షిక బడ్జెట్ సమావేశాల తర్వాత తర్వాత జరిగిన ఈ మొదటి సమీక్షలో వృద్ధిని ప్రోత్సహిస్తూనే ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచేలా ఆర్‌బీఐ సమతుల్య నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రస్తుతానికి హోమ్ లోన్, ఇతర రుణాల ఈఎంఐల్లో మార్పులు ఉండే అవకాశం లేదు.

# వైభవ్ శతక విధ్వంసం..
# నాలుగొందలు కొట్టిన టీమిండియా!



అండర్-19 వరల్డ్‌కప్ ఫైనల్లో భారత ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(175) శతక్కొట్టుడు కొట్టాడు. దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీకి పంపి ఇంగ్లండ్ బౌలర్లకు వెన్నులో వణుకు పుట్టిస్తూ.. మెరుపు సెంచరీతో భారీ స్కోర్‌కు బలమైన పునాది వేశాడు. కెప్టెన్ ఆయుష్ మాత్రే(53), ఆఖర్లో అభిగ్యాన్ కుందు(40) సైతం దంచేశారు. ఆఖర్లో కనిష్క్ చౌహన్(37 నాటౌట్) మెరుపులతో టీమిండియా నాలుగొందలు కొట్టింది. అజేయంగా ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత జట్టుకు అంతిమ పోరులోనూ బ్యాటర్లు కొండంత స్కోర్ అందించారు. ఇంగ్లండ్ బౌలర్లను ఊచకోత కోస్తూ వైభవ్ సూర్యవంశీ(175) విధ్వంసం సృష్టించాడు. 20 పరుగులకే ఆరోన్ జార్జ్(9) ఔటైనా.. వైభవ్ ఆకాశమే హద్దుగా ఆడుతూ కెప్టెన్ ఆయుష్ మాత్రే(53)తో కలిసి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. బంతి గమ్యం బౌండరీయే అన్నట్టుగా చెలరేగి స్కోర్‌బోర్డును ఉరికించిన అతడు 55 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. శతకం తర్వాత కూడా జోరు తగ్గించని వైభవ్ జట్టు స్కోర్ 251వద్ద వెనుదిరిగాడు. వైభవ్ అనంతరం విహాన్ మల్హోత్రా(30), వేదాంత్ త్రివేది(32)లో అర్ధ శతక భాగస్వామ్యం నెలకొల్పారు. వీరిద్దరిని జేమ్స్ మింటో వెనక్కి పంపడంతో ఇంగ్లండ్ ఊపిరిపీల్చుకుంది.

**కుందు, కనిష్క్ మెరవగా..**

వైభవ్ ఉన్నంత సేపు రాకెట్‌లా పరుగెత్తిన భారత స్కోర్‌బోర్డు.. విహాన్, వేదాంత్‌లు వెనుదిరిగాక నెమ్మదించింది. అయితే.. కాస్త కుదురుకున్నాక గేర్ మార్చిన అభిగ్యాన్ కుందు(40) మన్నీ ఓవర్లో 4, 6, 4, 4తో స్కోర్ 350 దాటించాడు. ఆ తర్వాత పుంజుకున్న ప్రత్యర్థి బౌలర్లు అంబ్రిష్(18)ను బౌల్డ్ చేయగా.. ఖిలాన్ పటేల్(3)ను సెబాస్టియన్ బోల్తా కొట్టించాడు. అనంతరం కనిష్క్ చౌహన్(27 నాటౌట్), హెనిల్ పటేల్(5), జతగా ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో రెండు ఫోర్లతో టీమిండియా 400ల మార్క్ చేరింది. టాపార్డర్, మిడిలార్డర్ రాణించగా ప్రత్యర్థికి 412 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిర్దేశించింది మాత్రే సేన.

### ఇంగ్లండ్‌తో అండర్19 వరల్డ్‌కప్ ఫైనల్..
### సూపర్ సెంచరీ కొట్టిన వైభవ్ సూర్యవంశీ



**హరారే:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న అండర్19 వరల్డ్‌కప్ ఫైనల్లో ఇండియన్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ(ఖుఅఎఖ్ఖుజ వాశీశీతీఖుఖుఅంష్టఅ) సూపర్ సెంచరీ నమోదు చేశాడు. సిక్సర్లు, ఫోర్లతో హోరెత్తిస్తున్న సూర్యవంశీ కేవలం 55 బంతుల్లో సెంచరీ నమోదు చేశాడు. అతని సెంచరీ ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు, 8 సిక్సర్లు ఉన్నాయి. ఆరంభం నుంచి సూర్యవంశీ క్వాలిటీ స్ట్రోక్స్‌తో ఆకట్టుకున్నాడు. భారీ సిక్సర్లతో ఇంగ్లండ్ స్పిన్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. కెప్టెన్ ఆయుష్ మాత్రే 53 రన్స్ స్కోరు చేసి ఔటయ్యాడు. తొలుత టాస్ గెలిచిన ఇండియా బ్యాటింగ్ ఎంచుకున్నది. తాజా సమాచారం ప్రకారం ఇండియా 21 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 186 రన్స్ చేసింది. ఈ వరల్డ్‌కప్‌లో అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు సూర్యవంశీ. అండర్19 వరల్డ్‌కప్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో ఇప్పటికే 20 సిక్సర్లు కొట్టాడు వైభవ్. అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్లలో డెవాల్డ్ బ్రెవిస్ 18(2022), ఫిన్ అలెన్ 18(2016, 2018) సిక్సర్లు కొట్టారు

## స్పోర్ట్స్

### పొట్టి ప్రపంచకప్‌లో వీరబాదుడు..
### శతకంతో గర్జించిన రైనా, గేల్..!




రేపటి నుంచే పదో సీజన్ టీ20 వరల్డ్‌కప్ పండుగ షురూ కానుంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో ఇరవై జట్లు.. కప్ వేటకు సిద్ధమవుతు న్నాయి. పొట్టి ఫార్మాట్ అంటేనే చెలరేగిపోయే పవర్ హిట్టర్లు ప్రపంచకప్‌లో ఊరికే ఉంటారా. తమదైన విధ్వంసంతో అభిమానులను అలరిస్తూ శతకాలతో చెలరేగిపోతుం టారు. ఈ ఐసీసీ ఈవెంట్‌లో ఇప్పటివరకూ 11 సెంచరీలు నమోదవ్వగా.. భారత్ నుంచి సురేశ్ రైనా వంద కొట్టేశాడు. ఆరంభ సీజన్‌తో మొదలు ఎవరెవరు ఎన్ని సార్లు మూడంకెల స్కోర్‌తో విరుచుకుపడ్డారో తెలుసుకుందాం. ప్రపంచకప్ అంటే చాలు కొంతమంది క్రికెటర్లు పూనకం వచ్చినట్టు రెచ్చిపోతారు. మేము ఆడితే రికార్డులు బద్ధలవ్వాల్సిందే అన్నట్టుగా బౌలర్ల భరతం పడుతూ సెంచరీలతో అలరిస్తారు. ఐసీసీ 2007లో తొలిసారి నిర్వహించిన పొట్టి ప్రపంచకప్‌లో క్రిస్ గేల్ శతకంతో మెరిశాడు. ఆతిథ్య దక్షిణాఫ్రికాపై ఉప్పెనలా విరుచుకుపడిన గేల్ .. 57 బంతుల్లోనే 10 సిక్సర్లు, 7 ఫోర్లతో 117 రన్స్ సాధించాడు. పొట్టి ప్రపంచకప్‌లో రెండో సెంచరీ మాత్రం సురేశ్ రైనాదే. 2010లో ఈ లెఫ్ట్ హ్యాండర్ సైతం సఫారీలపైనే వందతో గర్జించాడు. గ్రాస్ ఇస్లెట్ మైదానంలో చెలరేగిన రైనా.. 60 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో 101 రన్స్ చేశాడు. ఈ మెగా టోర్నీలో మూడో సెంచరీ శ్రీలంక వెటరన్ మహేల జయవర్ధనే నమోదు చేశాడు. ఇదే ఎడిషన్‌లో జింబాబ్వేపై అతడు వంద కొట్టాడు. 2012 ఎడిషన్‌లో న్యూజిలాండ్ దిగ్గజం బ్రెండన్ మెక్‌కల్లమ్ తన మార్క్ విధ్వంసంతో.. బంగ్లాదేశ్‌పై శతకంతో గర్జించాడు. ఇంగ్లండ్ ఓపెనర్ అలెక్స్ హేల్స్ శ్రీలంకపై, పాకిస్థాన్ ఆటగాడు అహ్మద్ షెహజాద్ బంగ్లాదేశ్‌పై, తమీమ్ ఇక్బాల్ ఒమన్‌పై సెంచరీలు సాధించారు. 2016 వరల్డ్‌కప్‌లో సునామీ ఇన్నింగ్స్‌తో ఇంగ్లండ్ బౌలర్లను బెంబేలెత్తించిన క్రిస్ గేల్ అజేయ శతకం సాధించాడు. అనంతరం జోస్ బట్లర్ శ్రీలంకపై, రీలే రస్సో బంగ్లాదేశ్‌పై, గ్లెన్ ఫిలిప్స్ శ్రీలంకపై సెంచరీతో చెలరేగారు.

**సెంచరీ వీరులు..**

క్రిస్ గేల్(2007), సురేశ్ రైనా(2010), మహేల జయవర్ధనే(2010), బ్రెండన్ మెక్‌కల్లమ్(2012), అలెక్స్ హేల్స్(2014), అహ్మద్ షెహజాద్(2014), తమీమ్ ఇక్బాల్(2016), క్రిస్ గేల్ (2016), జోస్ బట్లర్ (2021), రీలే రస్సో(2022), గ్లెన్ ఫిలిప్స్(2022). అయితే.. గత ఎడిషన్లో మాత్రం ఒక్క సెంచరీ నమోదవ్వలేదు. కానీ, ఈసారి భీకర ఫామ్‌లో ఉన్న భారత ఓపెనర్ అభిషేక్ శర్మ వంద కొట్టినా కొట్టేస్తాడు. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సహా స్క్వాడ్‌లోని శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మలు ఈ ఫార్మాట్లో సెంచరీలు సాధించిన వారే.

ధర్మఘంట




# సమ్మర్ 2026పై మెగా ముద్ర

సంక్రాంతి 2026 సీజన్‌లో మెగాస్టార్ చిరంజీవి బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకున్నారు. పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా విడుదలైన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం ఏకంగా రూ.375 కోట్లకు పైగా వసూళ్లు సాధించి టాలీవుడ్ ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. సంక్రాంతి సీజన్ ముగియడంతో ఇప్పుడు సినీ ప్రేక్షకుల దృష్టంతా సమ్మర్ సీజన్‌పై పడింది. ఈ నేపథ్యంలో పెద్ద సినిమాలన్నీ వరుసగా వేసవి విడుదలలకు సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం పరిస్థితులు గమనిస్తే సమ్మర్ 2026పై మెగా ఫ్యామిలీ డామినేషన్ స్పష్టంగా కనిపిస్తోంది. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా ఐదు సినిమాలు మెగా కుటుంబం నుంచి విడుదలకు రెడీ అవ్వడం విశేషం. అందులో మెగాస్టార్ చిరంజీవి, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ వంటి టాప్ హీరోల సినిమాలు కూడా ఉండటంతో అంచనాలు మరింత పెరిగాయి. ఈ సమ్మర్ సీజన్‌కు శ్రీకారం చుట్టేది పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అనే చెప్పాలి. పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం మార్చి 26న థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ తరువాత మెగా డాటర్ నిహారిక నిర్మాతగా ఉన్న 'రాకాస' చిత్రం ఏప్రిల్ 3న విడుదలకు సిద్ధమవుతోంది. సంగీత్ శోభన్ హీరోగా నటిస్తున్న ఈ మూవీ ఫాంటసీహారర్ కామెడీ జానర్‌లో రాబోతోంది. తర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సమయం మొదలవుతుంది. ఆయన హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాపై దేశవ్యాప్తంగా మంచి హైప్ ఉంది. భారీ బడ్జెట్, భారీ అంచనాలతో ఈ చిత్రం సమ్మర్ హైలైట్‌గా నిలుస్తుందనే టాక్ వినిపిస్తోంది. ఇక మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మరో ప్రతిష్టాత్మక చిత్రం 'విశ్వంభర'. దర్శకుడు వశిష్ట రూపొందిస్తున్న ఈ పాన్ ఇండియా ఫాంటసీ డ్రామా భారీ గ్రాఫిక్స్‌తో జూలైలో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. విజువల్ వండర్‌గా నిలిచే అవకాశమున్న ఈ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అదే సమయంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న 'కొరియన్ కనకరాజు' కూడా సమ్మర్ బరిలోకి దిగుతోంది. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. వినోదాత్మక అంశాలతో ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.ఇలా ఒకే సమ్మర్ సీజన్‌లో మెగా ఫ్యామిలీ నుంచి వరుసగా ఐదు సినిమాలు విడుదల కావడం టాలీవుడ్‌లో అరుదైన విషయంగా మారింది. బాక్సాఫీస్ వద్ద ఈ మెగా సినిమాలు ఎలాంటి ఫలితాలు సాధిస్తాయో, ప్రేక్షకులు ఏ చిత్రానికి ఎక్కువ ఆదరణ చూపిస్తారో అనేది ఆసక్తికరంగా మారింది. ఈ వేసవి నిజంగా "మెగా సమ్మర్"గా నిలిచే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# ప్రతినాయిక ఛాయలున్న పాత్రలో?

అల్లు అర్జున్ – రష్మికలది వెండితెరపై హిట్ జోడీ. ఈ ఇద్దరూ విజయవంతమైన 'పుష్ప' సిరీస్ సినిమాలతో అందర్నీ మెప్పించారు. వీళ్లిద్దరూ ఇప్పుడు మరోసారి కలిసి తెర పంచుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ బహుభాషా చిత్రం సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. సన్‌పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాలో రష్మిక ఓ కీలక పాత్ర పోషించనున్నట్లు కొన్నాళ్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పుడా పాత్ర చిత్రీకరణ కోసం ఆమె సెట్స్‌లోకి అడుగు పెట్టిందని బాలీవుడ్ వర్గాల సమాచారం. ఇందులో రష్మికది ప్రతినాయిక ఛాయలున్న పాత్రగా ఉంటుందని తెలుస్తోంది. ప్రస్తుతం ముంబయిలో జరుగుతున్న కొత్త షెడ్యూల్‌లో ఆమెతో పాటు ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇది సైన్స్ ఫిక్షన్ అంశాలతో నిండిన ఆసక్తికర కథతో రూపొందుతున్న సినిమా. అల్లు అర్జున్ ఇందులో రెండు భిన్నమైన పాత్రల్లో కనువిందు చేయనున్నట్లు తెలిసింది. దీపికా పదుకొణె కథానాయిక. మృణాల్ ఠాకూర్, జాన్వీకపూర్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నట్లు ప్రచారం వినిపిస్తున్నా.. ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.



## చరణ్ కోసం వెనక్కి తగ్గిన 'లెనిన్'

అక్కినేని అఖిల్ తన కెరీర్‌లో ఎలాగైనా భారీ హిట్ కొట్టాలనే పట్టుదలతో 'లెనిన్' చిత్రంపై గంపెడు ఆశలు పెట్టుకున్నాడు. మురళీ కిశోర్ అబ్బూరి దర్శకత్వంలో రాయలసీమ నేపథ్యంలో సాగే ఈ మాస్ యాక్షన్ డ్రామా కోసం అఖిల్ తన లుక్ నుంచి డైలాగ్ డెలివరీ వరకు చాలా మార్పులు చేసుకున్నాడు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన రావడంతో మే 1, 2026న విడుదల చేస్తామని చిత్రబృందం ప్రకటించింది. అయితే ఏప్రిల్ 30న రామ్ చరణ్ పాన్-ఇండియా చిత్రం 'పెద్ది'(జూవటటతి)వస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడంతో 'లెనిన్' విడుదల తేదీ డైలమాలో పడింది. చరణ్ వంటి స్టార్ హీరో సినిమాకు కేవలం ఒక్కరోజు గ్యాప్‌లో రావడం బాక్సాఫీస్ వద్ద వసూళ్లపై, థియేటర్ల దొరకడంపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిర్మాతలు ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే 'లెనిన్' మేకర్స్ తమ సినిమాను వాయిదా వేసే దిశగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. 'పెద్ది' చిత్రానికి ఉన్న భారీ హైప్ దృష్ట్యా, అఖిల్ సినిమాకు సోలో రిలీజ్ దొరికితేనే అది బాక్సాఫీస్ వద్ద నిలబడగలదని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ భావిస్తున్నాయట. అందుకే వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు టాక్. రామ్ చరణ్, అఖిల్ మధ్య మంచి స్నేహబంధం ఉంది. ఇప్పటికే ఈ క్లాష్‌పై ఇరు వర్గాల మధ్య చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'లెనిన్'ను మే మూడవ వారానికి లేదా జూన్ ఆరంభానికి వాయిదా వేసే అవకాశం ఉందని తెలుస్తోంది.



## తారక్‌లా ఇండస్ట్రీలో ఎవరూ ఉండరు.. జూనియర్ ఎన్టీఆర్‌పై ప్రశంసలు

ప్రముఖ బాలీవుడ్ నటి పూజా బేడీ చాలా తక్కువ సినిమాలే చేసింది. వాటిలో చిట్టెమ్మ మొగుడు (1993), శక్తి (2011) అని రెండు తెలుగు సినిమాలు కూడా ఉన్నాయి. అయితే చాలాకాలం తర్వాత మళ్లీ తెలుగు తెరపై సందడి చేసింది. చంద్రహాస్ హీరోగా నటించిన బరాబర్ ప్రేమిస్తా మూవీలో పూజా బేడీ కీలక పాత్రలో నటించింది. ఇటీవల ఈ సినిమా ఈవెంట్‌లో ఎన్టీఆర్‌పై ప్రశంసలు కురిపించింది పూజా బేడీ.

**నెగెటివ్ పాత్ర**

ఆమె మాట్లాడుతూ.. శక్తి సినిమా నేను సోనూసూద్‌కు భార్యగా నటించాను. నాది ప్రతికూల ఛాయలున్న పాత్ర. ఓ సీన్‌లో హీరో నాతో ఫైట్ చేయాల్సి ఉంటుంది. అందుకు జూనియర్ ఎన్టీఆర్ ఒప్పుకోలేదు. ఆడవారితో ఫైట్ చేయలేనని నిరాకరించారు. అప్పుడు ఆయనపై గౌరవం మరింత పెరిగింది. ఇప్పుడున్న సినీప్రపంచంలో ఇలాంటి విలువలు పాటించేవాళ్లు చాలా అరుదు అని తెలిపింది.

**తారక్ సినిమా**

జూనియర్ ఎన్టీఆర్ విషయానికి వస్తే ఆయన చివరగా వార్ 2లో కనిపించాడు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ పాన్ ఇండియా మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. ప్రస్తుతం తారక్.. ప్రశాంత్ నీల్‌తో డ్రాగన్ మూవీ చేస్తున్నాడు. అలాగే దేవర 2 సినిమా కూడా లైన్‌లో ఉంది.






## అదే నా అసలైన విజయం

బాలీవుడ్ యంగ్ బ్యూటీ శనయా కపూర్ కెరీర్ ప్రయాణంపై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశమయ్యాయి. తన తొలి చిత్రం 'ఆంఖోన్ కీ గుస్తాఖియాన్' ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వద్ద సందడి చేయనప్పటికీ, ఆమె మాత్రం ఆ అనుభవాన్ని ఒక మధుర జ్ఞాపకంగా భావిస్తోంది.రివ్యూలు, ఫలితాలతో సంబంధం లేకుండా, తనను తాను మొదటిసారి వెండితెరపై చూసుకోవడం ఒక నటిగా తన జీవితంలోనే అది అతిపెద్ద విజయం అని.. ఆ క్షణాన్ని తాను పూర్తిగా ఆస్వాదించానని ఆమె స్పష్టం చేసింది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శనయా.. "థియేటర్ నిండా ప్రేక్షకులు ఉండాలని, అందరి ప్రేమను పొందాలని ఏ నటికైనా ఉంటుంది. కానీ నా మొదటి సినిమా విషయంలో అది పూర్తిగా జరగకపోయినా నేను కృంగిపోలేదు. వెండితెరపై నన్ను నేను మొదటిసారి చూసుకోవడమే నా అసలైన విజయంగా భావించాను. ఎందుకంటే ఆ సినిమా రిలీజ్ కోసం నేను చాలా కాలం వెయిట్ చేశాను. ఆ సమయంలో వచ్చిన ప్రేక్షకుల ఆదరణే నాకు గొప్ప ప్రేరణనిచ్చింది" అని తెలిపింది. సినిమా ఫలితం తనను మానసికంగా దెబ్బతీయలేదని, తన దృష్టంతా ఎప్పుడూ ముందడుగు వేయడం పైనే ఉంటుందని ఆమె ధీమా వ్యక్తం చేసింది. ఒక సినిమా ఫలితం తన స్క్రిప్ట్ ఎంపికలను మార్చలేదని.. కేవలం గుడ్డిగా వెళ్లకుండా, తన మనసుకు నచ్చిన కథలనే ఎంచుకుంటానని ఆమె పేర్కొంది. నా తదుపరి చిత్రం 'తూ యా మైన్' పనుల్లో బిజీగా ఉన్నాను. పనిలో నిమగ్నమవ్వడమే అన్ని సమస్యలకు పరిష్కారం" అని శనయా చెప్పుకొచ్చింది. భవిష్యత్తులో తాను చేయబోయే సినిమాల గురించి చెబుతూ.. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కానని ఆమె పేర్కొంది. "నేను రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. కొత్త జోనర్లను అన్వేషించాలనుకుంటున్నాను.

## గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమైన 'రాకాస'

'కమిటీ కుర్రోళ్లు' సక్సెస్‌తో జాతీయ స్థాయిలో గుర్తింపును సంపాదించుకుని సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా అందరి దృష్టిని ఆకర్షించిన నిహారిక కొణిదెల..ఇప్పుడు మరో మూవీతో రాబోతున్నది. జీ స్టూడియోస్ సమర్పణలో తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్ కుమార్ బన్సాల్‌తో నిర్మిస్తోన్న లేటెస్ట్ మూవీ 'రాకాస'. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాలతో నటుడిగా మెప్పించిన సంగీత్ శోభన్ తొలిసారి సోలో హీరోగా ఇందులో నటిస్తున్నారు. మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన ఈ సినిమా గ్లింప్స్, టైటిల్ మోషన్ పోస్టర్‌కు ఆడియెన్స్ నుంచి అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. దీంతో సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. ఇప్పుడు ఇదే జోష్‌తో తాజాగా ఈ చిత్రం రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు మేకర్స్. 'రాకాస' చిత్రం వరల్డ్ వైడ్‌గా ఏప్రిల్ 3న గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. దీనికి సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేయగా.. ఇందులో సంగీత్ చేతిలో కాగడా పట్టుకుని చీకటిలో దేన్నో వెతుకుతున్నాడు. ఇది మరింత క్యూరియాసిటీని పెంచుతోంది.



Printed, Published, Owned by & Editor: MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, Published From SPOORTHI PUBLICATIONS,
# : 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Telangana - 508001, # : F-7, Cherukuri Mini Towers, Road No.4, Jadges colony, Vanasthalipuram, Hyderabad-500070.
epaper.dharmaganta.com, www.dharmaganta.com, dharmagantasp@gmail.com, +919440994108, +919885826108, +919440828108

ధర్మఘంట

# సా...గుతున్న తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం

తెలంగాణ రాజకీయ రంగంలో ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం మరోసారి తీవ్ర చర్చకు దారితీస్తోంది. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటిషన్లలో ఇప్పటికే 8 మందికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్లీన్ చిట్ ఇచ్చారు. మిగిలిన ఇద్దరిలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరియు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యవహారంపై నిర్ణయం తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు మరోసారి స్పీకర్‌కు మూడు వారాల గడువు ఇచ్చింది. ఈ పరిణామాలు ప్రజాస్వామ్య విలువలపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయనేది ఇప్పుడు కీలక చర్చనీయాంశంగా మారింది. ఈ వివాదం ఎలా మొదలైంది? 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడంతో ఈ వివాదం ప్రారంభమైంది. బీఆర్ఎస్ నాయకులు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద్ తదితరులు స్పీకర్ వద్ద పిటిషన్లు దాఖలు చేశారు. అయితే, స్పీకర్ ఆలస్యం చేయడంతో బీఆర్ఎస్ తెలంగాణ హైకోర్టు, ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 2025 జులై 31న సుప్రీంకోర్టు మూడు నెలల గడువు ఇచ్చినా, స్పీకర్ ఆలస్యం చేశారు. డిసెంబర్‌లో ఏడుగురికి క్లీన్ చిట్ ఇచ్చారు, ఫిబ్రవరి 4న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు కూడా అనర్హత పిటిషన్‌ను తిరస్కరించారు. ఫిరాయింపు ఆధారాలు లేవని స్పీకర్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇటీవల జనవరి 16న సుప్రీంకోర్టు రెండు వారాలు గడువు ఇచ్చినా, ఫిబ్రవరి 6న మరోసారి మూడు వారాలు పొడిగించింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఏజీ మసిహ్ ధర్మాసనం "పాజిటివ్‌గా నిర్ణయం తీసుకోండి, లేకపోతే కాంటెంప్ట్ కేసు" గా మారుతుందని హెచ్చరించింది. అయితే మున్సిపల్ ఎలక్షన్లు, ఇతర కారణాలతో ఆలస్యమని ప్రభుత్వం తరఫున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ మను సింఘ్వీ వాదించారు. ఈ పరిణామాల నేపథ్యంలో స్పీకర్ కార్యాలయంపై సుప్రీంకోర్టు నిర్ణయాలు ఒత్తిడిని పెంచుతున్నాయి. ఆ కారణంగా ఫిబ్రవరి 18,19 తేదీల్లో మిగిలిన ఇద్దరు ఎమ్మెల్యేలపై విచారణ జరగనున్నట్లు సమాచారం. ఇప్పుడు ఈ వ్యవహారం రాష్ట్ర రాజకీయాలపై ప్రజాస్వామ్య విలువలపై తీవ్ర చర్చను రేకెత్తిస్తోంది. భారత రాజ్యాంగం లోని 10వ షెడ్యూల్ (యాంటీ- డిఫెక్షన్ లా) ప్రకారం... ఎమ్మెల్యేలు పార్టీ మారితే అనర్హత వేటు వేయాలి. ఇది ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి, రాజకీయ స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ఉద్దేశించింది. అయితే, స్పీకర్ రూలింగ్‌లు ఆలస్యమవడం, ఆధారాలు లేవని చెప్పడం వల్ల ఈ చట్టం ఉద్దేశ్యం నీరుగారిపోతుందనే విమర్శలు వస్తున్నాయి. స్పీకర్ పదవి రాజకీయంగా బయాస్డ్ కావడం వల్ల ప్రజాస్వామ్య ప్రక్రియలు బలహీనమవుతున్నాయి. ఇది మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వంటి ఇతర రాష్ట్రాల్లోనూ తెరపైకి వచ్చిన సమస్యనే.

**ఫిరాయింపులు ప్రజల మ్యాండేట్‌ను ఉల్లంఘించడమే**

ప్రజాస్వామ్య విలువల దృష్ట్యా ప్రజాప్రతినిధులు ఫిరాయింపులు చేయడం ప్రజల మ్యాండేట్‌ను ఉల్లంఘించడమే అవుతుంది. ఓటర్లు ఒక పార్టీకి ఓటేసి ఒక అభ్యర్థిని గెలిపిస్తే గెలిచినవారు మరో పార్టీలోకి మారడం వల్ల ప్రభుత్వ స్థిరత్వం దెబ్బతిని, రాజకీయ అవినీతి పెరుగుతుంది. ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం ఇప్పుడు కీలకంగా మారింది. ఇది జ్యుడీషియల్ ఓవర్‌సైట్‌ను నొక్కి చెబుతుంది. కానీ, స్పీకర్ ఆలస్యాలు కోర్టు ఆదేశాలను ధిక్కరించడమేనని విశ్లేషకులు అంటున్నారు. ఇలాంటి



సమస్యల నుండి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి యాంటీ- డిఫెక్షన్ చట్టాన్ని మరింత బలోపేతం చేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తుంది. లేకపోతే రాజకీయ ఫిరాయింపులు సాధారణమవుతాయి. మొత్తంగా, ఈ కేసు తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థలోని లోపాలను బయటపెడుతోంది. సుప్రీంకోర్టు తదుపరి విచారణలు ఈ వ్యవహారానికి ఏమైనా ముగింపును ఇస్తూ న్యాయం చేస్తాయా లేదా అలాగే సా...గుతూ ఉంటుందా అనేది చూడాలి.

**గంట సోమన్న, సీనియర్ జర్నలిస్ట్.**

# హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు

**హైదరాబాద్ మహానగరం ప్రపంచంలో మేటి నగరాలతో పోటీ పడుతుంది**

**27 మునిసిపాలిటీల విలీనం చారిత్రాత్మక నిర్ణయం**

**జతీవఝుఱ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**








**ధర్మఘంట ఫిబ్రవరి 06. హైదరాబాదు .**

నగరాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల వ్యవధిలోనే 20వేల కోట్లు కేటాయించాం, ఇందులో అనేక పనులు పూర్తికాగా మరికొన్ని పనులు ప్రగతిలో ఉన్నాయని, ఈ తరహాలో హైదరాబాదు నగర అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. శుక్రవారం హైటెక్స్ లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. జిహెచ్ఎంసి పరిధిలో 1950.52 కోట్లు, ఎవీఔఈాదీ(హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు) పరిధిలో 12,500 కోట్లు, ఎవీణూ పరిధిలో 4,3365 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. హైదరాబాదు నగరం పెట్టుబడులు, ప్రతిభ, జీవన ప్రమాణాల్లో నాణ్యత విషయంలో దేశంలోని నగరాలతోనే మాత్రమే కాదు ప్రపంచంలోని అగ్ర నగరాలతో హైదరాబాద్ మహానగరం పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. హైదరాబాద్ మహానగరం చుట్టుపక్కల ఉన్న 27 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం ఓ చారిత్రాత్మక నిర్ణయమని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ఈ గొప్ప నిర్ణయం ద్వారా నగరంలోని పౌరులకు ఒకే విధమైన పౌర సేవలు, సమగ్ర ప్రణాళిక, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఒకే అభివృద్ధి దృక్పథం సాధ్యం అయ్యాయి అన్నారు. ఈ రోజు హైదరాబాద్ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, పెట్టుబడులకు అనుకూలమైన నగరాలలో ఒకటిగా నిలుస్తోంది. ఇది యాదృచ్ఛికంగా జరిగినది కాదు. దశాబ్దాల పాటు సాగిన సంస్థాగత నిర్మాణం, ప్రజాస్వామ్య పాలన, మరియు సమగ్ర అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం నిబద్ధత ఫలితమే ఇది అన్నారు. ఈ రోజు మన అభివృద్ధి గతంలోని దూరదృష్టి గల నాయకత్వం వేసిన బలమైన పునాదులపై నిలబడి ఉంది, ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకత, బాధ్యతాయుత పాలన, ప్రజాకేంద్రిత పాలనపై పెట్టిన దృష్టి ఈ పునాదులను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. నగరాభివృద్ధి అనేది న్యాయమైనది, సమతుల్యమైనది, అందరికీ అందుబాటులో ఉండాలనే మా నమ్మకాన్ని మున్సిపాలిటీల విలీనం ప్రతిబింబిస్తుంది అన్నారు. ప్రజలు ఎక్కడ నివసిస్తున్నారనే అంశంతో సంబంధం లేకుండా ఈ రోజు హైదరాబాద్‌ను విడివిడిగా ఉన్న సంపన్న ప్రాంతాల సమాహారంగా కాదు, ఒకటిగా అనుసంధానమైన, సమగ్రంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంగా తీర్చిదిద్దుతున్నాం అని వివరించారు.

హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం (ఎ-జ×ఖ×) కింద, ₹7,032 కోట్లకు పైగా పెట్టుబడితో 45 ప్రధాన ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు మరియు 10 రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను అమలు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ అభివృద్ధి నగరమంతటా సమతుల్యంగా సాగుతోంది అన్నారు. హైదరాబాద్‌లో కేబీఆర్ పార్క్ పరిసరాల్లోని ప్రాజెక్టులు ట్రాఫిక్ రద్దీని రూ. 1090 కోట్లు వెచ్చించి నియంత్రణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పడమటి కారిడార్‌లో ×××ఖ మరియు ఖాజాగూడ వద్ద రూ.837 కోట్లతో మల్టీలెవల్ ఫ్లైఓవర్లు నాలెడ్జ్ ఎకానమీకి తోడ్పడుతున్నాయి, మరో 70 కోట్లతో వెస్ట్రన్ సిటీలో ప్రధాన రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఉత్తర భాగంలో ఆర్మీ ఆర్డినెన్స్ సెంటర్ సమీపంలోని ప్రత్యామ్నాయ రహదారి నెట్‌వర్క్‌లు ఏళ్లనాటి ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు రూ.960 కోట్లతో పనులు చేపట్టినట్టు వివరించారు. తూర్పు హైదరాబాద్‌లో టీకేఆర్ కాలేజ్, గాయత్రి నగర్, మండమల్లమ్మ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్లు కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు రూ 416 కోట్లతో పనులు చేపట్టినట్టు తెలిపారు. దక్షిణ భాగంలో, వేగంగా విస్తరిస్తున్న పట్టణాభివృద్ధికి రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను రూ .863 కోట్లతో చేపట్టినట్టు వివరించారు. ఇది నగరమంతటా జరుగుతున్న సమిష్టి ప్రయత్నం. ఏ ప్రాంతాన్నీ నిర్లక్ష్యం చేయడం లేదు. ఏ సముదాయాన్నీ మరిచిపోవడం లేదు అని తెలిపారు. ఈ పెట్టుబడులు ప్రయాణ సమయాన్ని తగ్గిస్తున్నాయి, లాజిస్టిక్స్‌ను మెరుగుపరుస్తున్నాయి, ఆర్థిక కార్యకలాపాలను బలోపేతం చేస్తున్నాయి, భూవిలువలను పెంచుతున్నాయి. అంతకన్నా ముఖ్యంగా విద్యార్థులు, కార్మికులు, వ్యాపారవేత్తలు, కుటుంబాలు వంటి సాధారణ ప్రజల రోజువారీ జీవితాన్ని మెరుగుపరుస్తున్నాయి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్ 2047 కింద, జఖ=జూఖ=జు=ూ=జు వ్యూహం రాష్ట్ర అభివృద్ధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీని కేంద్రంగా ఉంచుతోందనీ తెలిపారు. ఆర్థిక వృద్ధి సామాజిక న్యాయం, సమాన అవకాశాలతో పాటు సాగాలన్న ప్రజా ప్రభుత్వం దీర్ఘకాలిక విశ్వాసానికి ఇది ప్రతిబింబం అన్నారు. హైదరాబాద్ తెలంగాణకు ఉపాధి, ఆవిష్కరణలు, గ్లోబల్ పెట్టుబడుల ప్రధాన ఇంజిన్‌గా కొనసాగుతుంది, అదే సమయంలో అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా చూస్తుంది అని భరోసా ఇచ్చారు. అయితే, మౌలిక సదుపాయాలే గొప్ప నగరాన్ని నిర్మించవు, ప్రజలతో ముఖ్యంగా అత్యంత బలహీన వర్గాలతో నగరం ఎలా వ్యవహరిస్తుందన్నదే దాని గొప్పతనానికి ప్రమాణం అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. అందుకే 2047 వరకు దృష్టిలో ఉంచుకుని, వరదల భద్రత, వాతావరణ అనుకూలత కోసం ప్రత్యేకంగా లోతట్టు, వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగపడేల సమగ్ర స్టార్మ్ వాటర్ మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నాం అన్నారు. అలాగే, ఖమీూా ద్వారా సమగ్ర స్పేషియల్ మాస్టర్ ప్లాన్, బ్లూ-గ్రీన్ మాస్టర్ ప్లాన్, మరియు సమగ్ర మొబిలిటీ ప్లాన్‌లను అభివృద్ధి చేస్తున్నాం, అభివృద్ధి క్రమబద్ధంగా, పర్యావరణ బాధ్యతతో, అందుబాటులో ఉండేలా చేయడానికి. ఈ చర్యలు దీర్ఘకాలిక ప్రణాళికలు, సంస్థాగత బలోపేతం, స్థిరమైన అభివృద్ధిపై మా ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నాయి అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. గ్రీన్ బిల్డింగ్స్ బాధ్యతాయుత అభివృద్ధి, ఉత్తమ పట్టణ రూపకల్పనను మేము ప్రోత్సహిస్తున్నాం. వృద్ధి స్థిరంగా ఉండాలి. అభివృద్ధి నైతికంగా ఉండాలి. పురోగతి మానవీయంగా ఉండాలి అనీ డిప్యూటీ సీఎం అన్నారు.

ఈ రోజు హైదరాబాద్ ఇతర భారతీయ నగరాలతో మాత్రమే కాదు పెట్టుబడులు, ప్రతిభ, జీవన నాణ్యత కోసం ప్రపంచంలోని అగ్ర నగరాలతో పోటీపడుతోంది అన్నారు.

ఈ పోటీలో విజయం సాధించాలంటే మూలధనం, సాంకేతికతతో పాటు ప్రజాసంస్థలపై నమ్మకం, సామాజిక సౌహార్దం, రాజకీయ స్థిరత్వం కూడా అవసరం, అదంతా అందించడానికి మా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలోనే అత్యంత నివసించదగిన, పెట్టుబడులకు అనుకూలమైన, మంచి పాలనతో కూడిన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. మేము కేవలం ఫ్లైఓవర్లు, రహదారులు మాత్రమే నిర్మించడం లేదు. పాలనపై విశ్వాసాన్ని పునర్నిర్మిస్తున్నాం. ప్రజాసంస్థలపై నమ్మకాన్ని పునరుద్ధరిస్తున్నాం. ప్రభుత్వం ప్రజల సేవ కోసమే ఉందన్న భావనను మరలా స్థిరపరుస్తున్నాం అన్నారు. స్మార్ట్, స్థిరమైన, సమగ్ర, న్యాయసమ్మతమైన భవిష్యత్‌కు సిద్ధమైన హైదరాబాద్‌కు మేము పునాదులు వేస్తున్నాం అని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమలు, పౌరులు ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల మార్గనిర్దేశంలో కలిసి హైదరాబాద్‌ను నిజంగా ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుదాం అని డిప్యూటీ సీఎం పునరుద్ఘాటించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సదాసిద్ధంగా ఉంది, మున్సిపాలిటీ ఎన్నికల బిజీ ఉన్నప్పటికీ తనతో పాటు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సైతం ఈ సమావేశానికి హాజరు అయ్యాము అంటే ఈ రంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న ఆసక్తి ఎలాంటిదో స్పష్టం అవుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

## రంగు రంగుల కండువాల 'సొల్లు పురాణం' నమ్మొద్దు!

**పదేళ్లు పాలించి 'పట్టా' ఇవ్వని దొరలు..**

**ఇప్పుడు ఓట్ల కోసం వస్తారా?అధికారం మనది..**

**అభివృద్ధి చేసేది మనమే..ప్రతిపక్షాల మాయమాటలపై మంత్రి పొంగులేటి నిప్పులు**





**ధర్మఘంట. ఫిబ్రవరి 06. భద్రాద్రి కొత్తగూడెం**

జిల్లా.పాల్వంచ : "ఎన్నికలు రాగానే చుట్టాల్లా వస్తారు.. రంగు రంగుల కండువాలు మార్చి మాయమాటలు చెబుతారు.. పదేళ్లు అధికారంలో ఉండి పేద ప్రజలకు రేషన్ కార్డు ఇవ్వాలన్న జ్ఞానం లేని ఆ 'దొర'లు, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు?" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగారు. శుక్రవారం కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్వంచలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యర్థుల వైఫల్యాలను ఎండగడుతూ వ్యాఖ్యలు చేశారు.

**కత్తి ఒకరికిచ్చి.. యుద్ధం చేయమంటే కుదురుతుందా?**

"రాష్ట్రంలో ఉన్నది ప్రజా ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రిగా మీ శీనన్న మీ వారు. కత్తి ఒకరి చేతికి ఇచ్చి, యుద్ధం నన్ను చేయమంటే నేను చేయలేను. ప్రభుత్వం మనదైనప్పుడే అభివృద్ధి సాధ్యం. ఓట్ల కోసం వచ్చే రకరకాల వ్యక్తుల 'సొల్లు పురాణం' నమ్మకండి. అధికారం లేని వారికి ఓటేస్తే అభివృద్ధి కుంటుపడుతుంది. హస్తం గుర్తును గెలిపిస్తేనే మీ సమస్యలు తీర్చే బాధ్యత నేను తీసుకుంటాను. పదేళ్ల అన్యాయానికి చరమగీతం పాడుదాం "పదేళ్లుగా నా పేద చెల్లెమ్మలు ఇందిరమ్మ ఇళ్ల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూశారు. ఆనాడు పట్టించుకోని వారు, నేడు మీ ముందుకు వస్తున్నారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన బ్రిడ్జిలు, అస్తవ్యస్తమైన రోడ్లే వారి అసమర్థతకు సాక్ష్యం. సర్వే నంబర్ 727 భూ సమస్యను ఏళ్ల తరబడి ఎందుకు గాలికొదిలేశారు? మీ ఇంటి పెద్ద కొడుకుగా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, సాగులో ఉన్న ప్రతి నిరుపేదకు పట్టా ఇచ్చే బాధ్యత నాది."మాయ మాటలకి కాలం చెల్లింది "రంగులు మార్చే నాయకులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. 25 ఏళ్లుగా ఎన్నికల్లేక వెనుకబడ్డ పాల్వంచకు నిధుల ప్రవాహం రావాలన్నా, ఇళ్ల పట్టాలు అందాలన్నా కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షమైన సీపీఎం పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి..





**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి..**

**నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్..**

**ఖమ్మం ధర్మ ఘంట ఫిబ్రవరి 6**

ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మొగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్ట్ ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. చుట్టూ ప్రహారీ గోడ నిర్మాణం, ఎఫ్ఎల్సి చేపట్టుటకు కావాల్సిన కావాల్సిన భవన నిర్మాణం గురించి అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఎన్నికల డిటి అన్సారీ, ఆర్ అండ్ బి ఏఇ లలిత, అధికారులు తదితరులు ఉన్నారు.

## న్యాయవాది స్వప్న హత్యను ఖండిస్తూ విధుల బహిష్కరణ

**రెండవ రోజు కొనసాగిన న్యాయవాదుల నిరసనలు**

**ధర్మఘంట ఫిబ్రవరి 06**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కు చెందిన మహిళా యువ న్యాయవాది స్వప్న హత్యను ఖండిస్తూ విధుల బహిష్కరణ, నిరసన కార్యక్రమాలు చేపట్టిన న్యాయవాదులు రెండవ రోజు శుక్రవారం కూడా తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. హత్యా నిందితులను వెంటనే అరెస్టు చేయాలని విధి నిర్వహణలో అలసత్వం వహించిన పోలీస్ అధికారులపై కూడా తగు చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించి అమలు పర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా తమ ఆందోళనలను ఉధృతం చేస్తామని న్యాయవాదులు హెచ్చరించారు. అంతకుముందు న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ తీర్మాన కాపీలను అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, నట్టే సత్యనారాయణ, కమతం నాగార్జున, ఉప్పల గోపాలకృష్ణమూర్తి, కొట్టు సురేష్, చక్రాల వెంకటేశ్వర్లు, రామలక్ష్మారెడ్డి,



# నగర పాలక సంస్థ విధులను పకడ్బందీగా నిర్వహించాలి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి..

విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు..
నగరంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహణ ప్రణాళిక తయారు చేయాలి..
చెత్త రవాణా వాహనాలకు జిపిఎస్, ఫ్యూయల్ సెన్సార్ ఏర్పాటు..
సిసి రోడ్ల, డ్రైయిన్ లను 100 శాతం గ్రౌండ్ చేయాలి..
ఆస్తి పన్ను చెల్లించని భవనాలపై రెవెన్యూ రికవరీ యాక్ట్ చట్టం ప్రకారం చర్యలు..
4 వారాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి..
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పనితీరు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్..





**ఖమ్మం / ధర్మ ఘంట/ ఫిబ్రవరి 6**

నగరపాలక సంస్థ సిబ్బంది తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశం మందిరంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పని తీరుపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యం మరింత మెరుగు పడాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ కారణంగా కొంత మేర మంచి ఫలితాలు వచ్చాయని, మరొకసారి ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణకు ప్రణాళిక తయారు చేయాలన్నారు. చెత్త రవాణా వాహనాలకు జిపిఎస్, ఫ్యూయల్ సెన్సార్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు. చెత్త వాహనాల మూవ్ మెంట్ రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. వాహనాలకు అవసరమైన మరమ్మత్తులు ఉంటే వెంటనే చేయించాలని, పారిశుధ్య కార్మికుల హాజరు నమోదులో ఎఫ్.ఆర్.ఎస్. విధానం అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా నగరంలో కనీసం 1000 ఓపెన్ ప్లాట్ లను గుర్తించి అక్కడ పిచ్చి మొక్కలు తొలగించాలని, చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో మీడియన్ లను రెగ్యులర్ గా క్లీన్ చేయాలని, డస్ట్ ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

నగరంలో బ్రిడ్జి మీద ప్రచార హోర్డింగులు, పోస్టర్ లు అనుమతి లేకుండా పెట్టడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో అనుమతి లేకుండా ఉన్న హోర్డింగులు, పోస్టర్లను తొలగించాలని, మరొకసారి అనుమతి లేకుండా పబ్లిక్ ప్రదేశాలలో పోస్టర్లు అతికిస్తే భారీ జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థలో నూతనంగా కొనుగోలు చేస్తున్న 4 వాహనాలు త్వరగా డెలివరి వచ్చేలా చూడాలని అన్నారు. నగరంలో ప్రధాన రోడ్లలో డస్ట్ ఇబ్బంది లేకుండా, పేవ్ మెంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో మంజూరైన సిసి రోడ్ల, డ్రైయిన్ లను పూర్తి స్థాయిలో గ్రౌండ్ అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సిసి రోడ్ల నిర్మాణం త్వరగా నాణ్యతతో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పనుల పర్యవేక్షణకు డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, ఎఫ్.ఎస్.టీ.పి. మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. అభివృద్ధి పనులలో ఎటువంటి నిర్లక్ష్యం చేయవద్దని, పనుల పురోగతిపై ప్రతివారం నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మార్చి మొదటి వారం నాటికి ఫుట్ పాత్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పన్ను వసూలు కేవలం 32 శాతం మాత్రమే ఉందని, నోటీస్ లు జారీ చేసినప్పటికీ ఆస్తి పన్ను చెల్లించకపోతే వెంటనే సంబంధిత భవనాలపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకొని సీజ్ చేయాలన్నారు. నగరంలో డిఫాల్టర్ లను గుర్తించి వారికి వాటర్ సప్లై కట్ చేయాలని, ఇండ్లను, భవనాలను సీజ్ చేయాలని, ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఈ కార్యక్రమం అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

వాణిజ్య సముదాయాల ఆస్తిపన్ను వసూలు కూడా 33 శాతం మాత్రమే ఉందని, పన్ను కట్టని వ్యాపారస్తుల ట్రేడ్ లైసెన్సులు వెంటనే రద్దుచేయాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీకి పన్ను కట్టడం ప్రతి పౌరుడి బాధ్యత అని, పన్నుల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అన్నారు. మీడియన్ మీద మొక్కలకు డ్రిప్ పైప్ లైన్ ద్వారా వాటర్ అందించాలని, పార్కులలో పచ్చదనం మెయింటైన్ చేసేందుకు వాటరింగ్ షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. నగరంలో నూతనంగా వేస్తున్న ఫుట్ పాత్ ఆక్రమణకు గురి కాకుండా చూడాలని, ఫుట్ పాత్ లపై ఎటువంటి ర్యాంప్ నిర్మాణాలకు కూడా అనుమతించవద్దన్నారు. రోడ్డు విస్తరణ జరిగే చోట తప్పనిసరిగా పేవ్ మెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. వాయు కాలుష్యానికి ముఖ్య కారణం రోడ్డు మీద ఉండే డస్ట్ కారణంగా ఉంటుందని, దీని నివారణకు మనవంతు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అన్నారు. నగరానికి త్రాగునీటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన త్రాగునీటి సరఫరా పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న మోటార్ లలో అవసరమైన మరమ్మత్తులు చేస్తే విద్యుత్ బిల్లులు తగ్గుతాయని, ఈ పనులను 3 వారాల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నగరంలో ఎస్.టి.పి. ల నిర్మాణానికి అవసరమైన భూములు ఫిబ్రవరి 15 నాటికి అప్పగిస్తామన్నారు. నగరంలో పెండింగ్ ఉన్న 1.6 కిలోమీటర్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను అదనపు లేబర్ పెట్టి 4 వారాల్లో పూర్తి చేయాలన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ క్రింద నగరంలో ఉన్న కుక్కలను నగరానికి దూరంగా షెల్టర్ ఏర్పాటు చేసి తరలించాలని అన్నారు. నగరంలో వీధి కుక్కలకు ఎవరు ఫీడ్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కుక్కలకు అన్నం పెట్టడం వలన అలవాటుగా మారి, అన్నం దొరకని రోజు అవి దాడులకు పాల్పడుతున్నాయని, ఈ అంశం ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. నగరంలో ఎక్కడా డార్క్ ఏరియా ఉండకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, సహాయ మునిసిపల్ కమీషనర్ అనిల్ కుమార్, మునిసిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాయమాటలు, మోసపు మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది ..మాజీ ఎంపీ నామ






రాష్ట్రం లో తాగు, సాగునీటి కష్టాలు, విద్యుత్ కోతలు లేకుండా చేసిన నాయకుడు కేసీఆర్
కేసీఆర్ పాలనలోనే వైరా మున్సిపాలిటీ అభివృద్ధి జరిగింది..
ఆనాడు ఎన్టీఆర్ కాంగ్రెస్ కి వ్యతిరేకంగా తెలుగుదేశం స్థాపించారు..
సీపీఎం, సీపీఐ నాయకులతో కలసి వైరా మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో మాజీ ఎంపీ నామ..

**ఖమ్మం/ధర్మఘంట/ఫిబ్రవరి/ 6**


వైరా: మాయమాటలు, మోసపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఖమ్మం మాజీ ఎంపీ, మాజీ బీఆర్ఎస్ లోక్‌సభ పక్షనేత నామ నాగేశ్వరరావు విమర్శించారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి లతో కలిసి వైరా 5వ వార్డు బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి కట్టా స్వరూప రాణి, 6వ వార్డు సీపీఎం అభ్యర్థి మాదినేని రజిని, 12వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి మాదినేని సునీత గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు అమలు సాధ్యం కాని ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూ. 2500, పెన్షన్లు రూ. 4000, దివ్యాంగులకు రూ.6000 చొప్పున ఇస్తామని చెప్పి ఇప్పటికీ అమలు చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో దేశంలో ఎక్కడ లేని విధంగా ఆడబిడ్డల పెళ్లికి 'కళ్యాణ లక్ష్మీ', 'షాదీ ముబారక్' పథకాల కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించామని, దానికి తులం బంగారం కలిపి ఇస్తామని కాంగ్రెస్ చెప్పి అధికారంలోకి వచ్చాక మాట తప్పిందన్నారు. రైతులు, యువత, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తాగునీరు, సాగునీరు, విద్యుత్ కోతలు లాంటి సమస్యలు లేకుండా చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించారని గుర్తుచేశారు. ఆ విషయాన్ని టీడీపీ శ్రేణులు గుర్తుంచుకోవాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అనేక చోట్ల టీడీపీ శ్రేణులు తమతో కలిసి రావడం ఆనందంగా ఉందన్నారు. కేసీఆర్ పాలనలోనే వైరా మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని తెలిపారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు.

## గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్ న భూతో న భవిష్యత్తు అన్నట్టు నిర్వహిస్తాం

గద్దర్ ఆలోచనలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుంది
ప్రపంచ ఫిల్మ్ ఇండస్ట్రీ హబ్ గా హైదరాబాద్
గద్దర్ ఫిలిం అవార్డుల సినిమా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ధర్మఘంట ఫిబ్రవరి 06. హైదరాబాద్.**

వచ్చే ఉగాది రోజున గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్ కార్యక్రమాన్ని న భూతో న భవిష్యత్తు అన్న విధంగా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించాలని ప్రపంచ ఫిలిం ఇండస్ట్రీ మొత్తం హైదరాబాద్ వైపు తిరిగి చూసేలా ఆ కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రసాద్ లాబ్స్ లో గద్దర్ ఫిలిం అవార్డుల సందర్భంగా సినిమాల స్క్రీనింగ్ ప్రక్రియ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మార్పు కోసం కలలను ఉపయోగించి, ప్రజల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుభావుడు గద్దర్ అని ఆయన సేవలను డిప్యూటీ సీఎం కొనియాడారు. అందుకే ప్రజా ప్రభుత్వం ఆయన పేరిట సినిమా అవార్డులను ప్రారంభించింది ఇది రెండవ సంవత్సరం అని వివరించారు. వచ్చే ఉగాది పర్వదినం రోజు ఘనంగా గద్దర్ ఫిలిం అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. గద్దర్ చివరి రోజుల్లో వారితో తాను ఎక్కువ కాలం గడిపానని, వారి స్టూడియోలో అనేక ప్రయోగాత్మక పాటలు పాడారని, చివరి రోజుల్లో గద్దర్ రికార్డింగ్ స్టూడియోలో ఎక్కువ రోజులు గడిపారని డిప్యూటీ సీఎం గుర్తు చేసుకున్నారు. తెలుగు సినీ పరిశ్రమలోని అన్ని విభాగాలకు అవార్డులను ఇవ్వబోతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ కేవలం తెలుగు ఇండస్ట్రీకే కాదు భారతదేశంలోని వివిధ భాషలకు హైదరాబాద్ కేంద్రంగా మారాలని ప్రజా ప్రభుత్వం గొప్ప సంకల్పంతో పనిచేస్తుందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఉండే వాతావరణ పరిస్థితులు, నిపుణులు, శాంతి భద్రతలు దేశంలోని మరే ఇతర నగరాల్లో లేవని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఉన్న సానుకూల వాతావరణాన్ని ఉపయోగించుకొని హైదరాబాదును ప్రపంచ సినీ కేంద్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక బ్లూ ప్రింట్ తయారు చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు. సినిమాల ద్వారా సామాజిక సందేశం ఇవ్వడంతో పాటు ఆర్థిక వనరులు సమకూరే అవకాశం ఉంటుందని తెలిపారు. తెలుగు సినిమా ఇండస్ట్రీ ఆస్కార్ వంటి ప్రపంచ స్థాయి అవార్డులను సాధించడం గర్వించదగిన అంశం అటువంటి అంశాలను పునాదిగా చేసుకుని హైదరాబాదును ప్రపంచ సినీ కేంద్రంగా మార్చాలని ఆలోచనల తో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. సినిమా పరిశ్రమకు అవసరమైన ఆర్థిక, సామాజిక, శాంతిభద్రతలపరంగా ఇంకా ఎటువంటి అవసరం అయినా అర్ధరాత్రి తమ ప్రజా ప్రభుత్వం తలుపు తట్టవచ్చని మీకోసం సీఎం రేవంత్ రెడ్డి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తోపాటు తాను అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు, శాఖ మంత్రి వెంకట్ రెడ్డి గారు అందుబాటులో లేరు మీ అందరిని ప్రోత్సహించాలనేది మా అందరి ఏకైక లక్ష్యం అనే సందేశాన్ని మీ అందరికీ తెలియజేయవలసిందిగా తనకు తెలిపారని డిప్యూటీ సీఎం వివరించారు. గద్దర్ ఫిలిం అవార్డుల కార్యక్రమాన్ని ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు మనస్ఫూర్తిగా తీసుకొని బాధ్యతాయుతంగా ముందుకు వెళ్తున్నారని డిప్యూటీ సీఎం అభినందించారు. సినీ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం, సినీ కార్మికుల కోసం, సినీ రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేయాలని ఆలోచనలను సైతం దిల్ రాజు తమతో పంచుకుంటున్నారని డిప్యూటీ సీఎం వివరించారు. జూరీ చైర్మన్ మణిశర్మ తెలియని వారు సినీ రంగంలో లేరని, తరతమ బేధాలు లేకుండా, పారదర్శకంగా సినిమాలు చూడడమే కాదు నిష్పక్షపాతంగా అవార్డుల ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టాలనీ చైర్మన్ తో పాటు జూరీ సభ్యులను కోరుతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్డిసి చైర్మన్ దిల్ రాజు, స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మణిశర్మ, ఎఫ్డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.




## 36వ డివిజన్ లో సింహం గుర్తు అభ్యర్థికి అడుగడుగునా జననిరాజనాలు...




**ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా.**
**36వ డివిజన్ సింహం గుర్తు అభ్యర్థి మంతెన పుష్పలీల.**

**ధర్మఘంట,ఫిబ్రవరి06,రామగుండం :**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 36 వ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తుపై పోటీ చేస్తున్న కోటగిరి పాపయ్య కూతురు మంథని పుష్పలీలను బరిలో ఉంచారు. అందరికి సూపరచితుడు, మృధుస్వభావి నేను ఉన్నాను అంటూ అందరికి అందుబాటులో ఉండే వేక్తి గత కార్పొరేషన్ ఎన్నికల్లో అప్పుడు 27 వ డివిజన్ గా ఉన్నప్పుడు స్వల్ప ఓట్ల తో ఓటమిని చవి చూసాడు అయినప్పటికిని తన డివిజన్లో అభివృద్ధి లక్ష్యంగా ప్రజల సమస్యలే ధ్యేయంగా తీసుకొని తన కూతురు పుష్పలీలను 36వ డివిజన్ లో సింహం గుర్తు పై బరిలో ఉంచారు. నా పై ఉన్న అభిమానంతో నా కూతురు కు ఒక్కసారి అవకాశం ఇవ్వండి మీ మంచి మనసుతో నా కూతురిని ఆశీర్వదించండి అంటూ ఆ డివిజన్లో ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా డివిజన్ ప్రజల నుంచి అడుగడుగున నీరాజనాలు అందుకుంటూ ప్రచారాన్ని ముందుకు సాగిస్తున్నారు. ఈ ప్రచారంలో డివిజన్ ప్రజల నుంచి అనుహ్యస్పందన లభిస్తుందన్నారు. వీధుల్లో ప్రతి గడపగడపకు తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. డివిజన్ అభివృద్దే లక్ష్యంగా డివిజన్లో అభివృద్ధికి చేయబోయే పనులను ఓటర్లకు వివరిస్తూ సింహం గుర్తుకు ఓటు వేయాలని డివిజన్ ప్రజలను కోరారు. డివిజన్లోనే స్థానికంగా ఉండే అభ్యర్థిని డివిజన్ పై అవగాహన ఉన్న వ్యక్తిని గెలిపించాలని డివిజన్లోని సమస్యలు ఎలా పరిష్కరించాలో ఆలోచన కలిగినటువంటి వ్యక్తిని కనుక నాకు ఓటు వేసి కార్పోరేటర్ గా అవకాశం కల్పిస్తు డివిజన్ అభివృద్ధిలో మీరందరూ భాగస్వాములు కావలసిన అవసరం ఉందని ప్రచారాన్ని ముందుకు సాగిస్తున్నారు.

## ఐ.ఈ.ఎల్.టి.ఎస్ ఉచిత కోచింగ్ పై ఓరియంటేషన్ ప్రోగ్రామ్.

**ధర్మఘంట, ఫిబ్రవరి 06, కరీంనగర్:**

డిగ్రీ పాసై విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు కీలకమైన ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్టింగ్ సిస్టమ్ ఉచిత కోచింగ్ పై ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఈనెల 9వ తేదీన సోమవారం బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ లో నిర్వహిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పక హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విదేశాలలో విద్య, ఉద్యోగం ఆంగ్ల భాష నైపుణ్యాలను అంచనా వేసే అంతర్జాతీయ పరీక్ష పై,విదేశాలలో ఉన్న అత్యున్నత విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు గల అవకాశాలను, వాటికి కావాల్సిన స్కిల్స్ పై అవగాహన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలోని డిగ్రీ పాసైన విద్యార్థులతో పాటు ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు కూడా పాల్గొనవచ్చని తెలిపారు. ఈ ఉచిత కోచింగ్ కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు నేరుగా తమ దరఖాస్తులను బిసి స్టడీ సర్కిల్ కరీంనగర్ లో టెన్త్, ఇంటర్, డిగ్రీ, క్యాస్ట్, ఇన్కమ్, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ రెండు సంబంధిత ధ్రువపత్రాలతో నేరుగా అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు 040- 24071178,0878- 2268686 నెంబర్ లను,

## ఎన్నికల ముందు పాతబస్తీలో కాంగ్రెస్ బలోపేతానికి హైదరాబాద్‌లో ఐఎస్ సదన్ డివిజన్ కార్యాలయం ప్రారంభించిన కాంగ్రెస్





**ధర్మఘంట. హైదరాబాద్, ఫిబ్రవరి 6:** పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు సయ్యద్ ఖాలిద్ సైఫుల్లా ఐఎస్ సదన్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇది పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ముఖ్యమైన సంస్థాగత చర్యగా నిలిచింది. పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులను ఉద్దేశించి మాట్లాడిన ఖాలిద్ సైఫుల్లా, ఈ కొత్త డివిజన్ కార్యాలయం ప్రారంభం హైదరాబాద్‌లో ఇప్పటివరకు నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీని పునరుజ్జీవింపజేసి విస్తరించేందుకు చేపట్టిన విస్తృత వ్యూహంలో తొలి అడుగుగా పేర్కొన్నారు. హైదరాబాద్ డీసీసీ పరిధిలోని మొత్తం 44 వార్డులలో త్వరలోనే ఇలాంటి కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. ఇది పునాదిస్థాయి స్థాయిలో పార్టీని బలోపేతం చేసేలా రూపొందించిన సంస్థాగత పునర్వ్యవస్థీకరణలో భాగం. మా లక్ష్యం స్పష్టం పాతబస్తీ ప్రజలతో మళ్లీ అనుసంధానం కావడం, వారి సమస్యలను తెలుసుకోవడం, పాలనలో వారి స్వరాన్ని ప్రతిబింబింపజేయడం," అని అన్నారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సిద్ధమవుతున్న క్రమంలో ఈ చర్య చేపట్టబడిందని ఆయన చెప్పారు. ఇటీవల వివిధ పార్టీ పదవుల కోసం ప్రారంభించిన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియకు విశేష స్పందన లభించిందని, జనవరి 4 గడువు లోపల వేల సంఖ్యలో దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న ఉత్సాహానికి ఇది నిదర్శనమని అన్నారు. పార్టీ వార్డు స్థాయి సన్నాహాలను ఖరారు చేయడానికి త్వరలోనే ఒక సమగ్ర వ్యూహ సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ముఖ్యంగా పాతబస్తీలో అమలవుతున్న కార్యక్రమాలు ఇప్పటికే క్షేత్రస్థాయిలో ఫలితాలు ఇవ్వడం ప్రారంభించాయని చెప్పారు. పాతబస్తీ జనాభాలో 70 శాతం కంటే ఎక్కువ మంది మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఉచిత సన్నబియ్యం తదితర కీలక సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఇవి కేవలం హామీలు కాదు ప్రజల జీవితాలను మార్చుతున్న వాస్తవాలు, అని ఆయన అన్నారు. పాతబస్తీ మెట్రో రైల్ ప్రాజెక్టును వేగవంతం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వ చర్యల వల్ల ప్రజల్లో నూతన విశ్వాసం నెలకొన్నదని కూడా ఆయన పేర్కొన్నారు. "దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలను పట్టించుకోలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజమైన అభివృద్ధి ప్రారంభమవుతున్నదాన్ని చూస్తున్నాం,అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దృష్టి అభివృద్ధి మరియు ఎన్నికలు రెండింటిపైనా ఉందని స్పష్టం చేస్తూ, పాతబస్తీలో విశ్వాసాన్ని పునర్నిర్మించి పార్టీని ఒక నమ్మదగిన శక్తిగా మళ్లీ స్థాపించడమే లక్ష్యమని ఆయన చెప్పారు. "మేము కేవలం ఎన్నికలకు మాత్రమే సిద్ధమవడం లేదు. వెనుకబడిన ప్రాంతాల్లో దీర్ఘకాలిక పురోగతికి పునాది వేస్తున్నాం."ఈ కార్యక్రమానికి యాకుత్‌పురా అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కె. రవిరాజ్‌తో పాటు సీనియర్ పార్టీ నేతలు భీమ్ అర్జున్ రెడ్డి, కోట్ల శ్రీనివాస్, కృష్ణ కుమార్ హాజరయ్యారు.

# ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉంది...

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్**
**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి ..**
**వైరా మున్సిపాలిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది..**
**మాయ మాటలు నమ్మి మోసపోకండి ..**

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 6 ధర్మ ఘంట**






. వైరా మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాజీ జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ తదితర ముఖ్య నాయకులతో కలిసి వైరా మున్సిపాలిటీ పరిధిలోని1.వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోర్ శ్రీకాంత్ .2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థని బత్తుల గీత 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఉండ్రు వరలక్ష్మి 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని రాంపూడి రాజ్యలక్ష్మి 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాచబంటి బలరామయ్య. విజయాన్ని కాంక్షిస్తూ వార్డులలో ఇంటింటికి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు జననీరాజనాలు పలకడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు నల్లేరు మీద నడకేనని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్పష్టం చేశారు. ప్రచారంలో భారీ స్థాయిలో మహిళ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అనుచరులతో భారీ ర్యాలీ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లపాటు ప్రజా సమస్యలను విస్మరించి ఫామ్ హౌస్ కే పరిమితమైన ముఖ్యమంత్రి కెసిఆర్ ను ప్రజలు తగిన బుద్ధి చెప్పి గద్దె దించారని ప్రజలు కోరుకున్న ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతుందని ఇందిరమ్మ ఇల్లు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఉచిత విద్యుత్తు వంటి పథకాలను అమలు చేస్తూ ఆర్థిక భారం ఎక్కువైనా కానీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ వస్తుందని వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని ఎవరు ఆపలేరని ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు అండదండలు ఎల్లవేళలా ఉంటాయని . ప్రతిపక్ష పార్టీల ప్రచారాలలో స్పందినే కరువైందని ప్రజలు వారిని ఛీదరించుకుంటున్నారని ఇలాంటి ప్రజా ప్రభుత్వం పై కొందరు అవాకులు చవాకులు పేలుతున్నారని కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని 200 కోట్ల రూపాయల ఖర్చుతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్కు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే వైరా రింగ్ రోడ్డు సెంటర్లో రోడ్డు పక్కన చిరు వ్యాపారుల పొట్టలు కొట్టి షాపులను కూల్చిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని షాపులు కూలగొట్టి వైరా రింగ్ రోడ్డు సెంటర్ ను అధ్వానంగా మార్చిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని ఏ ముఖం పెట్టుకుని మున్సిపల్ ఎన్నికలలో ఓట్లు అడుగుతున్నారని ఆయన ప్రశ్నించారు. వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించారని గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేసినట్టు ఆధారాలు చూపిస్తే ముక్కు నేలకు రాస్తానని ఆయన బహిరంగ సవాల్ విసిరారు.. మున్సిపాలిటీ అభివృద్ధి చేయాలన్న పేద బడుగు బలహీనవర్గాలను అభివృద్ధి చేయాలన్నది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే రామదాసు నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్. జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాజీ జిల్లా పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్. పట్టణ అధ్యక్షుడు సీతారాములు మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి వైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు,యువజన విభాగం అధ్యక్షుడు గరిడేపల్లి కిషోర్. పమ్మి అశోక్ ,డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు , పల్లపు కొండలు. బత్తుల శ్రీను వీరంశెట్టి, సీతారాములు తదితరులు పాల్గొన్నారు

## 41వ డివిజన్ సిపిఐ అభ్యర్థి మార్కాపురి సూర్యను అత్యధిక మెజార్టీతో గెలిపించండి...

**సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి.**

**ధర్మఘంట,ఫిబ్రవరి06,రామగుండం**

:




భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 41వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మార్కాపూర్ సూర్యకు మద్దతుగా వందలాదిమంది తో డివిజన్లో భారీ ర్యాలీ డప్పు చప్పులతో ఎల్బీనగర్ లోని సిపిఐ జెండా చేరుకొని అక్కడ భారీ సభ నిర్వహించడం జరిగింది ఈ సభకు ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవైన శంకర్ హాజరై మాట్లాడుతూ ఉజ్వల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిపిఐ తిరుపతి కుమారుడు మార్కాపూర్ సూర్య ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు డివిజన్ ప్రజలను కోరారు విద్యావంతుడు యువకుడు విద్యార్థి యువజన నాయకుడిగా ఎదిగి కమ్యూనిస్టు పార్టీలో ఫుల్ టైం గా పని చేస్తున్న సూర్యను గెలిపిస్తే డివిజన్లో ఒక రక్షకుడిగా ఉంటూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటాడని తెలిపారు గతంలో సిపిఐ తిరుపతి కౌన్సిలర్ గా గెలిచి 19వ వార్డును అనేక రకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని కమ్యూనిస్టు పార్టీ గెలిస్తే అభివృద్ధి జరుగుతుందని ఇతర బూర్జో పార్టీ లాగా స్వార్థానికి కాకుండా ప్రజల కోసం పనిచేసే ప్రజాప్రతినిధులు కేవలం కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధులు మాత్రమేనని వారన్నారు కాబట్టి డివిజన్ ప్రజలంతా కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి అయిన మార్కపురి సూర్య ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్ గోశిక మోహన్ జిల్లా కార్యవర్గ సభ్యులు మడ్డి ఎలా గౌడ్ పార్టీ ప్రజాసంఘాల నాయకులు శనగరపు చంద్రశేఖర్ అబ్దుల్ కరీం శనిగరపు తిరుమల కర్ణం లక్ష్మీనారాయణ ఎజ్జ రాజయ్య రణవిని సుధీర్ కుమార్ దప్పురాజు జూలమోహన్ తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.

**ధర్మఘంట, ఫిబ్రవరి 06, కరీంనగర్:**





మహిళలు, పిల్లల సంక్షేమానికి, అభివృద్ధికి శుక్రవారం సభ ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.రామడుగు మండలం తిరుమలపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది.ఈ సభకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళల సంక్షేమానికి ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రవేశపెట్టి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని సర్కారు ఆసుపత్రిలో నిర్వహించే ఆరోగ్య మహిళ ద్వారా ముందస్తుగా వ్యాధులను గుర్తించి నయం చేయించుకోవచ్చున్నారు. శుక్రవారం సభలోను మహిళలు వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందవచ్చని సూచించారు. శుక్రవారం సభ ద్వారా మహిళల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శిశువుల సంరక్షణ, పిల్లల సంపూర్ణ ఎదుగుదలకు పోషకాహారం, వైద్య న్యాయ సలహాలు వంటివి వివరిస్తున్నామన్నారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రైవేట్ లో డబ్బు వృధా చేసుకోవద్దని సూచించారు. అవసరమైన వారికి వైద్య సిబ్బంది ఇంటికి సైతం మాత్రలు తెచ్చి ఇస్తారని తెలిపారు.అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలను చేర్పించడం ద్వారా చదువుతోపాటు పోషణ పై దృష్టి సారిస్తారన్నారు. లోప పోషణను నివారించేందుకు అంగన్వాడీలో అన్ని చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు నాలుగుసార్లు ఏ.ఎన్.సి పరీక్షలు, ఖరీదైన టీపా స్కానింగ్ వంటివి ఉచితంగా చేసి మందులు అందజేస్తారని తెలిపారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలని కోరారు.తిరుమలాపూర్ గ్రామంలో ప్రభుత్వ వైద్య సేవలను ఎక్కువ శాతం మంది వినియోగించుకోవడం మంచి విషయమని తెలిపారు. గ్రామంలో 30 సంవత్సరాల దాటిన వాళ్లు 800 మంది ఉండగా 127 మంది బీపీ మందులు, 58 మంది షుగర్ గోలీలు ప్రభుత్వ ఆసుపత్రి నుండి స్వీకరిస్తున్నారని తెలిపారు. గ్రామానికి చెందిన ఇద్దరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ అయ్యారని తెలిపారు.అనంతరం గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, తహసీల్దారు రాజేశ్వరి, గ్రామ సర్పంచ్ మోడీ రవీందర్, ఉపసర్పంచ్ కట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## అంతరించి పోతున్న దేశీయ, సాంప్రదాయ విత్తనాలను కాపాడుకుంటూ,వాటి నిర్వహణను కంపెనీలు, కార్పొరేట్ల గుప్పిట్ల నుంచి రైతు అజమాయిషీ లోకి తీసుకు రావాలని రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి పిలుపు.



**ధర్మఘంట. ఫిబ్రవరి 06. హైదరాబాద్.**

కోదండ రెడ్డి మాట్లాడుతూ తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అది రైతు హక్కు అని తెలిపారు. ఈరోజు బహుళ జాతి కంపెనీలు హైబ్రిడ్ విత్తన వ్యాపారంతో రాష్ట్ర ప్రభుత్వాలను శాసిస్తున్నాయి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాంప్రదాయ విత్తనాలతో నే వాటికి చెక్ పెట్టాలని పిలుపునిచ్చారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా. కడ్తాల్ మండలం అన్మాసుపల్లి లోని ఎర్త్ సెంటర్ లో సెంటర్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్-సీజీఆర్, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ మూడు రోజుల పాటు నిర్వహిస్తోన్న తెలంగాణ ద్వితీయ వార్షిక విత్తన పండుగకు ముఖ్య అతిథి గా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండ రెడ్డి మాట్లాడుతూ... బహుళ జాతి కంపెనీలు దేశంలో వేల కోట్ల రూపాయలు సంపాదిస్తూ కూడా ఐటీ, మార్కెట్ ఫీజు మినహాయింపు పొందుతున్నాయన్నారు. ప్రభుత్వం నిషేధించిన విత్తనాలను కూడా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నాయని విమర్శించారు. కలుపు మందులు చాలా విష పూరితమని, అయినా ఎరువుల దుకాణాలలో దొరకడం శోచనీయం అన్నారు. మనకు వనరులు, అవకాశం ఉన్నప్పటికీ సాంప్రదాయ విత్తనాలను పండించడం లేదని, ఇప్పటికయినా మేల్కొనకపోతే ఒకవంక వాతావరణ మార్పుల దుష్ప్రభావం, మరో వంక బహుళ జాతి కంపెనీల చేతిలో ఇబ్బందుల పాలవుతామని కోదండరెడ్డి హెచ్చరించారు. సాంప్రదాయ విత్తనాల వినియోగానికి, రైతుల హక్కులు కాపాడడానికి కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తుందన్నారు కోదండ రెడ్డి. అనంతరం విత్తన స్టాళ్లను ఆయన ప్రారంభించి, సందర్శించారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ ప్రెసిడెంట్ లీలా లక్ష్మారెడ్డి ప్రసంగిస్తూ.. ఆహారం లోనే ఆరోగ్యం ఉందని, దురదృష్టవశాత్తు ఆ ఆహారం కల్తీ అయ్యిందన్నారు. రాబోయే తరాల కోసం సాంప్రదాయ విత్తనాలను రక్షిద్దామని పిలుపు నిచ్చారు. సిజిఆర్ వైస్ ప్రెసిడెంట్, ఆర్టీఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి మాట్లాడుతూ... మానవ సమాజానికి రైతు చేస్తున్న సేవలో విత్తన పండుగ కూడా ఒకటని అన్నారు. గత ఏడాది సిజిఆర్ నిర్వహించిన విత్తన పండుగ లో 50 స్టాళ్లు ఏర్పాటు చేయగా, ఈసారి 75 స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆహార వ్యవస్థ లో తీవ్ర మైన మార్పులు వచ్చి ప్రపంచ వ్యాప్తంగా జన్యు సంపద ప్రమాదంలో పడిందని, వాటిని కాపాడటమే విత్తన పండుగ ప్రధాన ఉద్దేశ మని పర్యావరణ వేత్త, కార్యక్రమ కన్వీనర్ దొంతి నర్సింహారెడ్డి తెలిపారు. రైతు కమిషన్ సభ్యుడు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ...కల్తీ మందులు, విత్తనాలతో పక్షి జాతులు అంతరించి పోతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ... సమస్య చాలా తీవ్రంగా ఉందని, జీవ వైవిధ్యం నశించి పోతుందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వాలు తలవంచుతున్నాయని విమర్శించారు.'నాబార్' చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ భాస్కర్ మాట్లాడుతూ... రాష్ట్రం లోని 13 జిల్లాలలోని 180 స్కూళ్ళలో ట్రెడిషనల్ గార్డెన్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు సాంప్రదాయ వ్యవసాయం పై అవగాహన కల్పిస్తున్న సీజీఆర్ కార్యక్రమం 'వైఇఎల్పీ' కి నాబార్డు మద్దతిస్తున్నట్టు చెప్పారు. సాంప్రదాయ విత్తనాల వాడకం కోసం సి చేస్తున్న కృషిని కొనియాడారు.సిజిఆర్ కు తమ సహకారం ఉంటుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ గంగుల ప్రతాప్ రెడ్డి, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ కన్వీనర్ జాకోబ్, జిల్లా అటవీ శాఖాధికారి రోహిత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ అరాచక పాలనకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలి...





**అభయహస్తం హామిలు ఎమైనవని బాకీ కార్డు చూపించి కాంగ్రెసోళ్లను నీలదీయండి**
**బీ.ఆర్.ఎస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం**
**కారు గుర్తు కు ఓటు వేసి బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి**
**మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్**

**ధర్మఘంట,ఫిబ్రవరి06,రామగుండం :**

రామగుండం లో నడుస్తోంది ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ రౌడీ పాలన రామగుండం లో సాగుతున్న అరాచక పాలనకు ప్రజలు తమ ఓటు ద్వారా చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం 8వ కాలనీ 14,17, 19, వ డివిజన్ లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ టి.బి.జి.కె.ఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి తో కలసి మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ఎన్నికల్లో పోటీ పడి గెలువలేక దొంగదారుల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను భయ భ్రాంతులకు గురి చేసి పోలీసులతో కేసులు పెడుతామని బెదిరింపులు చెస్తు విత్ డ్రాలు చేయుంచి గెలిచానని సంబరపడుతున్నడని ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చేప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. గత రెండు సంవత్సరాలుగా రామగుండం నియోజకవర్గం లో జరిగింది విధ్వంసం ప్రశ్నిస్తే కేసులు ఎదిరిస్తే బెదిరింపులేనని ఇక్కడ జరిగింది ఎమిలేదన్నారు. రామగుండం లో అభివృద్ధి పేరిట జరుగుతున్నది విధ్వంసం అని రామగుండం లో నియంత పాలన పోవాలంటే బీ.ఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమవుతుందన్నారు. రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ నియంత లాగా వ్యవహరిస్తూ ఎన్నికల్లో గెలువలేక బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను పోలీసులతో బెదిరింపులు చేస్తూ విత్ డ్రాలు చేయుంచారన్నారు చిరు వ్యాపారుల దుకణాలును కుల్చి వారిని రోడ్డుపై పడేశారు అన్నారు ప్రశ్నిస్తే కేసులు నీలదిస్తే దాడులు చేయడం ఇక్కడ జరుగుతుందన్నారు.అబద్దాలకు మెసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హమిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రెవంత్ సర్కారే అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రతేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు పర్చడం లేదన్నారు.ఎన్నికల సమయంలో దొంగ హామీలు ఇవ్వడం అధికారం లోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్ పార్టీకి పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మి కులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబి డ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మోసం చేశారన్నారు. రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడిగెందుకు వస్తే వాళ్లను నీలదీయాలన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీ కి మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులు రవి నాయక్ మేడి వనిత సదానందం దాసరి భాగ్యలక్ష్మి బాలరాజ్ నాయకులు అయులి శ్రీనివాస్ నారాయణదాసు మారుతి కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ వర్శిటీ ఓఎస్డిగా ప్రొ.రవీంద్రనాథ్ సోలమన్.

**ధర్మఘంట.హైదరాబాద్, ఫిబ్రవరి 6,**



డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రత్యేక అధికారిగా (ఓఎస్డీ) ప్రొ. రవీంద్రనాథ్ సోలమన్ నియమితులయ్యారు. ప్రొ.సోలమన్ ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో ఈ.ఎం.ఆర్ & ఆర్.సి డైరెక్టర్ గా,కామర్స్ విభాగ ప్రొఫెసర్గా పని చేస్తున్నారు.ఆయన విశ్వవిద్యాలయంలో 2008వ సంవత్సరంలో కామర్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా చేరి, అనేక పాలనా పదవులను నిర్వర్తించారు.

ధర్మఘంట

# జర్నలిస్టులకు శుభవార్త 9 నుంచి అక్రిడిటేషన్లకు దరఖాస్తు స్వీకరణ

**సమాచార పౌర సంబంధాల శాఖ (ఐ&పీఆర్ )**
**జీవో నెం.252ను జారీ**
**అక్రిడిటేషన్ల కార్డుల కాలపరిమితి రెండు సంవత్సరాలు**
**(చెన్నూరి అన్వేషి, ఎగ్జికూటివ్ ఎడిటర్)**

**ధర్మఘంట, ఫిబ్రవరి 06, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల కోసం 'తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్-2025'ను అధికారికంగా విడుదల చేసింది. సమాచార పౌర సంబంధాల శాఖ (ఐ&పీఆర్ ) జీవో నెం.252ను జారీ చేస్తూ, కొత్త నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించింది. అర్హులైన ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు ఫిబ్రవరి 9 నుంచి సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. అక్రిడిటేషన్ల కార్డుల కాలపరిమితి రెండు సంవత్సరాలు అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి రెండు సంవత్సరాలు ఉండనుంది. అక్రిడిటేషన్లకు అర్హత కోసం దినపత్రికలు కనీసం 2 వేల ప్రతుల సర్క్యులేషన్ కలిగి ఉండాలనే నిబంధన పెట్టారు. అదేవిధంగా వార, పక్ష







(చెన్నూరి అన్వేషి, ధర్మఘంట ఎగ్జికూటివ్ ఎడిటర్

పత్రికలు కనీసం 18 నెలల పాటు నిరంతరంగా ప్రచురితమై ఉండాలనే కండీషన్ కూడా ఉంది. డెస్క్ జర్నలిస్టుల విషయంలో మీడియా సంస్థలు కనీసం 33 శాతం మహిళలకు కేటాయించడం తప్పనిసరి చేశారు. అక్రిడిటేషన్ కోటాలో కూడా మహిళా జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. కనీసం ఏడాది కాలంగా నడుస్తున్న వెబ్‌సైట్లు, గత ఆరు నెలల్లో సగటున నెలకు 5 లక్షల యూనిక్ విజిటర్లను కలిగి ఉన్న పక్షంలో అక్రిడిటేషన్‌కు అర్హులు. కార్డు జారీ తర్వాత అక్రిడిటేషన్ కార్డు పోతే డూప్లికేట్ లేదా రీప్లేస్‌మెంట్ కార్డుల కోసం రూ.250 రూపాయల రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

# ప్రజాసేవ చేయడమంటే సుంకరి రవీందర్ కి వెన్నతో పెట్టిన విద్య

**మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు**
**చిట్కుల్ 6వ వార్డ్ కౌన్సిలర్ గా సుంకరి రవీందర్ ను గెలిపించండి**

**(ధర్మ ఘంట ప్రతినిధి) మేడ్చల్ జిల్లా**

ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ 6వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుంకర రవీందర్ ను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని నీలం మధు అన్నారు. శుక్రవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా సుంకరి రవీందర్ ను గెలిపించాలని కోరుతూ చిట్కుల్ గ్రామంలో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై ప్రచారంలో నీలం మధు పాల్గొన్నారు ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ గతంలో చిట్కుల్ గ్రామ సర్పంచ్ గా, మండల ఎంపీటీసీగా ఎన్నో సేవలు అందించిన సుంకరి రవీందర్ ను ఈసారి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో చిట్కుల్ ఆరవ వార్డు కౌన్సిలర్ గా గెలిపించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి క్రియాశీలక కార్యకర్తగా ఉంటూ, గతంలో ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకై ఎంతగానో కృషి చేసిన వ్యక్తి సుంకరి రవీందర్ అని అన్నారు. ప్రజాసేవ చేయడమంటే సుంకరి రవీందర్ కి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. కింది స్థాయి నుండి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ అంచెలంచెలుగా ఎదుగుతూ గ్రామ సర్పంచ్ గా, మండల ఎంపీటీసీ సభ్యుడిగా ఎన్నో సేవలందించిన కాంగ్రెస్ సైనికుడు సుంకర రవీందర్ అని



అన్నారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో సుంకరి రవీందర్ ను చిట్కుల్ ఆరవ కౌన్సిలర్ గా గెలిపించి, మున్సిపల్ వైస్ చైర్మన్ చేసుకోవలసిన బాధ్యత చిట్కుల్ ఓటర్ మహాశయులపై ఉన్నదని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది అని అన్న సీఎం రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల అభివృద్ధికై పెద్ద పీట వేయనున్నారని అన్నారు. చిట్కుల్ ఆరవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న సుంకరి రవీందర్ మాట్లాడుతూ కౌన్సిలర్ గా గెలిచిన వెంటనే జిల్లా కలెక్టర్ ను కలువనున్నానని అన్నారు. కలెక్టర్ దగ్గర వందల కోట్ల సీఎస్ ఆర్ నిధులు పెండింగ్ లో ఉన్నాయని అందులో నుంచి 50 కోట్ల రూపాయలు తెచ్చి చిట్కుల్ గ్రామ అభివృద్ధికి ఖర్చు చేయనున్నానని అన్నారు. తమ సహచర కాంగ్రెస్



నాయకులైన నీలం మధు, కాటా శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ని కలుస్తానని నూతనంగా ఏర్పడ్డ ఇస్నాపూర్ మున్సిపాలిటీకి అధిక నిధులు తీసుకొని వచ్చి జిల్లాలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా ఇస్నాపూర్ మున్సిపాలిటీ చేయనున్నట్లు సుంకరి రవీందర్ తెలిపారు. ఉద్యోగరీత్యా, వృత్తిరీత్యా, వ్యాపారరీత్యా దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి వచ్చి స్థిరనివాసాలు ఏర్పరచుకున్న ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఇస్నాపూర్ ప్రాంతం అదే స్థాయిలో సమస్యలు కూడా పేరుకుపోయి ఉన్నాయని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్య. వీధిదీపాల సమస్య, పచ్చదనం పరిశుభ్రం, స్మశాన వాటికల సమస్యలు, చెరువులు కుంటలు కబ్జాలు అయిన విషయాలపై ఖచ్చితమైన దృష్టి పెట్టి అనతి కాలంలోనే సమస్యలు లేని ఇస్నాపూర్ మున్సిపాలిటీగా తయారు చేయడానికి కృషి చేస్తానని కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న సుంకరి రవీందర్ తెలియజేశారు.

## ఎన్నికలు సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**ధర్మ ఘంట, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06:**



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు కె గంగాధర్, జిల్లా విద్యాధికారి యాదయ్య లతో కలిసి రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఒక బృందానికి 1 పిఓ, 1 ఎపిఓ, 3 ఓపిఓ ల చొప్పున బెల్లంపల్లి మున్సిపాలిటీకి 68 బృందాలు, చెన్నూరు మున్సిపాలిటీకి 36 బృందాలు, క్యాతనపల్లి మున్సిపాలిటీకి 45 బృందాలు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి 30 బృందాలు, మంచిర్యాల నగరపాలక సంస్థకు 265 బృందాలు రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన స్థానాలలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేలా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం బెల్లంపల్లిలో మున్సిపల్ కార్యాలయంలో, చెన్నూరు లో మున్సిపల్ కార్యాలయంలో, లక్షెట్టిపేటలో మున్సిపల్ కార్యాలయంలో, క్యాతనపల్లిలో మున్సిపల్ కార్యాలయంలో, మంచిర్యాల నగరపాలక సంస్థకు సంబంధించి నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 8, 9 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. సర్వీస్ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగం కోసం ఫారం 12, ఓటరు ఎపిక్ కార్డ్ తీసుకువెళ్లవలసి ఉంటుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, చెన్నూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్కెసిఓఎ క్లబ్ లో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సాఫీగా జరిగేలా ప్రిసైడింగ్ అధికారులు చూడాలి....

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జే. అరుణ శ్రీ**

**ధర్మఘంట,ఫిబ్రవరి06,రామగుండం:**



ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిశీచడానికి పోలింగ్ సిబ్బంది సహకరించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ కోరారు. ఎన్ టి పి సి , పి టి ఎస్ కాకతీయ కళ్యాణ మండపంలో ప్రిసైడింగ్ అధికారులకు , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు రెండవ విడత శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ శ్రీ మాట్లాడుతూ ఓటర్లు , అభ్యర్థులు, ఏజెంట్లు , సిబ్బంది అందరినీ సమన్వయం చేసుకుంటూ పోలింగ్ సాఫీగా జరిగేలా ప్రిసైడింగ్ అధికారులు చూడాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారులు , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులతో పాటు ఇతర సహాయక సిబ్బంది కూడా ఉంటారని అన్నారు. ఓటరు ఒరిజినల్ గుర్తింపు కార్డు పరిశీలించిన తరువాతనే ఓటు వేయడానికి అనుమతించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ కు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా శిక్షకులు కేడం శ్రీనివాస్ , జె. శ్రీనివాస్ లు పోలింగ్ రోజు ప్రిసైడింగ్ అధికారులు , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు...





**ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రత చర్యలు.**
**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూలి**

**ధర్మఘంటా,ఫిబ్రవరి06,పెద్దపల్లి:**

మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శాంతినగర్‌లోని పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఎస్సైలు, సీఐలు,ఏసీపీలు, డీసీపీతో సమావేశమై ఎన్నికల నిర్వహణపై చర్చించి అవసరమైన ఆదేశాలు,సూచనలు జారీ చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమైనవని,ప్రతి ఓటరు ఎలాంటి భయం,ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ యంత్రాంగం పూర్తి స్థాయిలో భద్రతా చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు శాంతియుత వాతావరణంలో నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో... డిజిటల్ రిసోర్స్ సెంటర్ కు భూమి పూజ



**ధర్మఘంట.హైదరాబాద్, ఫిబ్రవరి 06,:**

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రాంగణంలో డిజిటల్ రిసోర్స్ సెంటర్ (డి.ఆర్.సి.), సెంట్రల్ ఇంస్ట్రుమేంటేషన్ ల్యాబ్ భవన నిర్మాణానికి విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి శుక్రవారం ఉదయం భూమి పూజ చేశారు. ఈ డి.ఆర్.సి. భవనాన్ని రూ. 12.9 కోట్ల పీఎం ఉషా నిధులతో నిర్మించనున్నట్లు వీసీ వెల్లడించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు జనవరి 26, 2025న యూనివర్సిటీ ప్రాంగణంలో రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ. ఏ. రేవంత్ రెడ్డి గారు శంకుస్థాపన చేసిన విషయం విదితమే. అందులో ఈ భావన నిర్మాణం కూడా ఉంది. కాగా పాలనా పరమైన అనుమతులు, నిధుల విడుదల, భావన నిర్మాణ ప్లాన్ రూపొందించుకున్న తర్వాత శుక్రవారం భూమి పూజ చేసినట్లు వెల్లడించారు. సంవత్సర కాలంలోనే ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి అధికారులను, నిర్మాణ సంస్థను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ జి. పుష్పా చక్రపాణి; రిజిస్ట్రార్ డా. యల్. విజయా కృష్ణా రెడ్డి; పి. ఎం. ఉషా ప్రాజెక్ట్ నోడల్ అధికారిణి ప్రొ. పల్లవీ కాబడే; డైరెక్టర్ ప్రొ. రవీంద్రనాథ్ సోలమన్, అధికారులు ప్రొ. వెంకట రమణ, ప్రొ. భోజు శ్రీను, ప్రొ. రజనీ, డా. భానోత్ ధర్మ, ఎన్సీ వేణు గోపాల్, ప్రభుత్వ ఇంజనీర్ అనిత, వి.కె.ఆర్. నిర్మాణ సంస్థ కాంట్రాక్టర్ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యత



**పొన్నారం గ్రామ సర్పంచ్ పెంచాల మధు**

**ధర్మ ఘంట, మందమర్రి ఫిబ్రవరి 06:**

మండలంలోని పొన్నారం గ్రామ పంచాయితీని పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామంలో పారిశుధ్య పనులకు ప్రాధాన్యత కల్పించి, పనులు నిర్వహించడం జరుగుతుందని పొన్నారం గ్రామ సర్పంచ్ పెంచాల మధు తెలిపారు. శుక్రవారం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ పెంచాల మధు ఆధ్వర్యంలో గ్రామంలో డ్రైనేజీ పూడిక తీత పనులు ముమ్మరంగా నిర్వహించారు. అనంతరం రోడ్డుకు ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలను ట్రాక్టర్ సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెంచాల మధు మాట్లాడుతూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పెంచాల అమృత రాజలింగు, గ్రామ పంచాయతీ కార్యదర్శి హరీష్ లు పాల్గొన్నారు

